

www.jagritiweekly.com
సంపుటి : 76 సంచిక : 44 పుటలు : 52

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి భాద్రపద శుద్ధ షష్ఠి
09-15 సెప్టెంబర్ 2024
వెల : ₹20/-




# మాఫియావుడ్

## గుడి మీద కొత్త దాడి, పాత పాట




జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

# తక్లుంగ్ జెంగ్ బౌద్ధ ఆరామం



పర్యాటకాభిలాషులను, ప్రధానంగా బౌద్ధులను ఒక కొత్త ప్రదేశం ఇప్పుడు ఆహ్వానిస్తున్నది. అరుణాచల్ ప్రదేశ్‌లోని పశ్చిమ కామెంగ్ జిల్లాలో తక్లుంగ్ జెంగ్ బౌద్ధ ఆరామం ఇప్పుడు మళ్లీ పర్యాటకుల కోసం పునరుద్ధరించారు. సంగ్లేమ్ అనే గ్రామంలో ఈ ఆరామం ఉంది. ఇది ప్రధానంగా బౌద్ధంలోని మొన్పా వర్గీయులకు ప్రసిద్ధి. తక్లుంగ్‌జెంగ్ చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాధాన్యం కలిగినది. ఈ ఆరామాన్ని రెండో దలైలామా గెండెన్ గిట్సో సమకాలికుడు లామా తాన్పే నిర్మించాడు. చిత్రం ఏమిటంటే ఇది అటు ఆధ్యాత్మిక కేంద్రంగాను, ఇటు సైనిక కేంద్రంగాను కూడా ప్రసిద్ధిగాంచింది. ఈ నిర్మాణమంతా మోన్పా వాస్తు శిల్పంతోనే జరిగింది. రెండు అంతస్తులు ఉండే ఈ భవనాలలో కింది అంతస్తు జైలు గదులు, సామగ్రి భద్రపరిచే స్థావరాలు ఉన్నాయి. పై అంతస్తులో ప్రార్థనా మంటపాలు ఉన్నాయి. వీటి పక్కన వంటశాలలు ఉన్నాయి. బౌద్ధ సన్యాసుల ఆవాసాలు కూడా వీటి దగ్గరే నిర్మించారు. ఈ ఆరామానికీ, సర్పాలకీ అవినాభావ సంబంధం ఉంది. ఈ ఆరామానికి రక్షకుడిగా భారీ సర్ప దేవుడు ఉండేవాడని స్థానికులు చెబుతారు. ఈ ప్రాంతమంతా కూడా పాములకు ప్రసిద్ధి. పైగా వాటిని పవిత్రంగా చూస్తారు. పాములు కూడా చెలిమితోనే ఉంటాయనీ, వాటి వల్లే ఈ ఆరామానికి ఒక మార్మికత వచ్చిందని కూడా చెబుతారు.



# ఓ దాన శాసనం

క్రీస్తుశకం రెండో శతాబ్దానికి చెందిన ఒక శిలా శాసనం ఇటీవల ప్రకాశం జిల్లాలో బయట పడింది. ప్రాకృత భాషలోని ఈ శాసనం త్రిపురాంతకంలో, త్రిపురాంతకేశ్వర ఆలయ సమీపంలో దొరికింది. స్థానిక చరిత్రకారుడు, విలేజ్ రెవెన్యూ అధికారి తురిమెళ్ల శ్రీనివాసప్రసాద్ (యర్రగొండపాలెం), ఆయన బృందం ఈ శిలాశాసనాన్ని వెలికితీశారు. ఇతర పరీక్షల కోసం దీనిని మైసూరులోని భారత పురావస్తు సంఘానికి పంపించారు. శిలా శాసనం గురించి పురావస్తు సంఘం సంచాలకుడు (ఎపిగ్రఫి) మునిరత్నంరెడ్డి కొన్ని అంశాలు వెల్లడించారు. ఈ శాసనం బ్రాహ్మీ లిపిలో ఉన్న ప్రాకృత భాషలోనిది. స్వస్తిక గుర్తుతో పాటు, 'గహపతిస సెహిస చాడముఖస దేయధామ' అన్న అక్షరాలు ఉన్నాయి. ఆరు ముఖాలు ఉన్న ఒక స్తంభాన్ని (చాడముఖస) సెతిస ఒక గృహస్థు (గహపతి) దానం ఇచ్చినట్టు ఇది చెబుతున్నది. కాగా, 15వ శతాబ్దానికి చెందిన ఒక శిలా శాసనాన్ని ప్రసాద్ బృందం ప్రకాశం జిల్లాలోనే పుల్లలచెరువు మండలంలో, చెన్నంపల్లి గ్రామంలో కనుగొన్నారు.

# జాగృతి.. ఒక మేలుకొలుపు.. ఒక వేకువ పిలుపు..

జాగృతిని చదువుదాం.. చదివిద్దాం.. జాతీయ భావనను బలోపేతం చేద్దాం..



జాగృతి విస్తరణ కోసం.. ఈ వినాయక నవరాత్రుల సందర్భంగా నగర, మండల కేంద్రాలలో ఏర్పాటు చేసే మండపాల దగ్గర అన్ని రోజులు జాగృతి బ్యానర్ కట్టి స్టాల్‌ని ఏర్పాటు చేయలసిందిగా మనవి.

## స్టాల్ ఏర్పాటుకు సూచనలు :

- జాగృతిని పరిచయం చేయడానికి పాత సంచికలు ఉంచాలి.
- చందా స్వీకరించడానికి చందా పుస్తకం ఉండాలి.
  చందా పుస్తకం లేకపోతే, ప్రక్కన ఇచ్చిన క్యూ.ఆర్. కోడ్‌ని ప్రింట్ తీసుకొని పెట్టుకొండి.
- పైకం చెల్లించిన తర్వాత అమౌంట్ ట్రాన్సేక్షన్ నెం. (UTR No.) రాసుకొని పెట్టుకొండి.
- అడ్రసు, UTR No. నెం. ఈ 9959997013కి వాట్సాప్ చేయగలరు.
- మీ చందా నమోదు చేసేటపుడు పూర్తి చిరునామా, పిన్‌కోడ్, ఫోన్ నెం.తో సహా రాయండి.
- తాత్కాలిక చందా పుస్తకం నెం. చేరిన 6 రోజులలో చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీ ఫోన్‌కి CP-JAGRIT అనే ఐ.డి.తో ఎస్.ఎమ్.ఎస్. వస్తుంది.

Bank QR Code

**సంవత్సర చందా రూ.850/-**

**ఐదు సంవత్సరాల చందా రూ.4000/-**

**రిజిస్టర్ పార్సిల్ ద్వారా జాగృతిని అందుకోవాలనుకునేవారే అదనంగా సంవత్సరానికి రూ.624/- చెల్లించాలి.**

Jagriti Bank A/c details :
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank,
Kothapet Branch, Hyderabad
IFSC : UTIB0002157.

**ఇతర వివరాలకు సంప్రదించండి : సర్క్యులేషన్ మేనేజర్ - 9959997013**

## మట్టి వినాయకులనే పెడుదాం! పర్యావరణాన్ని కాపాడుకుందాం!!

jagritiweekly.com   facebook.com Jagriti Telugu Weekly   youtube.com/@Jagrititv   3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.


శ్రీ సత్యమేవ జయతే ఫౌండేషన్

# ధర్మ రక్షణకు పూనుకున్న యువతీ యువకులకు పిలుపు

**నేడు దేశంలో జరుగుతున్న విపత్కర పరిస్థితులకు చింతించడం కాదు... పరిస్థితుల్లో మార్పు తీసుకురావడానికి ఉత్సాహం ఉన్న యువతీ యువకులందరికీ స్వాగతం.**

మీరేం చేయాలి! దేవాలయం కేంద్రంగా వారంలో ఒక్క గంట చుట్టూ ఉన్న హిందూ బంధువులను భక్తమండలి పేరుతో పిలిచి సత్సంగం నిర్వహించడం. దేశభక్తి, దైవభక్తిలకు సంబంధించిన మహాపురుషుల జీవిత సంఘటనలను ప్రచారం చేయడం, ఆదర్శ కుటుంబ వ్యవస్థను ప్రోత్సహించడం. సేవాబస్తీలను కేంద్రంగా చేసుకొని వారికి ఉపాధి, ఆరోగ్య వ్యవస్థలకు సహకరిస్తూ సమరస జీవనం నిర్మించడం. ఈ మహత్తర ఉద్యమం కోసం పూర్తి సమయం అందించే సేవావ్రతులకు వారి కుటుంబ అవసరాలకు ఆర్థిక సహకారం నెలవారి అందిస్తాం. అర్హతలు ఏమిటంటే–సమాజానికి అవసరమైన విషయాలు తెలియజేయడానికి వీలుగా కనీసం తెలుగు చదవడం వ్రాయడం రావాలి. దానితో పాటు పాటలు, మాటలు, భజనలు కవితలు చెప్పే సృజన ఉంటే మంచిది. ఏదైనా ఒక వాహనం నడిపే అలవాటు. ఆసక్తి గల యువతీ యువకులు ఈ క్రింది చిరునామాకు వివరాలు తెలియజేయండి. బయోడేటాను 8712606990, 8712606991 ఫోన్ నంబర్లకు వాట్సప్ చేయగలరు. మీ బయోడేటాలో ధార్మిక సామాజిక సంస్థలతో మీకున్న అనుబంధం, అనుభవం కూడా తెలుపగలరు.

శ్రీ సత్యమేవ జయతే ఫౌండేషన్, Regd. No .97 bk lv/ 2022
ప్రధాన కార్యాలయం, విశాల్ వైభవ్ కాంప్లెక్స్, రోడ్డు. నం. 12,
శ్రీరామ్‌నగర్ కాలనీ, బంజారాహిల్స్, హైదరాబాద్.. 500034

ఫౌండర్ ప్రెసిడెంట్– అశ్విని సుబ్బారావు
వర్కింగ్ ప్రెసిడెంట్ – జి. శ్రీధర్ రావు
ప్రధాన కార్యదర్శి – నందనం కృపాకర్

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

**జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్**
**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి : | అసోసియేట్ ఎడిటర్ | - |
| సబ్ ఎడిటర్ : | - | 9959991304 |

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

**Link / QR Code** ద్వారా మీ చందా చెల్లించినప్పుడు **Remarks** దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

**5 సం॥ల చందా రూ.4000** **సంవత్సర చందా రూ.850**

**బ్యాంకు ఖాతా వివరాలు**

**A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.**
**IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి


**చ**రిత్రలో గాంధీజీ నడిపిన కాంగ్రెస్, తాజా గాంధీల కాంగ్రెస్ ఒక్కటే అని చెప్పాలంటే చాలా ధైర్యసాహసాలు కావాలి. కానీ చరిత్ర పుటలలోని గాంధీజీతో మా వారసత్వం అదేదో సిమెంట్‌లాగా దృఢమైనదని తాజా గాంధీలు దబాయిస్తూ ఉంటారు. కాబట్టి గాంధీజీ కాలం నాటి కొన్ని అవశేషాలను మనం అవసరార్థం తీసుకోవచ్చు. ఉదాహరణకి చరిత్రలోని గాంధీజీకి అత్యంత ప్రీతిపాత్రమైన మూడు కోతుల బొమ్మ. చెడు వినవద్దు, అనవద్దు, చూడవద్దు అన్న సూక్తిని జాతికి బోధిస్తున్నట్టు ప్రతీకాత్మకంగా ఉంటాయి ఆ మూడు బొమ్మ కోతులు. ఇప్పటికీ కాంగ్రెస్‌కి ఆ కోతులే ఆదర్శం అంటే నమ్మాలి. నేటి కాంగ్రెస్ గాంధీలు సొంత పార్టీలో అక్రమాల గురించి వినరు. వాస్తవాలు మాత్రమే మాట్లాడరు. వాస్తవాల వైపు చచ్చినా చూడరు. హిందువుల ఆక్రోశమంటే కాంగ్రెస్‌కు బూతుమాట. అందుకే హిందువుల ఊచకోత గురించి వినదు. హిందువుల మీద అత్యాచారాలు, హిందూ ప్రార్థనామందిరాల మీద దాడులు అన్యాయమని ఏనాడూ అనదు. హిందువుల మీద జరిగే దాడుల వార్తలను కన్నెత్తి చూడదు.

మొదట వినవద్దు అన్నట్టు చెవులు మూసుకునే కోతి బొమ్మని కాంగ్రెస్ ఎలా మన్నిస్తున్నదో, ఆదర్శంగా తీసుకుంటున్నదో చూద్దాం. ‘నేను మహిళను, నేను పోరాడగలను’ వయినాడ్ (కేరళ) ఉప ఎన్నికకు తగుదునమ్మా అంటూ సిద్ధపడుతున్న ప్రియాంక గాంధీ నినాదమిది. అప్పుడెప్పుడో యూపీలో పోలీసులు ఆమెను గృహ నిర్బంధం చేసినప్పుడు ఆశువుగా ఆమె నోటి నుంచి జాలువారిందట. అప్పటి నుంచి మహిళా కాంగ్రెస్ గర్జనగా గౌరవం పొందుతోంది. నిజమే ఈ నినాదాన్నీ, దాని అర్థాన్నీ తప్పు పట్టేదేమీ లేదు. కానీ నేను సైతం పోరాడతాను అని కేరళ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు సిమీ రోజ్‌బెల్ జాన్ ప్రకటిస్తే మాత్రం నిమిషం కూడా ఆలస్యం చేయకుండా పార్టీ నుంచి గెంటేశారు.

జస్టిస్ హేమ కమిటీ నివేదిక తప్పు పట్టిన సీపీఎం ఎమ్మెల్యే, మాలీవుడ్ నటుడు ఎం. ముఖేశ్ రాజీనామా చేయాలని మహిళా కాంగ్రెస్ అక్కడ వీర విహారం చేస్తున్న నేపథ్యంలోనే ఈ గెంటివేత జరిగిపోయింది. మహిళా సాధికారత గురించి బీజేపీకి పిసరంతయినా చిత్తశుద్ధి ఉందా అని ఏడాదికి లక్షసార్లు ప్రశ్నించే మహిళా కాంగ్రెస్

**శాలివాహన 1946 శ్రీ క్రోధి భాద్రపద శుద్ధ షష్ఠి**

## లోపలి పేజీలలో...




6లో
ముఖపత్ర కథనం
**మాఫియావుడ్**

కథ
**ఆటలో అరటిపండు**
– ఓట్ర ప్రకాష్‌రావు
20లో

మతోన్మాదం
**గుడి మీద కొత్త దాడి, పాత పాట**
24లో





# జాగృతి


## సంపాదకీయం

నేతలు, సాటి నేత ఆరోపణలను మాత్రం తుంగలో తొక్కించారు. 'ఆత్మ గౌరవం, హుందాతనం వంటి లక్షణాలు ఏమైనా ఉంటే అలాంటి ఆడవాళ్లు ఈ పార్టీ, అనగా శతాధిక వత్సరాల కాంగ్రెస్‌లో పని చేయడం అసాధ్యం' అని విలేకరుల సమావేశం పెట్టి మరీ ఢంకా బజాయించారు సిమీ జాన్. ప్రస్తుతం కేరళ శాసనసభలో కాంగ్రెస్ పక్ష నేత వీడీ సతీశన్ సహా పలువురు ప్రముఖ రాష్ట్ర నాయకులు మహిళా నేతల మీద లైంగిక వేధింపులకు పాల్పడ్డవారేనని సిమీ బాంబు పేల్చారు. రాష్ట్ర నేతలను 'ఆకట్టుకునే పనిలో ఉంటే'నే పార్టీలో కీలక పదవులు దక్కుతాయన్న ఆ దేవ రహస్యం కాస్తా బయట పెట్టేసిందామె. సిమీ

## ఆ మర్కటాలే ఆదర్శం

ఆరోపణని సతీశన్ తోసిపుచ్చాడంటే అర్థం ఉంది. చాలామంది మహిళా నేతలు కూడా సిమీ లాంటి నాయకురాలు వద్దు, పార్టీ పాడైపోతున్నదంటూ గెంటేయండని ఘోషించడమే వింత. మిగిలిన మహిళా కాంగ్రెస్ నేతల పట్ల అమర్యాదగా మాట్లాడినందుకే సిమీని గెంటేశారని వివరణ కూడా ఇచ్చారు. పార్టీకి లోక్‌సభలో భారీగా సభ్యులను (18 స్థానాలకు గాను 13) ఇచ్చినందుకు కేరళ రాష్ట్ర నాయకత్వం పట్ల ఢిల్లీ కాంగ్రెస్ ఆ మాత్రం కృతజ్ఞత చూపించాలి మరి! నిజం చెప్పాలంటే, కాంగ్రెస్‌లో మహిళలకు అట్టే పరువు ప్రతిష్టలు ఉండవని చెప్పడానికి ఇటీవలి సాక్ష్యాలే చాలు. 2024 ఎన్నికల ప్రచారంలో బీజేపీ మండి లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి, నటి కంగనా రనౌత్‌ను కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియ శ్రీనెటే ఏమన్నారు? 'మండీలో ఆమె ధర ఎంత?' అనే కదా! కాబట్టి బయటివారి లోపాలు చూసినంతగా, లోపలి వారి ఆక్రోశం గురించి కాంగ్రెస్ వినదు.

చెడు అనవద్దు అని ప్రకటించే కోతి కూడా ఆదర్శమే కాంగ్రెస్ పార్టీకి. మమతా బెనర్జీ నోరున్న నాయకురాలు. ఏదో ఒకనాటికి పనికొచ్చే నోరు కదా అని ఉండీ లేనట్టు ఉన్న ఇండీ కూటమి దింపుడుకల్లం ఆశ. ఇది సరే. కోల్‌కతాలో ఆర్‌జీ కర్ ఆసుపత్రిలో ఒక మహిళా వైద్యురాలిని అతి దారుణంగా చంపారు. దేశం మొత్తం అట్టుడికినట్టు ఉడికిపోతోంది. బెంగాల్ ముఖ్యమంత్రి పీఠం నుంచి మమత దిగిపోవాలని కోరుతూ జనం పోటెత్తుతున్నారు. అయినా ఆ విషయం గురించి రాహుల్ గాంధీ మాట్లాడరు. విలేకరులు గుచ్చి గుచ్చి అడిగితే తన దృష్టి మళ్లించవద్దంటూ సమాధానం దాటేస్తారు. ఈ రకంగా తమకు పనికొచ్చే నాయకుల దారుణాలను మిత్రధర్మాన్ని గౌరవించుకుంటూ బయటకి అనరు. సందేశ్‌ఖాలి గొడవలప్పుడు కూడా ఇదే ధర్మంతో వారు ఏమీ అనలేదన్న సంగతి ఇప్పుడైనా గుర్తించాలి.

గొడ్డు మాంసం తిన్నారన్న కారణంగా హరియాణా, మహారాష్ట్రలో ఇద్దరు మైనారిటీ వర్గం వారిని కొందరు కొట్టి చంపారన్న వార్త మానవత్వం ఉన్నవారిని ఎవరినైనా కదిలిస్తుంది. రాహుల్ గాంధీని కూడా కదిలించింది. అయితే మానవత్వంతోనే అది కదిలిందా? అన్నది లక్ష ఓట్ల ప్రశ్న. ఎందుకంటే బాంగ్లాదేశ్‌లో ప్రధాని షేక్ హసీనా పీఠం దిగిపోయాక, ఉరిమి ఉరిమి మంగలం మీద పడినట్టు ఏమీ సంబంధం లేకున్నా అక్కడ హిందువులను లక్ష్యంగా చేసుకున్నారు. జమాతే ఇస్లామి అనే ఉన్మాద సంస్థకు సంపూర్ణ స్వేచ్ఛను కట్టబెట్టింది తాత్కాలిక ప్రభుత్వం. అసలే కోతి, ఆపై కల్లు తాగింది అన్నట్టు, అసలే ఐఎస్ఐ కుట్ర, దీనికితోడు జమాతే ఇస్లామి తోడైంది. అక్కడ హిందూ దేవాలయాలు కూలుతున్నాయి. హిందువులే కాదు సిక్కులు, క్రైస్తవులను కూడా ఊచకోత కోస్తున్నారు. అయినా అటువైపు చూడరు రాహుల్ గాంధీ. ఆ విధంగా చెడు చూడకు అన్నట్టు ఉండే మూడో కోతి బొమ్మ రాహుల్‌కూ, కాంగ్రెస్‌కూ ఆదర్శంగా నిలుస్తున్నది. ★


09 సెప్టెంబర్ 2024, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్





40లో


కథ

**చిట్టెమ్మ చెప్పిందే కరెక్ట్**

– పి. శ్రీనివాస్ గౌడ్

ధరహాసం





హిందువులపై బాంగ్లా గుడ్డి ద్వేషం (అంతర్జాతీయం) – 12
బ్యారేజ్‌ని బెంబేలెత్తించిన కృష్ణమ్మ (ఆంధ్రప్రదేశ్) – 16
వసుధైవ కుటుంబకమ్ (ప్రత్యేక వ్యాసం) – 26
ఇద్దరూ ఇద్దరే!..రచనల రాణులు.. (మహిళ) – 28
దేశ హితమే లక్ష్యంగా 'పంచ పరివర్తన్' (బైఠక్) – 30
హైడ్రా లక్ష్యం కొందరేనా? (తెలంగాణ) – 32
భావ ప్రకటనపై పట్టుకోసం పోరు (అంతర్జాతీయం-1) – 34
దూకుడు పెంచిన బెలూచీలు (ఇరుగు పొరుగు) – 36
భారత క్రికెట్ బోర్డు ఘనాఘనుడు! (క్రీడ) – 43
ఇంకేదో కావాలనిపించే... 'సరిపోదా శనివారం'! (సినిమా) – 50



రంగు పూసుకున్న ఆ ముఖాల వెనుక గుండెను దహిస్తున్న క్షోభ ఉంది. అణచిపెట్టుకున్న ఆగ్రహం ఉంది. జీవన్మరణ సమస్యతో వచ్చిన నిస్సహాయత ఉంది. సాధారణ ప్రేక్షకులు దాదాపు దేవుళ్లతో సమానంగా చూసే వెండితెర వేల్పులు కొందరు నిజజీవితంలో అక్షరాలా రాక్షసులని విషయం బయటపడే దాకా తెలియదు. తెర మీద ప్రాణాలొడ్డి అతివలను కాపాడే పాత్రలో కనిపించిన నటుడు తెర వెనుక వారిని జీవచ్ఛవాలను చేస్తున్న సంగతి కూడా అంతే. కళ అన్న మాట అక్కడ నుంచి ఏనాడో పారిపోయింది. కాసు అనే ఒక్క మాటకే అక్కడ విలువ అంతా. వేషాల కోసం సినీ పరిశ్రమను వెతుక్కుంటూ వచ్చి దారుణంగా భంగపడిన యువతులు కోకొల్లలు. వచ్చిన అవకాశాలను నిలుపుకోవడం కోసం నిరంతరం మనసును చంపుకుంటూ నిలబడిన వారూ ఎక్కువే. ఇప్పుడు ఈ ఆగ్రహం మలయాళ సినీ పరిశ్రమలో (మాలీవుడ్)

దాదాపు ఎనిమిదేళ్ల క్రితం 'మీటూ' అన్న ఒక్క పదం భారతీయ వెండితెరను కదిపేసింది. నటీమణులు చేసిన పెద్ద తిరుగుబాటుకు నినాదంలా మారింది. 2017లో మలయాళ నటి భావనా మేనన్‌ను కొందరు భౌతికంగా హింసించిన నేపథ్యంలో కేరళ ప్రభుత్వం జస్టిస్ హేమ (కేరళ హైకోర్టు మాజీ న్యాయమూర్తి) నాయకత్వంలో అలనాటి నటి శారద, విశ్రాంత ఐఏఎస్ అధికారి కేబీ వలసాలకుమారిలతో కమిటీని నియమించింది. భావన మీద దురాగతం జరిగిన సంవత్సరమే ఏర్పడిన ఉమన్ ఇన్ సినిమా కలెక్టివ్ సంస్థ కూడా మలయాళ సినిమా రంగంలో రాజ్యమేలుతున్న అసమానత, లైంగిక వేధింపుల మీద దర్యాప్తు జరిపించాలని గట్టిగా కోరింది. భావన ఇతర యూనిట్ సభ్యులు ప్రయాణంలో ఉండగా ఆ దుర్ఘటన జరిగింది. ఆ ఘటనతోనే దిలీప్ అనే ప్రముఖ నటుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఆమె మీద దాడి యావత్తు కుట్ర ఫలితమేనని తరువాత తెలిసింది. తరువాత దిలీప్ యథాప్రకారం ఆ ఉదంతంతో తనకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించినా కేసు మాత్రం కొనసాగుతున్నది. చిత్రం ఏమిటంటే, సీపీఎం ఎమ్మెల్యే, మలయాళ సినీ నటుడు ఎం. ముఖేశ్ కూడా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఆయన మీద రేప్ కేసు నమోదైంది. ఈ అంశమే ఇప్పుడు కేరళలో చర్చనీయాంశంగా మారింది. మొత్తం భారతీయ చలనచిత్ర రంగాన్ని కలవరపెడుతున్నది. రాజకీయ రంగు కూడా పులుముకుంది. సీపీఎం, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద ఉన్న అత్యాచారం కేసులు ఒక్కసారిగా బయట పడ్డాయి. కాంగ్రెస్, బీజేపీల నుంచే కాకుండా, అధికార వామపక్ష కూటమి భాగస్వామి సీపీఐ కూడా ముఖేశ్ రాజీనామా చేయాలని కోరుతున్నది.




సీపీఎం ఎమ్మెల్యే, సినీనటుడు ఎం. ముఖేశ్

### జస్టిస్ హేమ కమిటీతో ప్రకంపనలు

ఆగస్ట్ 19, 2024న జస్టిస్ హేమ కమిటీ నివేదిక బహిర్గతం కావడంతోనే ప్రకంపనలు ఆరంభమైనాయి (వాస్తవానికి ఈ నివేదిక కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వానికి డిసెంబర్, 2019లోనే అందింది). ప్రతిష్టాత్మక కేరళ చలనచిత్ర అకాడెమి, అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ పదవులకు దర్శకుడు రంజిత్ బాలకృష్ణ, నటుడు సిద్దికి రాజీనామా చేశారు. వీరిద్దరి మీద లైంగిక ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయి. ఇంతలోనే నటీమణులను నుంచి ఇతరుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో దర్యాప్తు సంఘం ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. నివేదిక తప్పు పట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కేరళ హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం కూడా దాఖలైంది. 'మలయాళ సినీ పరిశ్రమ సంక్షోభంలో



ఉన్న మాట అయితే నిజమే. పరిశ్రమలోని వారి మీద ఆరోపణలు రావడం కూడా నిజమే' అన్నారు ప్రముఖ దర్శకుడు జోషి జోసెఫ్. నటీమణుల మీద లైంగిక వేధింపులు మలయాళ పరిశ్రమకే పరిమితమని ఎవరూ అనుకోవడం లేదు. మరొక బెంగాలీ నటి, టాలీవుడ్‌లో చిత్రాలు చేసే రితభరి చక్రవర్తి ఆరోపణలు అందుకు నిదర్శనం. బెంగాలీ ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో ఉన్న ఇలాంటి వ్యక్తుల గురించి బయటపెట్టాలని ఆమె కోరారు. జస్టిస్ హేమ కమిషన్ ఏర్పాటు, నివేదిక వెల్లడి పద్ధతిలోనే బెంగాల్‌లో కూడా జరగాలని ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి ఆమె విజ్ఞప్తి చేశారు కూడా. నిజానికి ఆమె సినీ పరిశ్రమ మీద తీవ్రమైన వ్యాఖ్య చేశారు. ఎన్నో కలలతో సినిమా పరిశ్రమకు వస్తున్నవారికి అర్థమయ్యేది ఒక్కటే. ఇది పైపై మెరుగులు పూసిన వ్యభిచార గృహమని. కాబట్టి బెంగాల్ వినోద పరిశ్రమలో ఉన్న దొంగల ముసుగులు కూడా తొలగించాలని ఆమె కోరుతున్నారు.

తెలుగు చలన చిత్ర పరిశ్రమకు కూడా జస్టిస్ హేమ కమిటీ అవసరం ఉందని ప్రముఖ నటి సమంత అభిప్రాయడడం విశేషం. మాలీవుడ్‌లో జరిగిన ఉదంతాల మీద జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన నివేదిక స్వాగతించదగినదని ఆమె అన్నారు.

### అమెరికా నుంచి భారత్‌కు మీటూ

మీటూ ఉద్యమం 2006లో అమెరికాలో

బయటపడింది. గుప్పెడు మంది నిర్మాతలు, నటులు, దర్శకులు ఒక మాఫియాగా నటీమణులకు నరకం చూపిస్తున్నారు. అదే విషయం జస్టిస్ హేమా కమిటీ నివేదిక బహిర్గతం చేసింది. వందలాది మంది నటీమణులకి అలాంటి చేదు అనుభవాలు ఉన్నా, వారిలో కొద్దిమంది మాత్రం ఆ కమిటీ ముందు తమ ఆక్రోశాన్ని వెలిగక్కారు. వారు బయటపెట్టినవన్నీ పెద్ద పెద్ద పేర్లే. సినీ రంగాన్ని శాసిస్తున్న దిగ్గజాల పేర్లే. ఇప్పుడు జస్టిస్ హేమ కమిటీ నివేదిక మలయాళ సినీ రంగాన్ని అతలాకుతలం చేస్తున్నది. చిత్రంగా ఈ నివేదికను కేరళ సీపీఎం ముఖ్యమంత్రి పినరయి విజయన్ కొన్నేళ్లు తొక్కి పట్టి ఉంచడమే అసలు మలుపు. అది ఎవరిని కాపాడడానికి! అన్నదే ఇప్పుడు వినిపిస్తున్న ప్రశ్న. ఆఖరికి ఈ వివాదంలో సీపీఎం ఎమ్మెల్యే ఒకరు పీకల్లోతు ఆరోపణలతో, రేప్ కేసును కూడా ఎదుర్కొంటున్నారు. ఎంతో ఖ్యాతి ఉన్న మలయాళ సినీ పరిశ్రమ ఇప్పుడు వెలవెలబోయింది.

MOLLYWOOD

# ...యావుడ్

ఆరంభమైంది. 2017 నాటికి ప్రపంచ వ్యాప్తమైంది. పని ప్రదేశాలలో స్త్రీలు ఎదుర్కొనే లైంగిక వేధింపుల గురించి, భౌతికదాడుల గురించి గళం విప్పడమే, లోకానికి బహిర్గతం చేయడమే మీటూ ఉద్యమం లక్ష్యం. దీనితో మంచి ఫలితాలే వచ్చాయి. హాలీవుడ్ నిర్మాత హార్వే వీన్‌స్టీన్ వికృతాలు మీటూ ఉద్యమం తోనే బయటపడినాయి. 2018లో తనుశ్రీదత్తా అనే నటి బాలీవుడ్ నటుడు నానా పటేకర్ మీద లైంగిక వేధింపుల ఆరోపణ చేశారు. అయితే ఆధారాలు లేక 2019లో కేసు మూసివేశారు. తరువాత ఆమె సినిమా భవిష్యత్తు అగమ్యగోచరమైంది. సాజిద్ ఖాన్ కూడా ఇదే తరహాలో పలు ఆరోపణలు ఎదుర్కొన్నారు. కైలాస్‌ఖేర్ మీద ఆరోపణలు వచ్చినా క్షమాపణలు కోరి బయటపడ్డాడు. అయితే జస్టిస్ హేమ కమిటీ నివేదిక వచ్చిన తరువాత మలయాళ నటి మిను మునీర్ పలువురి మీద ఆరోపణలు చేశారు. ఎం. ముఖేశ్, జయసూర్య, మణియన్‌పిల్ల రాజు, ఇదవెలా బాబుల మీద ఆమె సంచలన ఆరోపణలు చేశారు.

భావనా మేనన్ మొదట తన ఉనికి బయటకు రాకుండా చూసుకున్నా తరువాత బహిరంగంగానే నటీమణులు పడుతున్న బాధల గురించి, వేధింపుల గురించి 2022లో ఒక ఉద్యమమే నిర్వహించారు. మొత్తానికి 265 పేజీల నివేదికను జస్టిస్ హేమ ప్రభుత్వానికి ఇచ్చారు. కొద్దిమంది దర్శకులు, నిర్మాతలు, నటులు కలసి మలయాళ సినీరంగంలో అవాంఛనీయ పరిస్థితులను ఎలా ప్రవేశపెట్టినదీ, పెంచి పోషిస్తున్నదీ ఆ నివేదిక వెల్లడించింది. ఆ కొద్దిమంది బృందమే సినిమా రంగాన్ని శాసిస్తూ నటీమణులను తమ లైంగిక వాంఛలు తీర్చాలని బాహాటంగానే ఆదేశించే పరిస్థితులు ఉన్నాయని నివేదిక వెల్లడించింది. వారు గుప్పెడు మందే కావచ్చు. కానీ వారు చెప్పిన దానికి అంగీకరిస్తేసరి. లేదంటే ఎదురు తిరిగిన వారి భవిష్యత్తు అంధకారమే. కొందరి సినీ జీవితాలు అసలు మొదలు కాకుండానే వీళ్లు అంతం చేశారని నివేదిక తెలియ చేసింది. ఈ వేధింపులకు వ్యతిరేకంగా ఏర్పడినదే ఉమెన్ ఇన్ సినిమా కలెక్టివ్. ఇది జరిగిన సంఘటనల మీద పరిశోధన చేసి ఆధారాలు సంపాదించింది. ఆడియో క్లిప్‌లు, వాట్సాప్ సందేశాలు కూడా వాటిలో ఉన్నాయి.

మీటూ ఉద్యమంలో వినిపించిన మరొక పేరు గాయని చిన్మయి శ్రీపాద. ఈమె గతంలోనే తమిళ సినీ గేయరచయిత వైరముత్తు, నటుడు రాధారవిల మీద లైంగిక వేధింపుల ఆరోపణ చేశారు. జస్టిస్ హేమ కమిటీ నివేదిక వచ్చిన తరువాత వేధింపులకు గురైన మహిళలు మరింత ధైర్యంగా ముందుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నటి, బీజేపీ నాయకురాలు ఖుష్బూసుందర్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు.

### తారకలు మసకబారాయి

'మెరిసే తారకలతో, అందాల నెలవంకతో ఆకాశం పూర్తిగా అంతుపట్టని రహస్యాలతో నిండి ఉంది. కానీ శాస్త్రీయంగా చూస్తే మాత్రం తారకలు మసకబారిన సంగతి అర్థమవుతుంది. నెలవంక అంత అందంగా కూడా లేదని తెలిసింది' అంటూ జస్టిస్ హేమ కమిటీ నివేదిక ఆరంభమయింది. అభిమాన సంఘాల హడావిడి, డబ్బు మధ్య మసిలే వెండితెర వేల్పులు నిజ జీవితంలో హీరోలు కాదని సాధారణ ప్రజలు ఆలస్యంగా మాత్రమే గమనిస్తూ ఉంటారు. జస్టిస్ హేమ కమిటీ నివేదిక మొదటి



ఉమన్ ఇన్ సినిమా కలెక్టివ్ సంస్థ సభ్యులు

వాక్యాలు దానినే రుజువు చేస్తున్నాయి.

సినిమా రంగానికి చెందిన కొందరు మహిళలు లైంగిక దాడులకు సంబంధించి సిద్దికి, ఎడవెలా బాబు, నిర్మాత రంజిత్, సీపీఎం ఎమ్మెల్యే ముఖేశ్, సుధీశ్, రియాజ్‌ఖాన్ పేర్లు బాహాటంగానే వెల్లడిస్తున్నారు. ఈ జాబితాలోదే మరొక పేరు జయసూర్య. తన మీద లైంగిక దాడి చేసిన జయసూర్య మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మినూ మునీర్ అనే నటి కోరారు. ఎమ్మెల్యే ముఖేశ్ మీద తన మీద దాడి చేశాడని కూడా ఆమె ఆరోపించారు. కాబట్టి ఆయన రాజీనామా చేయాలని కూడా కోరారు. ఏ పక్షంలో, ఎలాంటి రాజకీయాలలో ఉన్నా ఎవరూ కూడా ముఖేశ్ వంటి వ్యక్తులను సమర్థించరాదని సూచించారు. మినూ మునీర్ ఫిర్యాదు మేరకే జయసూర్య, ముఖేశ్, ఎడవెలా బాబుల మీద ఎఫ్ఐఆర్‌లు నమోదైనాయి. ఫిర్యాదులు చేసినందుకు ఇప్పుడు తనకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని ఆమె చెప్పారు. జస్టిస్ హేమ కమిటీ నివేదిక వెలువడిన తరువాత ఇంతవరకు నమోదైన కేసులు 17. జస్టిస్ హేమ నివేదికతోనే అమ్మ (అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్) రద్దయింది. దీని కార్య నిర్వాహక సంఘం రాజీనామా ఇచ్చింది. ఇందులో ప్రముఖ నటుడు మోహన్‌లాల్ కూడా ఉన్నారు.

జస్టిస్ హేమ కమిటీ నివేదికలో వెల్లడైన తరువాత, ఆ ఆరోపణల మీద విచారణ జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏడుగురు పోలీసు అధికారులతో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ బృందం వేధింపుల వ్యవహారంలో సినీ ప్రముఖులలో చాలామందిని ప్రశ్నించే అవకాశం దండిగానే ఉంది. పైగా సిట్ లేదా ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పడిన



తరువాత నటీమణులలో ధైర్యం పెరిగింది. ఇంతకాలం మౌనంగా ఉన్నవారు కూడా ఫిర్యాదులు చేస్తున్నారు. పలువురు ప్రముఖ నటులు, దర్శకులు, నిర్మాతల మీద ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. సిట్ ఏర్పడిన తరువాతే సోనియా మల్హార్ అనే నటి ఒక ఫిర్యాదు చేశారు. 2013లో తనను సెట్స్‌లోనే లైంగికంగా వేధించారని ఆమె ఆరోపణ. పీకల్లోతు ఆరోపణలలో ఉన్న జయసూర్యకు అంతా దూరంగా ఉండాలని ఆమె సూచించారు. దర్శకుడు రంజిత్ తనను వేధించాడని బెంగాలీ నటి శ్రీలేఖ మిత్ర ఆరోపించారు. ఇదొక సంచలనంగా మారింది. ఒక సినిమా గురించి చర్చించడానికి అని చెప్పి తన ఫ్లాట్‌కు పిలిచిన రంజిత్ చేయి పట్టుకుని అసభ్యంగా ప్రవర్తించాడని ఆమె చెప్పారు. కేరళ రాష్ట్ర చలనచిత్ర అకాడెమి అధ్యక్ష పదవిని వెలగబెడుతున్న రంజిత్ ప్రస్తుత సంచలనం నేపథ్యంలో పదవి నుంచి వైదొలిగారు.

**దోషుల వైపే సీపీఎం?**

ఒక పక్క తాము బాధితుల పక్షాన నిలబడతామని చెబుతున్నప్పటికీ ముఖేశ్ విషయంలో లేదా రంజిత్ విషయంలో కమ్యూనిస్టు ప్రభుత్వం దోషులకే కొమ్ము కాస్తున్న సంగతి అర్థమవుతుంది. రంజిత్ రాజీనామాను ఆమోదిస్తున్నట్టు కేరళ సాంస్కృతిక వ్యవహారాల మంత్రి సాజి చెరియన్ చెప్పారు. కానీ ఇతడి మీద ఆరోపణలు బహిర్గతం కాగానే మొదట మంత్రి అన్న మాటలు దారుణంగా ఉన్నాయి. ఆగస్ట్ 25న ఆదివారం రంజిత్ రాజీనామా ఇచ్చారు. అంతకు ముందు రోజే చెరియన్ అన్నమాట ఇది: 'రంజిత్ దేశంలోనే ప్రతిష్ఠ కలిగిన దర్శకుడు. కేవలం ఆరోపణలు వచ్చినంత మాత్రానే అలాంటి వ్యక్తి మీద

## ఏమిటీ జస్టిస్ హేమ నివేదిక?



పినరయికి నివేదిక అందిస్తున్న జస్టిస్ హేమ. చిత్రంలో తెలుగు సినీ నటి శారద, వలసాలకుమారి

ఫిబ్రవరి 17,2017న ప్రముఖ మలయాళీ సినీ నటి భావనా మేనన్‌ను ఆరుగురు నేరగాళ్లు అపహరించి లైంగికంగా వేధించారు. ఆ ఆరుగురిని నియమించినవాడు బహుశా మరొక ప్రముఖ నటుడు దిలీప్ అయి ఉండవచ్చునని విచారణ కమిషన్ అనుమానం వ్యక్తం చేసింది. ప్రస్తుతం కేసు విచారణలో ఉంది. తరువాత పలువురు నటీమణులు భావనకు సంఘీభావం ప్రకటించారు. సామాజిక మాధ్యమాలలో 'అవల్‌కొప్పమ్' (ఆమె వెంట మేం) పేరుతో ఉద్యమం నిర్వహించారు. ఆ ఘటన జరిగిన మూడు మాసాల తరువాత 14 మంది నటీమణులు కలసి పని ప్రదేశాలలో తమకు భద్రత ఉండేలా చూడాలని విన్నవిస్తూ వినతి పత్రం సమర్పించారు. అదే ఉమెన్ ఇన్ సినిమా కలెక్టివ్. దేశంలో ఇలాంటి సంస్థ ఒకటి ఏర్పడడం ఇదే తొలిసారి. దీనితో కె. హేమ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది. సినీ పరిశ్రమలోని మహిళల సాధకబాధకాలు వినడం, నమోదు చేయడం, ప్రభుత్వానికి సూచనలు చేయడం ఈ సంఘం విధి. ఈ సంఘం ముందుకు వారంతా వచ్చారు.




MOLLYWOOD
Malayalam cinema

కేసులు పెట్టడం సాధ్యం కాదు. అలా కేసు పెట్టినా నిలబడదు.' తరువాత నష్ట నివారణకు ఆయన ఏవేవో మాట్లాడారు. రంజిత్ కూడా ఈ ఆరోపణల మీద న్యాయ పోరాటం చేస్తానని, నిజానికి ఈ ఆరోపణలన్నీ వామపక్ష ప్రభుత్వం కీర్తిప్రతిష్టలను దిగజార్చడానికి చేస్తున్నవేనని (టైమ్స్ ఆఫ్ ఇండియా, ఆగస్ట్ 26, 2024) తేల్చిపారేశారు. కాబట్టి ఈయన కూడా సీపీఎంకు చెందినవాడని భావించడం తొందరపాటు కాదు. ఆఖరికి కేరళ వామపక్ష కూటమి భాగస్వామి సీపీఐ కూడా బెంగాలీ నటి శ్రీలేఖ మిత్ర రంజిత్ మీద చేసిన ఆరోపణలపై దర్యాప్తు జరపాలని విజ్ఞప్తి చేసింది. సిద్దికి తనను 2016లో లైంగికంగా వేధించాడని నటి రేవతి సంపత్ వెల్లడించారు. తన మిత్రులకు కూడా అతడితో ఇలాంటి అనుభవమే ఉందని కూడా చెప్పారు. ఈ వేధింపులు, ఇతర సమస్యలు పెద్ద నటుల దృష్టికి కూడా వెళ్లాయనే చెప్పాలి. బహ్రెయిన్‌లో ప్రదర్శన ఇవ్వడానికి వెళ్లినప్పుడు లిఫ్ట్‌లో ఒక సీనియర్ నటుడు తనతో అసభ్యంగా ప్రవర్తించిన సంగతి ఉష అనే నటి మోహన్‌లాల్‌కు, సీనియర్ నటి సుకుమారికి కూడా ఫిర్యాదు చేశారు. ఎవరి మీద ఎలాంటి చర్యలు లేవు. తరువాత ఉషకు మాత్రం అవకాశాలు లేకుండా పోయాయి.

**వాస్తవాలు దాస్తున్న సీపీఎం ప్రభుత్వం**

లైంగిక అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యే రాజీనామా చేయాలా వద్దా అనేది సీపీఎం ప్రభుత్వ నిర్ణయం మీద ఆధారపడి ఉందని శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ సభ్యుడు వీడీ సతీశన్ అన్నారు. తన శిబిరంలో అదే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు ఎమ్మెల్యేలను పెట్టుకుని ఆయన అంతకు మించి గట్టిగా ఏమడుగుతారు? జస్టిస్ హేమ కమిటీ నివేదిక విషయంలో వామపక్ష ప్రభుత్వం కొన్ని విషయాలను దాచి పెడుతున్నదని ఆయన ఆరోపించారు. అసలు ఆ నివేదిక సూచించిన మేరకు, వాస్తవాల ఆధారంగా చర్యలు తీసుకోవడానికి కూడా ప్రభుత్వం వెనకాడుతున్నదని ఆరోపించారు. నిజానికి జస్టిస్ హేమ కమిటీ నివేదికతో మలయాళ చలనచిత్ర పరిశ్రమ తలెత్తుకోలేని స్థితికి చేరుకుంది. కొందరు అమాయకుల మీద కూడా ఆరోపణలు వచ్చి ఉండవచ్చు. అయినా, లైంగిక వేధింపులు, మత్తు




జోషి జోసెఫ్

మందుల వాడకం వంటి అంశాలతో ఆ సినిమా పరిశ్రమ అపఖ్యాతి పాలైంది. అందుకే జస్టిస్ హేమ కమిటీ నివేదిక వచ్చిన తరువాత కూడా ప్రభుత్వం దర్యాప్తునకు ఎందుకు ఆదేశించడం లేదని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. జస్టిస్ హేమ కమిటీ నివేదిక వెల్లడించిన వాస్తవాల ఆధారంగా ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని కేరళ హైకోర్టు న్యాయవాది సరీనా జార్జ్ కొచ్చిన్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. ముఖేశ్ రాజీనామా చేయాల్సిందేనని కేరళకు చెందిన వందమంది మహిళా ఉద్యమకారులు కోరారు. లేకపోతే ఉద్యమించక తప్పదని కూడా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**చెప్పుకోలేని బాధలు**

జస్టిస్ హేమ నివేదిక షూటింగ్ ప్రదేశాలలో నటీమణులు, ముఖ్యంగా జూనియర్ ఆర్టిస్టులు ఎలాంటి నరకం అనుభవిస్తారో కూడా తెలియ చేసింది. వీరికి కనీస వసతులు కూడా కల్పించరు. అర్ధరాత్రి వీరి నివాసాల తలుపులు కొడతారు.

## పినరయి ఎందుకు తొక్కి పెట్టారు?

దారుణమైన అనుభవాలు వెల్లడించారు. మొత్తానికి 2019 నాటికి 5000 పేజీల నివేదిక తయారయింది. అది 40 మందికి చెందిన నివేదిక మాత్రమే. అదే ముఖ్యమంత్రికి అందించారు. అయితే ఈ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలంటూ కార్యకర్తలు, జర్నలిస్టులు ఎంత వేడుకున్నా ముఖ్యమంత్రి పినరయి విజయన్ అందుకు నిరాకరించారు. అది మహిళల జీవితాలకు సంబంధించి గోప్యంగా ఉండాలని, అయినా పెద్ద నివేదిక అని ఆయన చెబుతూ వచ్చారు. దీనితో సహజంగానే ఎవరిని రక్షించడానికి వామపక్ష ప్రభుత్వం నివేదికను బహిర్గతం చేయకుండా తొక్కి పట్టి ఉంచింది? అన్న ప్రశ్నలు వచ్చాయి. కారణాలు ఏమైనా మే, 2022లో ఒకటిన్నర పేజీ నివేదికను వెల్లడించారు. అవి కమిటీ చేసిన సిఫారసులు మాత్రమే. ఎట్టకేలకు న్యాయపరమైన చిక్కులకు భయపడి ఆగస్ట్ 19న విడుదల చేశారు. నిజానికి ఇదొక కీలక నివేదిక. సినిమా అవకాశాల కోసం 'మాఫియా'కు యువతులు ఎలా లొంగిపోతారు. లేదా లొంగదీసుకుంటారు. అసలు సినీ పరిశ్రమను ఈ మాఫియా ఎలా గుప్పెట్లో పెట్టుకుంది. ఆఖరికి లోపలి విషయాలు బహిర్గతం చేయడానికి యువతులు ప్రాణభయంతో ఎలా కంపించి పోతారో కూడా ఇందులో ఉంది. ఆఖరికి మైనర్ బాలికలను కూడా వదలరని నివేదిక చెప్పింది. ఇంత కదలిక వచ్చిన తరువాత మాత్రమే పినరయి విజయన్ ప్రభుత్వం ఏడుగురు పోలీసు ఉన్నతాధికారులే సభ్యులుగా దర్యాప్తు సంఘాన్ని నియమించింది. ★

**హిందూ ధర్మాన్నీ, ఆచారాలనూ ఎద్దేవా చేస్తూ చిత్రాలు నిర్మించే వారి అసలు రూపం ఏమిటో ఇప్పుడు జస్టిస్ హేమ కమిటీ నివేదిక బట్టబయలు చేసింది. ధనార్జన కోసం కుల వైషమ్యాలను చూపిస్తూ తమకు తాము పురోగాములుగా చెప్పుకునే వారి నిజరూపం కూడా బయట పడింది. హిందూధర్మం స్త్రీని భోగ వస్తువుగా భావిస్తుందంటూ సిద్ధాంతాలు చెప్పే వీళ్లు సినీ పరిశ్రమను అందమైన వ్యభిచార గృహంగా మార్చేశారన్న ఆరోపణను ఎదుర్కొనవలసి వచ్చింది.**







చిత్రీకరణ స్థలంలో కనీసం మూత్రశాలలు కూడా అందుబాటులో లేకపోవడం వల్ల ముందు జాగ్రత్త చర్యగా మంచినీళ్లు కూడా వీళ్లు తాగరు. తాను మూత్రశాలకు పోవలసి వచ్చిందని, కానీ వెళ్లిరావడానికి పది నిమిషాలు పడుతుంది కాబట్టి ప్రొడక్షన్ విభాగం అనుమతించలేదని ఒక జూనియర్ నటి గోడు వెళ్లబోసుకున్నారు. అవకాశాల కోసం 'సర్దుబాట్లు' ఎలా తప్పవో, ఎలా 'రాజీ' పడతారో కూడా చాలా మంది వివరించారు. పైన చెప్పుకున్న ఆ కొందరితో కూడిన ఆ బృందం మాఫియా కంటే తక్కువేం కాదని తేల్చారు. తమకు జరిగిన అన్యాయాన్నీ, తాము భరించిన అణచివేతనీ, అవమానాలనీ బయటకు వెల్లడించడానికి కూడా నటీమణులు సంకోచించడం లేదా భయపడడం కూడా సినీ పరిశ్రమలో గమనించవలసిన అంశమని సాక్షాత్తు జస్టిస్ హేమ కమిటీయే వెల్లడించింది. కాబట్టి బయటకు వచ్చినవి కొన్ని మాత్రమేనన్నది మరచి పోరాదు.

సినిమా వంటి బలమైన సామాజిక మాధ్యమాన్ని భారతదేశంలో వామపక్ష సిద్ధాంతాల ప్రచారం కోసం నిస్సారం చేశారు. తెరమీద జీవిత చిత్రణ కంటే పాశ్చాత్య సిద్ధాంతాల ప్రచారానికే ప్రాధాన్యం ఇచ్చారు. నిజానికి ఆ సిద్ధాంతాలు చెప్పే వారే ఆచరించరు. అందుకే సిద్ధాంతం ఆధారంగా వారు తీసిన సినిమాలు ప్రభావం చూపలేకపోతున్నాయి. సినిమా మీడియాను దుర్వినియోగం చేయడంలో వామపక్షవాదులదే పైచేయి. ఇప్పుడు ఇలాంటి 'నేరస్థ' కళాకారులను రక్షించుకోవడానికి కేరళ సీపీఎం ప్రభుత్వం పడుతున్న తపన కూడా అందుకే. హిందూ ధర్మాన్నీ, ఆచారాలనూ ఎద్దేవా చేస్తూ చిత్రాలు నిర్మించే వారి అసలు రూపం ఏమిటో ఇప్పుడు జస్టిస్ హేమ కమిటీ నివేదిక బట్టబయలు చేసింది. ధనార్జన కోసం కుల వైషమ్యాలను చూపిస్తూ తమకు తాము పురోగాములుగా చెప్పుకునే వారి నిజరూపం కూడా బయట పడింది.

హిందూధర్మం స్త్రీని భోగ వస్తువుగా భావిస్తుందంటూ సిద్ధాంతాలు చెప్పే వీళ్లు సినీ పరిశ్రమను అందమైన వ్యభిచార గృహంగా మార్చేశారన్న ఆరోపణను ఎదుర్కొనవలసి వచ్చింది. హిందూ ధర్మాన్ని కించపరుస్తూ పదే పదే సినిమాలు నిర్మించే మలయాళ, తమిళ సినిమా రంగాల కొందరు నిర్మాతలు, దర్శకులు, నటులు నిజ జీవితంలో ఎలాంటి వారో ఇప్పుడు తెలిసింది. ఇలాంటి వారికి వామపక్షం అండగా ఉండడమే పెద్ద ట్విస్ట్.





సినిమా అనేది ఒక గొప్ప మాధ్యమం. ఆ రంగాన్ని పూర్తిగా వాణిజ్య మయం చేశారు. ఫలితంగానే స్త్రీ అక్కడ అంత చులకనగా మారిపోయింది. భోగవస్తువును మించి, అంగడి సరుకుగా మిగిలి పోయింది. దీని మీద ఇప్పుడైన నటీమణులు గళం ఎత్తడం స్వాగతించ వలసిందే. ఇలాంటి ఆ రంగాన్ని భ్రష్టు పట్టిస్తున్న శక్తులు వదిలి, శుభం కార్డు పడే తరుణం కోసం అంతా వేచిచూద్దాం.

**– జాగృతి డెస్క్**

ASVINS
Specialty Hospitals
Care•Cure•Comfort





**Dr. G. Suryanarayana Raju**
**M.S. MCh, FRCS, FUICC**
Chief of Surgical Oncology

**Dr. D Raghunadharao**
**MD, DM, FRCP (London), FACP**
Chief of Medical Oncology

# Asvins Cancer Clinics

**DR. G VIKRAM KUMAR**
MBBS, MD Immuno-hematology and Blood Transfusion (JIPMER), Post Doctoral Fellowship in Clinical Hematology (CMC Vellore)
Consultant Hematology and Hemato-Oncology

**DR. BASUDEV POKHREL**
MBBS, MD Immuno-hematology and Blood Transfusion (JIPMER), Post Doctoral Fellowship in Clinical Hematology (CMC Vellore)
Consultant Hematology and Hemato-Oncology

**DR. GUNDU NARESH**
MBBS, MD, DM (AIIMS)
Consultant Medical Oncologist & BMT Specialist

**DR. G V NAGARJUNA REDDY**
MBBS, MS(ENT-PGIMER), FHNS (RCS-LONDON)
Consultant Head and Neck Surgical Oncology

**DR. D. LEELA**
MD, DGO, DNB, FRCOG(UK)
Chief of Gynaecology, Gynaec Oncology & Preventive Oncology

**DR. RAMANI G.S.V**
MBBS, MS, FMAS
Consultant Gynaecology, Gynaec Oncology & Preventive Oncology




## WE EXPERTISE IN TREATING ALL CANCERS
**WE DO ALL TYPES OF RADICAL AS WELL AS ORGAN SPARING SURGERIES**

CHEMOTHERAPY ● IMMUNOTHERAPY ● TARGETED THERAPY ● HORMONE THERAPY ● BONE MARROW TRANSPLANT ●

Breast Cancer, Oral Cancer, Lung Cancer, Intestinal Cancer, Esophageal & Stomach Cancer, Gynecological Cancer, Lymphoma / Blood Cancer, Bone Cancer / Sarcoma

**6-3-903/A&B, Raj Bhavan Road, Somajiguda, Hyderabad, Telangana 500082.**
www.asvinshospitals.com +91-40-2332 3344, +91 94404 45775

**బాంగ్లాదేశ్‌లో హిందువుల మీద గుడ్డి వ్యతిరేకత కొనసాగుతూనే ఉంది. దాదాపు 49 మంది హిందూ ఉపాధ్యాయులను స్థానికులు, విద్యార్థులు రాజీనామా చేయించినట్టు వార్తలు వచ్చాయి. బాంగ్లా అగ్రరాజ్యాల మధ్య బంతిలా మారిన క్రమంలో బలైన వారి సంఖ్య 'దాదాపు 650' అని ఒక కాకిలెక్కను ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కార్యాలయం విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. జూలై 16 – ఆగస్ట్ 11 మధ్య సంభవించిన చావులు ఇవన్నీ. ఇవి సరైన గణాంకాలు కావని ఆ సంస్థ ఒప్పుకుంది. ఇది ప్రాథమిక నివేదిక అని కూడా చెప్పుకుంది. షేక్ హసీనా దేశంలో ఉన్నంతవరకు జరిగిన హత్యాకాండలో 400 మంది, తరువాత జరిగిన మారణకాండలో 250 మంది వరకు మరణించి ఉంటారని భాష్యం చెప్పింది. ఇంకా రాజకీయ పార్టీల మధ్య ఘర్షణలలో దారుణంగా గాయపడిన వారు, పోలీసులు, సైన్యం చేతులలో చావుదెబ్బలు తిన్నవాళ్లు తరువాత ఎంత మంది చనిపోయారో తెలియడం లేదని కూడా నివేదిక చెప్పింది. ఎంత మంది హిందువులను చంపారో కూడా ప్రత్యేకంగా ఏమీ తెలియచేయలేదు.**



# హిందువుల

ఇంతకీ బాంగ్లా అల్లర్లు రిజర్వేషన్‌లకు సంబంధించినవి మాత్రమే కాదని ఇప్పటికే రూఢి అయింది. డీప్‌స్టేట్ ఒక ముఠా తాము ఎక్కడైనా గొడవలు సృష్టించగలమని, ప్రభుత్వాలనీ, అధినేతలనీ కూల్చగలమని చెప్పడానికి ఇదొక ప్రయోగమని చెబుతున్నారు. పక్కదేశాలకు హెచ్చరికగా కూడా ఇలాంటి పనులు చేస్తారని అనిపిస్తుంది. దీని మూల్యం ఐక్యరాజ్యసమితి లెక్క ప్రకారమే అయినా 650 ప్రాణాలు. ఇందులో అంతర్జాతీయ రాజకీయాలు ఉన్నాయి. ప్రభుత్వాధినేతల తప్పిదాలు కూడా కనిపిస్తాయి. అంతిమంగా మతోన్మాదులకు అవకాశాలు కల్పించడం కూడా ఉంది. పాకిస్తాన్ ఏర్పడినప్పుడు జిన్నా ఇది సెక్యులర్ అన్నాడు. అలాగే బాంగ్లాదేశ్‌ను సెక్యులర్ రాజ్యమన్నాడు షేక్ ముజిబూర్ రహమాన్. ఇస్లాం ప్రాతిపదికగా ఏర్పడిన దేశాలు సెక్యులరిజాన్ని బతకనివ్వవు. చరిత్ర రుజువు చేసినదేమిటి? ఇదే.



జస్టిస్ సురేంద్ర కుమార్ సిన్హా

### ఇస్లాం, సెక్యులరిజం ఒకచోట ఇమడవు

'ఇస్లాంను అధికారిక మతంగా ఎంచుకుంటే, ఇక తమది సెక్యులరిజం అని ఆ దేశం ప్రకటించు కోలేదు' అని కుండబద్దలు కొట్టినట్టు చెప్పారు జస్టిస్ సురేంద్ర కుమార్ సిన్హా. ఈయన బాంగ్లాదేశ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీవిరమణ చేశారు. నిజానికి పదవీ విరమణ చేయించారు. ఆ పదవి వరకు బాంగ్లాలో వెళ్లిన ఏకైక హిందువు ఆయనే. ఏమైనా షేక్ హసీనా ఆ దేశం విడిచి భారత్‌లో తలదాచుకోవడం, దరిమిలా పరిణామాల గురించి ఈ మాజీ ప్రధాన న్యాయమూర్తి కాస్త న్యాయంగానే మాట్లాడారని అనుకోవచ్చు. 'షేక్ హసీనా పదవి విడిచి వెళ్లక తప్పదు. అది అనివార్యం. అలాగే మహమ్మద్ యూనస్ నాయకత్వంలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం రాజ్యాంగబద్ధం కాదు.' అన్నారాయన. మొత్తానికి ఇస్లాం, సెక్యులరిజం బద్ధశత్రువున్న విషయాన్ని ఎలాంటి శషభిషలు లేకుండా చెప్పి నందుకు సిన్హా గారిని అభినందించి తీరవలసిందే. ఈయనను 2017లో హసీనా ప్రభుత్వమే అవినీతి ఆరోపణల మీద పదవి నుంచి తొలగించింది. 11 ఏళ్ల జైలు శిక్ష కూడా పడింది. ప్రస్తుతం ఆయన అమెరికాలో ప్రవాస జీవితం గడుపుతున్నారు. బాంగ్లాదేశ్ సెక్యులర్ దేశంగా కొనసాగడం అనే అంశం మీద ప్రముఖ పత్రిక టైమ్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన చర్చలో సిన్హా ఈ విషయం చెప్పారు. దేశ అధికారిక మతంగా ఇస్లాంను ప్రకటించుకుని బాంగ్లాదేశ్ సెక్యులర్ దేశంగా మనలేదని ఆయన స్పష్టంగా చెప్పారు. మీరు సెక్యులరిస్ట్ దేశమని చెప్పుకుంటున్నారు. కానీ రాజ్యాంగంలో ఇస్లామ్‌ను అధికారిక మతంగా ప్రకటించుకున్నారు. ఈ రెండూ ఒకచోట కలిసి ఉండవు అన్నారాయన. బాంగ్లాదేశ్‌లోని 48 జిల్లాలలో 278 ప్రదేశాలలో హిందువుల మీద తాజాగా దాడులు జరిగాయని ది బాంగ్లాదేశ్ నేషనల్ హిందూ గ్రాండ్ అలయెన్స్ నివేదించింది. కాబట్టి ఏ ఉదారవాది, ఏ మేధావి, ఏ జర్నలిస్ట్ ఇస్లాంకూ, ప్రజాస్వామ్యానికీ ముడిపెడితే నమ్మవలసిన అవసరం లేదని జస్టిస్ సిన్హా మాటలను బట్టి, అనుభవాన్ని చూసి అర్థం చేసుకోవడం మంచిది. ముస్లిం మతోన్మాదం ప్రజాస్వామ్యాన్ని ఉపయోగించుకుని ప్రజాస్వామ్యాన్ని సమూలంగా నిర్మూలించ దలిచింది. ఇస్లాం, ప్రజాస్వామ్యం కలసి ఉండడం అంటే ఒంటె, వ్యాపారి కథే ఎక్కడైనా.

1947 విభజన చరిత్ర మీద పెద్ద గాయమే చేసింది. వర్తమానం మీద చెరిగిపోకుండా కనిపిస్తున్న ఆ గాయం బాపతు మచ్చ కూడా తనదైన తీవ్రతను చూపిస్తున్నదంటే సత్యదూరం కాబోదు. పాకిస్తాన్ విభజనకు మూల పురుషుడు మహమ్మదలీ జిన్నా ఆదిలోనే తాను సాధించిన ప్రత్యేక దేశానికి మతం కారణం కాదని అర్థం చేసుకోవలసిన పరిస్థితి ఎదురైంది. తూర్పు బెంగాల్ వాసులంతా ఇక పాకిస్తానీ పౌరులుగా ఉర్దూ మాట్లాడాలని ఆదేశించి తీవ్ర భంగపాటుకు గురయ్యాడు. తమకు బెంగాలీ ముఖ్యమని అక్కడి ప్రజలు ముక్తకంఠంతో జిన్నాకు చెప్పారు. ఇప్పటికీ ఆ దేశ జాతీయగీతం రవీంద్రనాథ్



# పై బాంగ్లా గుడ్డి ద్వేషం

టాగూర్‌దేనన్న వాస్తవం తెలుసుకోవాలి. కానీ అవన్నీ గతమేనా? పంజాబ్, సింధ్ ప్రాంతం మీద ఇస్లాం ఉన్మాదపు విషపు గోళ్లు ఎంత తీవ్రంగా చొచ్చుకుపోయాయో, ఒకనాటి తూర్పు బెంగాల్ అనే నేటి బాంగ్లాదేశ్‌లో కూడా, అక్కడి ప్రజల రక్తంలో కూడా అంత తీవ్రంగాను చొచ్చుకుపోయాయని తాజా అల్లర్లు రుజువు చేస్తున్నాయి. గుర్తించవలసిన వాస్తవం కొత్తది. నాటి మతోన్మాదాన్ని నేటి క్రైస్తవ సామ్రాజ్యవాదం శాసిస్తున్నది. దీనికే అనేక పేర్లు, అమెరికా ఆధిపత్యం లేదా డీప్‌స్టేట్ ఏమైనా వాటన్నిటి ఉద్దేశం ఒక్కటే. విశ్వాన్ని కల్లోల పరచడం. వీలైతే క్రైస్తవాన్ని రుద్దడం. అప్పటివరకు క్రైస్తవ సామ్రాజ్యంతో చేతులు కలిపి తుది ఫలితం తమ వశం చేసుకోవచ్చునన్నది ఇస్లాం మతోన్మాదపు ఎత్తుగడ.

ఇంతకీ తూర్పు బెంగాల్ ప్రాంత ఇస్లాం మూలాలు ఎలాంటివి? ఈ ప్రశ్న ఎందుకు అంటే, షేక్ హసీనా భారత్‌కు చేరిన దరిమిలా అక్కడ హిందువుల మీద జరుగుతున్న హత్యాకాండకూ, ఆ గతానికీ బంధం ఉంది. 1947కు ముందు అక్కడ ఇస్లాం విస్తరించిన తీరు, మతహింస చరిత్ర దానిని రుజువు చేస్తాయి.

భారత్‌కి ఇస్లామ్ మొదటిగా తురుష్క దోపిడీ దొంగలు, దురాక్రమణదారుల వల్ల ప్రవేశించినా ఒక ప్రధాన మతంగా ఆవిర్భవించడానికి మన చరిత్రలోని కొన్ని మలుపులు దోహదం చేశాయి. ఇస్లాం ఆది నుంచి తన విస్తరణకు నమ్ముకున్నది కత్తి మొననే. 1206లో బానిస రాజుల పాలన ఢిల్లీ



పరిసరాలలో ఆరంభమైంది. 1236లో టిబెట్ పర్యాటకుడు ధర్మస్వామిన్ హిమాలయ శ్రేణుల నుంచి బెంగాల్‌కు వచ్చాడు. బెంగాల్‌కు చెందినవారే టిబెట్‌లోని తెగలలో బౌద్ధం విస్తరించడానికి దోహదం చేశారు. అప్పుడు టిబెట్ ప్రాంతం రాజకీయ అనిశ్చితి నుంచి బౌద్ధారామాల ద్వారా సుస్థిర పాలనకు వాతావరణం ఏర్పడుతున్న కాలంలో ఈ పరిణామం జరిగింది. అయితే తాము ఎక్కడి నుంచి బౌద్ధం దిగుమతి చేసుకున్నారో, అదే బెంగాల్‌లో పరిస్థితులను చూసి ధర్మస్వామిన్ కంగు తినవలసి వచ్చింది. అది కూడా స్వీయానుభవాలతో. ఆయన ఒకసారి పడవ మీద ఒక నది దాటుతున్నాడు. ఆ పడవలోనే ఇద్దరు తురుష్క సైనికులు ఉన్నారు. సైనికులు క్షణంలో దోపిడీ దొంగలయ్యారు. ఉన్న బంగారమంతా తమ స్వాధీనం చేయమని ఆదేశించారు. అందుకు ధర్మస్వామిన్ నిరాకరించి, ఆ ఇద్దరి గురించి స్థానిక పాలకుడికి ఫిర్యాదు చేస్తానని హెచ్చరించాడు. దీనితో ఆ తురుష్క సైనికులిద్దరూ మొదట ధర్మస్వామిన్ చేతిలోని భిక్షాపాత్రను లాక్కున్నారు. అక్కడే చంపేస్తామని బెదిరించారు. దీనితో సాటి బౌద్ధభిక్షువులు ఆపి, ధర్మస్వామిన్‌కే నచ్చచెప్పారు. ఆ నగలు, డబ్బు ఆ తురుష్కులకు ఇచ్చేసి, ప్రాణాలు దక్కించుకోమని. టిబెట్ ధర్మస్వామిన్‌కు తెలియని వాస్తవం, అప్పటికి బెంగాల్ ప్రాంతంలో తురుష్కుల దోపిడీ సర్వసాధారణం. ఢిల్లీ సుల్తానేట్ తిష్ట వేస్తున్న సమయంలో గంగా పరీవాహక ప్రాంతంలో తురుష్క సైనికులు, యువకులు దోపిడీలను ఉపవృత్తిగా మార్చుకున్నారు. అయితే స్థానిక 'రాజా'లకి తురుష్క సైనికులే దిక్కు. తురుష్క సైనికులే క్రమంగా బౌద్ధారామాలను దోచేసి, నగరాల మీద పట్టు సాధించారు. ఒకరకంగా పాలకుల అవతారం ఎత్తారు.

మన సెక్యులర్ చరిత్రకారులు చచ్చినా ప్రస్తావించని చరిత్రకారుడు రిచర్డ్ ఈటన్ ఈ కీలక విషయం బహిర్గతం చేశారు. ఈటన్ 'ది రైజ్ ఆఫ్ ఇస్లామ్ అండ్ ది బెంగాల్ ఫ్రాంటియర్ 1204–1760' గ్రంథంలో రెండు విషయాలు ఉన్నాయి. దోపిడీదొంగల నుంచి పాలకుల స్థాయికి ఎదిగిన ముస్లిం పాలకులు తమ జీవన విధానం యావత్తు సుదూర బాగ్దాద్, ఇరాన్, కొంతవరకు ఢిల్లీ పాలకుల విధానాలనే, భాషనే అనుసరించారు తప్ప, స్థానిక సంస్కృతిని, భాషను పట్టించుకున్న పాపాన పోలేదు. ఇదే అవకాశంగా గ్రామీణ ప్రాంత జమిందారులు, పాలకులు కొంత బలంగా ఉండేవారు. రెండో అంశం– సూఫీయిజం ప్రవేశం. ఈ పరిణామాలకు వందేళ్ల తరువాత ఇరాన్, మధ్య ఆసియా సూఫీ గురువులు, వారి భారతీయ శిష్యగణం సాయంతో ఆ వర్గాన్ని వృద్ధి చేశారు. సరిహద్దులలోని ప్రజలను మతాంతరీకరణ చేశారు. సంస్కృత గ్రంథాలను అనువదించుకున్నారు. ఇదంతా ఇస్లాం పరిధినీ, ఆరాధననీ దాటని తతంగమే. అవన్నీ ఇస్లాంను సున్నిత మార్గంలో ప్రచారం చేసే చర్యలే. అయినా నగరంలో ఉండి పాలించే ముస్లిం పాలకులకు గ్రామీణ ప్రాంత భూస్వాములు, తాబేదారుల నుంచి నిరంతరం బెడద ఉండేది. సుల్తానేట్ ప్రతినిధులను భూస్వాములు, తాబేదారులు కూలదోసేవారు. ఇలాంటి కూల్చివేతల సమయంలోనే 1400 సంవత్సరంలో ఒక వింత ఘటన చోటు చేసుకుంది. ఒక ముస్లిం సుల్తాన్‌ను (పట్టణ ప్రాంతంలో) కూలదోసిన గ్రామీణ ప్రాంత హిందూ పాలకులు రాజ్యం తమ చేతులలో ఉంచడానికి ఒక రాజీ చేసుకున్నారు. దాని ప్రకారం

తమ వారసుడైన ఒక బాలుడిని మతం మార్చి సింహాసనం ఎక్కించారు. అంటే పుట్టుక చేత హిందూ. పాలకునిగా ముస్లిం. ఇది సూఫీ ఆధ్వర్యంలో జరిగింది. నిజానికి ఇక్కడ పై చేయి ఎవరిది? ఓటమి ఎవరిది అన్నది అర్ధం చేసుకోవడం పెద్ద కష్టం కాదు. అతడు సుల్తాన్ జలాలుద్దీన్ మహమ్మద్ (1418-1433). ఇతడే ఇరాన్, ఢిల్లీ పాలకుల అడుగుజాడలను వీడి దేశీయమైన బాట పట్టాడు. బెంగాల్ సంస్కృతిని గౌరవించాడు. బ్రాహ్మణులను పోషించాడు. దుర్గామాత బొమ్మతో నాణేలు విడుదల చేశాడు. మసీదులను కూడా బెంగాలీ వాస్తు మేరకు నిర్మించాడు. ఇతడే త్రిపుర, ఒడిశా వరకు రాజ్యాన్ని విస్తరించాడు. కాని అంతిమంగా ఇతడిలోను ముస్లిం పాలకుడు కనిపించాడు.

ఇలాంటి నేపథ్యంలో జరిగిన పరిణామం బెంగాల్ మీద మొగలుల ఆధిపత్యం. కానీ బానిస పాలకుల వారసుల కాలంలోనే బెంగాల్ కొత్త వైష్ణవం ప్రారంభమైంది. చైతన్య మహాప్రభు బోధనలు వ్యాప్తి చెందాయి.

సుల్తానేట్‌కు చెందిన వారు మళ్లీ విజృంభించారు. 16వ శతాబ్దానికి తమ ఆధిపత్యానికి హిందువులతో పాటు మరొకవర్గం కూడా పోటీకి తయారైందని భావించవలసి వచ్చింది. వారే ఆంగ్లేయులు. ఆ క్రమంలో ముస్లింలు సూఫీల మీద దుష్ప్రచారం ఆరంభించారు. సూఫీలు ఎన్నో హిందూ ఆలయాలను ధ్వంసం చేయడమే కాకుండా, అవిశ్వాసులను చంపారని కూడా బానిసరాజుల వారసులు దొంగ చరిత్రలు వెలువరించారు. కానీ మొరాకో నుంచి వచ్చిన 14వ శతాబ్దపు పర్యాటకుడు ఇబన్ బతూతా చెప్పిన వివరాలు ప్రకారం సూఫీలు అలాంటి చర్యలకు ఒడిగట్టలేదు.

ఈ విషయాన్ని కూడా రిచర్డ్ ఈటన్ ప్రస్తావించారు. 17వ శతాబ్దంలో మతం మారిన గ్రామీణ ప్రాంత వ్యవసాయదారులు కూడా సూఫీలను ప్రతినాయకులను చేస్తూ కథలు వ్యాపింపచేశారు. కానీ సూఫీలని జిహాదీలనీ, ఘాజీలని నిందిస్తూనే, అడవులను ముస్లిముల ఆవాసాలు మార్చిన మహత్యం వారిదని కీర్తించారు.

1971లో తూర్పు బెంగాల్ బాంగ్లాదేశ్ అయింది. 1988లో తమది ఇస్లామిక్ జీవన విధానం ప్రధానంగా ఉండే దేశమని ప్రకటించుకుంది. ఈ మేరకు రాజ్యాంగ సవరణ జరిగింది. అంటే అంతకాలం మరుగున పడిన మతోన్మాదం, పాకిస్తాన్ వారసత్వం ఒక్కసారిగా తలెత్తాయి. తరువాత బాంగ్లాలోని హేతువాదులు, హిందువులు, ఇతర మైనారిటీలు ముస్లిం మతోన్మాదులకు లక్ష్యంగా మారారు. భారత సైనికులను వెన్నుపోటు పొడిచిన బాంగ్లా సైనికులు మన వారిని దారుణంగా చంపారు.

మైనారిటీ, మెజారిటీ ఈ మాటలు ముస్లింల ఆధ్వర్యంలో జరిగిన దాడులకు సంబంధించి ఇంకా ఉపయోగించవలసిన అవసరం ఉందా? ఈ దాడులన్నీ ఏకపక్షమే. ముస్లిం మతోన్మాదులు చేస్తున్నావే. బాంగ్లాదేశ్‌లో హిందువులు మైనారిటీలు. కాబట్టి మెజారిటీ ముస్లిం మతస్థులు దాడులకు దిగారు. సిక్కులు, క్రైస్తవులు హిందువుల కంటే అల్ప సంఖ్యాకులు కాబట్టి బాంగ్లా ముస్లిం మతోన్మాదులు వీరినీ విడిచిపెట్టలేదు.

భారత్‌లో మెజారిటీలు హిందువులు. కానీ హనుమజ్జయంతి ప్రదర్శనల మీద, శోభాయాత్రల మీద ముస్లింలు ఎందుకు దాడి చేస్తున్నారు? రాజస్థాన్, మహారాష్ట్ర, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లో ఎన్ని చోట్ల ఇటీవల కాలంలో దాడులు జరిగాయి? దీనికి కొసమెరుపు ఆగస్ట్ 17న మహారాష్ట్రలో మళ్లీ మత ఉద్రిక్తతలు చెలరేగాయి. బాంగ్లాదేశ్‌లో హిందువుల మీద జరుగుతున్న దాడులకు నిరసనగా ఒక హిందూ సంఘం ప్రదర్శన నిర్వహిస్తూ ఉంటే వారి మీద ముస్లింలు వచ్చి రాళ్లు రువ్వారు. దీనిని ఏమనాలి? ఇలాంటి వాస్తవాలను భారతదేశంలోని కాంగ్రెస్, కమ్యూనిస్టులు, ఉదారవాదులు, ప్రధానంగా స్త్రీవాదులు అర్ధం చేసుకోవలసిన అవసరం ఉంది. మైనారిటీ ముస్లింలకు మద్దతు ఇవ్వడం, మతోన్మాదులుగా మారిన ముస్లింలను అంటకాగడం ఒకటి కాదు.

– జాగృతి డెస్క్



ప్రపంచం ఏమనుకుంటే ఏమిటి? సున్నీ వక్ఫ్ బోర్డు తన పని తనదే అనుకుంటున్నది. బిహార్ రాజధాని పట్నాకి సమీపంలో ఉన్న గోవిందపూర్ అనే గ్రామం ఉంది. అసలు ఆ గ్రామం మొత్తం వక్ఫ్ ఆస్తి, కాబట్టి ముప్పయ్ రోజులలో ఖాళీ చేసి వెళ్లాలని ఇటీవల నోటీసు బోర్డు నోటీసు ఇచ్చింది. దీని మీద అక్కడి ప్రజానీకం హైకోర్టును ఆశ్రయించింది. మీ ఆధారాలు చూపించమని కోర్టు బోర్డుని ఆదేశించింది. ఏలాంటి ఆధారాలు అది అందించలేదు. పైగా ఒకసారి వక్ఫ్ ఆస్తి అంటే అది ఎప్పటికీ వక్ఫ్ ఆస్తేనని మాత్రం చెప్పింది. కాబట్టి కోర్టు కాస్త ఉపశమనం కల్పించింది. మేమంతా నివాసం ఉంటున్న ఈ భూమి వక్ఫ్ బోర్డుదంటూ తమకు నోటీసు అందిందని, కాబట్టి ముప్పయ్ రోజులలో ఖాళీ చేయాలని అందులో ఉందని కానీ మేం ఇక్కడ యాభయ్ ఏళ్లుగా ఉంటున్నామని గోవిందపూర్ నివాసి రామ్‌లాల్ చెప్పారు. ఆయనే ఈ న్యాయపోరాటంలో ముందున్నారు. ఒకసారి వక్ఫ్ ఆస్తిగా ఉంటే అది ఎప్పటికీవక్ఫ్ ఆస్తిగానే ఉంటుందని బోర్డుచైర్మన్ ఇర్షదుల్లా చెప్పారు. ఆ రాష్ట్ర మంత్రి జామా ఖాన్ పాము చావకుండా, కర్ర విరక్కుండా చెప్పారు. ఈ విషయం మీద దర్యాప్తు జరగాలి. అది వక్ఫ్ బోర్డుది అయితే వక్ఫ్ బోర్డుదే. వారికే అప్పగిస్తాం. లేదంటే కాదని చెబుతాం అన్నారాయన.

---

వక్ఫ్ బోర్డు కన్ను దేగ కన్ను వంటిది. ఏ ఆస్తిమీదైనా దాని కన్ను పడవచ్చు. ఇంకా చెప్పాలంటే భూప్రపంచం మీద ఉన్న ఏ ఆస్తినైనా అది చూడవచ్చు. ఇప్పుడు గోవిందపూర్ పరిణామం మాత్రమే కాదు, గతంలోను చాలా గడుసుగా చాలా కీలకమైన ప్రదేశాలను, ఆస్తులను తమవిగా ప్రకటించింది. అందుకే వక్ఫ్ బోర్డును సంస్కరించవలసిన అవసరం దృష్ట్యా పార్లమెంట్‌లో దాని సవరణకు సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టారు. అయినా దాని ఆగడాలు ఆగడం లేదు. వక్ఫ్ బోర్డుల లావాదేవీలలో మరింత జవాబుదారీతనం, మహిళలకు స్థానం కల్పించడం వంటి అంశాలను చేర్చాలని కేంద్రం భావిస్తున్నది. నిజానికి ఈ సవరణ ముస్లింల నుంచి వచ్చిన అభిప్రాయం మేరకే జరుగుతున్నది.

భగవంతుడి పరం చేసిన ఆస్తినే వక్ఫ్ అంటారు. మసీదుల, దర్గాలు, శ్మశాన వాటికలు, శరణాలయాలు, విద్యాసంస్థల కోసం ఆ ఆస్తులను వినియోగించాలి. ఈ ఆస్తులను ఇస్లాం పట్ల విశ్వాసం కలిగిన వ్యక్తి ఇచ్చిన స్థిరాస్థిగా పరిగణిస్తారు. ముస్లిం చట్టం నిర్దేశించిన మేరకు మత, ధార్మిక కార్యక్రమాలకు వెచ్చిస్తారు.

వక్ఫ్ 1995 చట్టాన్ని అడ్డం పెట్టుకుని వక్ఫ్ కొన్ని ఆస్తులు తనవిగా ప్రకటించుకుంది. అవి చాలా వివాదాస్పదమయ్యాయి. ఆ చట్టాన్ని అడ్డం పెట్టుకునే వక్ఫ్ 2017లో సుప్రీంకోర్టు భవనం నిర్మించిన స్థలం తమదని ప్రకటించుకుంది.

సెప్టెంబర్ 2022లో తమిళనాడు వక్ఫ్ బోర్డ్ తిరుచందురై గ్రామం మొత్తం వక్ఫ్ ఆస్తిగా ప్రకటించింది.ఆ గ్రామంలో మెజారిటీ ప్రజలు హిందువులు.

అయోధ్య రామ జన్మభూమి వివాదాస్పద స్థలం తమదేనని వక్ఫ్ ప్రకటించుకుంది. తరువాత సుప్రీంకోర్టు ఆ స్థలం హిందువులకు చెందుతుందని తీర్పు చెప్పింది.

# భూమ్యాకాశాల మధ్య ఏదైనా..

కృష్ణ జన్మభూమిగా హిందువులు విశ్వసించే మధురలో ఆ క్షేత్రానికి చుట్టుపక్కల భూములన్నీ తమవేనని వక్ఫ్ ప్రకటించుకుంది. కృష్ణ జన్మభూమికి సమీపంలో నిర్మించిన షాహి ఈద్గా మీద కూడా వక్ఫ్ తన హక్కును ప్రకటించుకుంది. ఇక్కడే ఉన్న కేశవదేవుని ఆలయం కూడా వక్ఫ్ పరిధిలోనిదని ప్రకటించుకున్నారు. అది కృష్ణుడి ఆలయం.


వారణాసిలో విశ్వేశ్వరుని మందిరాన్ని ఆనుకునే ఉండే జ్ఞానవాపి మసీదు తమదేనని వక్ఫ్ వాదిస్తున్నది. కానీ అక్కడ హిందూ దేవాలయాన్ని కూల్చి మసీదు కట్టారని హిందువుల వాదన.

మధ్యప్రదేశ్‌లోని ధార్‌లో ఉన్న భోజ్‌శాల తమదేనని వక్ఫ్ వాదన. కానీ అది భోజరాజు కాలంలో నిర్మించిన సరస్వతి అమ్మవారి ఆలయమని చరిత్ర.

గుజరాత్‌లోని రుద్ర మహాలయం వక్ఫ్ ఆస్తి అని వాదిస్తారు. కానీ అది శివాలయమే.

గుజరాత్‌లోని విఖ్యాత సోమనాథ్ దేవాలయం ఆస్తిని కూడా వక్ఫ్ తమదిగానే చెబుతుంది. ఇది ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటి. ఇవన్నీ ఆనందరంగనాథన్ ఒక టీవీ చర్చలో వెల్లడించిన అంశాలు. ఢిల్లీ వక్ఫ్ బోర్డ్‌కు కాంగ్రెస్ కానుక

తిరుచిరాపల్లిలోని 1500 ఏళ్ల నాటి ఒక హిందూ దేవాలయంతో పాటు, హిందువులు ఎక్కువగా నివసించే ఏడు గ్రామాలు తమ ఆస్తేనని ఆ మధ్య తమిళనాడు వక్ఫ్ బోర్డ్ ప్రకటించిన తరువాత మరొక నిర్వాకం కూడా బయటపడింది. దేశ రాజధాని ఢిల్లీలోని 123 ప్రభుత్వ స్థలాలను 2014లో నాటి యూపీఏ–కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ బోర్డుకు 'కానుక'గా కట్టబెట్టింది. 2014 లోక్‌సభ ఎన్నికలు జరగడానికి కొంచెం ముందు ఒక రహస్య నోట్ ద్వారా కానుక అప్పగింతకు సన్నాహాలు చేశారు. మార్చి 5, 2014న ఆ రహస్య నోట్ వెళవలసిన వాళ్లకి వెళ్లింది. దీని మీద అదనపు కార్యదర్శి జేపీ ప్రకాశ్ సంతకం కూడా ఉంది. పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శికి ఉద్దేశించిన ఆ నోట్‌లో, ల్యాండ్ అండ్ డెవలప్‌మెంట్ కార్యాలయం, డీడీఏ అధీనంలో ఉన్న ఆ 123 స్థలాల ఆధిపత్యం ఢిల్లీ వక్ఫ్ బోర్డుకు దఖలు పరచాలని ఉంది. ఒక్క ఫోన్ కాల్‌తోనే ఇదంతా సజావుగా సాగిపోయింది. కేంద్ర మంత్రిమండలి ఆమోదంతోనే ఇది జరిగింది కూడా. వక్ఫ్ బోర్డుకు సమర్పించిన ఆ స్థలాలన్నీ సరిహద్దులలోనో, నిర్జన ప్రదేశాలలోనో లేవు. కన్నాట్ ప్లేస్, అశోకా రోడ్, మధురా రోడ్‌లతో పాటు వీవీఐపీ నివాసాలు ఉన్న ప్రాంతాలలో ఉన్నాయి.




అంతకు ముందు వక్ఫ్ బోర్డ్ ఒక సప్లిమెంటరీ నోట్ కేంద్ర ప్రభుత్వానికి పంపింది. ఫిబ్రవరి 27,2014లో పంపించిన ఆ నోట్‌లో ఆ 123 స్థలాల మీద తమకు అధికారం కావాలని కోరింది. బోర్డు కోరిన వారానికి ఆ స్థలాల మీద దానికి అధికారం అప్పగించే విధంగా నాటి కేంద్ర మంత్రిమండలి ఆ రహస్య నోట్ విడుదల చేసింది.


అయితే 2014 మే నెలలో జరిగిన సాధారణ ఎన్నికలలో ఎన్‌డీఏ–బీజేపీ ప్రభుత్వం రావడంతో ఈ కానుకల కథ అడ్డం తిరిగింది. ఫిబ్రవరి, 2015లోనే ఈ నాటకం మీద దర్యాప్తు జరిపిస్తామని ప్రకటించింది. యూపీఏ ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా విశ్వహిందూ పరిషత్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన తరువాత మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే భూసేకరణ చట్టంలోని 48వ సెక్షన్ ప్రకారం కానుకల పేరుతో ధారాదత్తం చేసిన ఈ స్థలాలను స్వాధీనం చేయరాదని హిందూ సంఘాలు కూడా వాదన లేవదీశాయి.

యూపీఏ ప్రభుత్వం అధికారం ఇచ్చింది కాబట్టి ఆ స్థలాలను అభివృద్ధి చేసుకునే అధికారం వక్ఫ్‌బోర్డుకు వచ్చింది. దీనితో ఈ స్థలాలలో మసీదులు, దర్గాలు, శ్మశానవాటికలు నిర్మిస్తామని నోడల్ అధికారి ఆలం ఫారూకీ ప్రకటించారు కూడా. ప్రభుత్వం తీసుకున్న కానుకల నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటే ముస్లింల అభివృద్ధి కుంటుపడుతుందని బెదిరించారు. వక్ఫ్ ఆస్తుల మీద వచ్చిన డబ్బును ముస్లింల అభ్యున్నతికే ఖర్చు చేస్తామని చెప్పారు. పైగా 123 స్థలాలలో అతి కొద్దిగా మాత్రమే ఖాళీగా ఉన్నాయనీ, మిగిలినవన్నీ ఆక్రమణలలోనే ఉన్నాయని, ఆక్రమణలు తొలగించే అధికారం ఇప్పుడు తమదని కూడా ఫారూకీ చెప్పారు.

చివరికి బీజేపీ ప్రభుత్వం కానుకల వ్యవహారం మీద ఢిల్లీ న్యాయశాఖ ఉన్నతాధికారి జేఆర్ ఆర్యన్ నాయకత్వంలో దర్యాప్తు సంఘాన్ని నియమించింది. మే, 2016లో నియమించిన ఈ సంఘం ఆరు మాసాలకే నివేదిక ఇవ్వాలని గడువు విధించారు. కానీ ఈ ఆస్తులు వక్ఫ్ బోర్డుకు చెందుతాయా? లేదా? అనే కీలక అంశాన్ని నిర్ధారించడంలో ఆర్యన్ బృందం విఫలమైందని విమర్శ వచ్చింది. మరొక ఆరు మాసాలు ఇచ్చాక కూడా ఆ బృందాన్ని లక్ష్యాన్ని సాధించలేకపోయింది. దీని పరిష్కార బాధ్యత నాటి వక్ఫ్‌బోర్డు కమిషన్‌కు అప్పగించారు. ఇతడు ఆప్ ప్రభుత్వం నియమించిన వ్యక్తి. దీనితో కథ మళ్లీ అడ్డం తిరిగింది.

2005లో తాజ్‌మహల్ తమదేనని వక్ఫ్ బోర్డ్ ప్రకటించింది. అందుకు సుప్రీంకోర్టు ఇది ఎప్పుడు దఖలు పడిందని ప్రశ్నించింది. అంతేకాదు, షాజహాన్ మీకు ఎప్పుడు దఖలు పరిచాడో చెప్పే పత్రం చూపాలని ఆదేశించింది. అంతా మౌనం దాల్చారని విష్ణు జైన్ ఇదే చర్చలో అన్నారు. వక్ఫ్ ఆస్తులకు ఎన్ని కోణాలో కదా!

– జాగృతి డెస్క్



# బ్యారేజ్‌ని బెంబేలెత్తించి



**బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో విశాఖ నుంచి ఉమ్మడి గుంటూరు జిల్లా వరకు కుంభవృష్టి పడింది. కానీ ఉమ్మడి కృష్ణా, ఉమ్మడి గుంటూరు జిల్లాలు అతలాకుతలమైనాయి. ఆగస్టు 29న చినుకులతో మొదలైన వర్షం ఆగస్టు 30, ఆగస్టు 31 సాయంత్రం వరకు ముంచెత్తింది. విజయవాడ, గుంటూరు నగరాలు జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి.**

భారీ వర్షాల నేపథ్యంలో కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చింది. ప్రకాశం బ్యారేజీకి గంటగంటకు వరద పోటెత్తడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. బ్యారేజీకి ఎగువ నుంచి 11,25,876 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా వచ్చిన నీరు వచ్చినట్టు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఇన్‌ఫ్లో మరింత పెరగొచ్చని, 12 లక్షల క్యూసెక్కుల వరకు వరద రావొచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. దీనికి తోడు సామాజిక మాధ్యమాలలో బ్యారేజీ గురించి వార్తలు ప్రజానీకాన్ని కంగారు పెడుతున్నాయి. ముఖ్యంగా సాగర్, పులిచింతల నుంచి విడుదల చేస్తున్న నీటితోపాటు కృష్ణా జిల్లాలోని మున్నేరు, బుడమేరు నుంచి 3.27 లక్షల క్యూసెక్కుల నీరు అదనంగా ప్రకాశం బ్యారేజీకి వచ్చి చేరుతోంది. దీంతో బ్యారేజీ 70 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పులిచింతలకు ఎగువ నుంచి 6.36 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా మొత్తం 24 గేట్లు ఎత్తి 6.02 లక్షల క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. పులిచింతల నుంచి వచ్చే 6.02 లక్షల క్యూసెక్కుల నీటితోపాటు ప్రకాశం బ్యారేజీ ఎగువన వాగుల ద్వారా, క్యాచ్మెంట్ ఏరియాలో కురిసిన అతిభారీ వర్షం వల్ల మరో 3.27 లక్షల క్యూసెక్కుల నీరు రావడంతో ప్రకాశం బ్యారేజీకి ఆదివారం 10.56 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చింది. దీంతో ప్రకాశం బ్యారేజీ పరిసర ప్రాంతాలన్ని ముంపునకు గురవుతున్నాయి. సోమవారం నాటికి ప్రకాశం బ్యారేజీకి 11 లక్షల క్యూసెక్కులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు ఎగువ నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 5.30 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా 5 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో నాగార్జున సాగర్ జలాశయానికి వరద పోటెత్తింది. సాగర్‌కు 4.83 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్టు ఆనకట్టకు ఉన్న 26 గేట్ల ద్వారా 5.16 లక్షల క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు.

**ప్రకాశం బ్యారేజీకి ఢీకొన్న ఫిషింగ్ బోట్లు**

వరద ప్రవాహం ధాటికి భారీ ఫిషింగ్ బోట్లు కొట్టుకుని వచ్చి ప్రకాశం బ్యారేజీని ఢీకొన్నాయి. మూడు నుంచి నాలుగు బోట్లు బ్యారేజీ గేట్లను బలంగా ఢీ కొట్టి అక్కడే ఆగిపోయాయి. అవి ఢీ కొట్టిన తాకిడికి గేట్లు చైన్లు, గోడలు దెబ్బతినడం అధికారులకు ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే గత నెలలో తుంగభద్ర డ్యాం గేటు కొట్టుకొని పోవడంతో సుమారు 75 టిఎంసీల నీరు సముద్రంలో కలసి పోయి వృథా అయిపోయింది. దాని వల్ల ప్రాణనష్టం అంతగా జరగలేదు. కాని ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకాశం బ్యారేజీకి నష్టం జరిగితే దిగువన ఉన్న లంక గ్రామాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

విజయవాడ – గుంటూరు మధ్య 30 సెం.మీ వర్షపాతం నమోదుకాగా, విజయవాడలో 18 సెం.మీ, గుంటూరు తూర్పు మండలంలో 25 సెం.మీల వర్షపాతం నమోదైంది. ఇటీవల సంవత్సరాల్లో ఇదే అత్యధిక వర్షం. కృష్ణానదికి ఎగువ నుంచి భారీగా వరద నీరు చేయడంతో అన్ని గేట్లు తెరిచారు. సుమారు 11 లక్షల క్యూసెక్కుల నీరు సోమవారం నుంచి ప్రవహిస్తూనే ఉంది. వర్షం కాస్త తెరిపిచ్చిందనేంతలోనే మరో ఉపద్రవం బుడమేరు రూపంలో విజయవాడ, పరిసర ప్రాంతాలను చుట్టుముట్టింది.

కృష్ణా పరీవాహక ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు హోరెత్తిన చిన్నా పెద్ద వాగులను కలుపుకొని బుడమేరు పూనకమొచ్చినట్లుగా విరుచుకుపడింది. అప్పటికే కృష్ణమ్మ భారీగా ప్రవహిస్తుండటంతో.. బుడమేరు చానల్ నుంచి నదిలోకి నీరు కలిసే అవకాశం లేకపోయింది. పైగా... కృష్ణా నది నీరు కూడా ఎగదన్నింది. దీనికి తోడు.. విజయవాడలో ఆక్రమణలతో జల ప్రవాహానికి తగిన దారిలేకుండా పోయింది. 15 వేల క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యం ఉన్న బుడమేరుకు మూడు, నాలుగు రెట్లు అధికంగా నీరు చేయడంతో కట్టలు తెంచుకున్నట్లుగా చెలరేగి పోయింది. విజయవాడ నగర పరిధిలో సుమారు పది కిలోమీటర్లకుపైగా విస్తరించి ఉన్న బుడమేరు పరీవాహక ప్రాంతాన్ని వరద ముంచెత్తడంతో కొన్ని ప్రాంతాల్లోకి ఐదారు అడుగుల ఎత్తు వరకూ వరద నీరు చేరింది. లోతట్టు ప్రాంతాల్లో పది అడుగుల ఎత్తువరకూ నీరు నిల్చిపోయింది. బుడమేరు ఈ స్థాయిలో దండెత్తడం మాత్రం ఇటీవలి కాలంలో ఇదే మొదటిసారి. ఉదయం నుంచి రాత్రి వరకు మంచి నీరు, ఆహారం లేక జనం తల్లడిల్లిపోయారు. వరద ఉధృతికి సింగ్‌నగర్‌లోని విద్యుత్ కార్యాలయం, సబ్ స్టేషన్ కూడా మునిగి పోవడంతో అంకారం నెలకొంది. ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది నిరాశ్రయులను పడవల్లో ఎక్కించుకుని పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. వర్షాల కారణంగా ఎన్‌టిటిపిఎస్‌లో ఐదు యూనిట్లలో విద్యుదుత్పత్తికి అంతరాయం కలిగింది.

**బుడమేరుకు భారీ వరద**

ఈ భారీ వర్షాలతో బుడమేరుకు భారీ వరద రావడంతో ఎన్‌టిఆర్ జిల్లా జి.కొండూరు మండలం వెలగలేరు రెగ్యులేటర్ వద్ద అధికారులు ఒక్కసారిగా గేట్లు ఎత్తివేశారు. బుడమేరు వరద నీరు ఫెర్రీ వద్ద కృష్ణా నదిలోకి వెళ్లే విధంగా పదిహేనేళ్ల క్రితమే మళ్లించారు. అయితే, ప్రస్తుతం కృష్ణానది తీవ్ర ఉగ్రరూపం దాల్చి పోటెత్తి ప్రవహిస్తుండడంతో ఫెర్రీ వద్ద నీరు వెనక్కి ఎగదన్నుతోంది. దీనికితోడు తెలంగాణ నుండి వచ్చే వాగుల నీరు కలవడంతో జి.కొండూరు మండలం వెలగలేరు వద్ద బుడమేరు గేట్లను అధికారులు ఎత్తివేశారు. దీంతో, వెలగలేరు, హెచ్ ముత్యాలంపాడు, కవులూరు–కొండపల్లి మధ్య సుమారు ఏడు చోట్ల గండ్లు పడ్డాయి. పలు చెరువుల కట్టలు తెగిపోయాయి. దీనిపై ప్రజలకు ఎటువంటి ముందస్తు సమాచారమూ ఇవ్వకపోవడం, బుడమేరు పరీవాహక ప్రాంతం ఆక్రమణలకు గురికావడంతో అనేక గ్రామాలతోపాటు విజయవాడ నగరం కూడా జలదిగ్బంధంలో చిక్కుకుపోయింది. వర్షం





# న కృష్ణమ్మ



నీటితోపాటు ఓవైపు ఎన్‌టిటిపిఎస్ కూలింగ్ కెనాల్, బూడిద చెరువు, మరోవైపు బుడమేరు పోటెత్తడంతో ఇబ్రహీంపట్నం, కొండపల్లి గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. కవులూరు, ఈలప్రోలు, రాయనపాడు, పైడూరుపాడు, గొల్లపూడి తదితర గ్రామాల్లో పంటలు నీట మునిగాయి. బాపట్ల జిల్లా పెసర్లంక అరవింద్ వారధి వద్ద కృష్ణా నదికి గండిపడింది. పోతర్లంక, కొల్లూరు, ఇతర లంక గ్రామాలకు చెందిన రహదారులు నీట మునిగి పోవడంతో రాకపోకలు స్తంభించాయి. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలోని మహానాడు లోకి వరద నీరు ప్రవేశించింది. గుంటూరు, పల్నాడు జిల్లాలోని పలు లంక గ్రామాలు నీట మునిగాయి. అమరావతి మండలంలో వైకుంఠపురం, అమరావతి, గిడుగు, పొందుగల, మునుగోడు, ధరణికోట, అచ్చంపేట మండల పరిధిలోని కొనూరు, కస్తాల, చామ్రు, తుళ్లూరు, కొల్లిపర, తాళ్లాయపాలెం, ఉద్దండరాయునిపాలెం, రాయపూడి గ్రామాల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించారు.

**ఆస్తి, ప్రాణనష్టం**

వరద ప్రభావంతో ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలోని వివిధ మండలాల పరిధిలో 50 గ్రామాలు ముంపు బారినపడ్డాయి. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో భారీగా ఆస్తినష్టంతో పాటు ప్రాణనష్టం సంభవించింది. దుర్గగుడి, కొండపల్లి ఘాట్ రోడ్లలో కొండచరియలు విరిగిపడ్డాయి. మొగల్రాజపురం సున్నపుబట్టీల సెంటర్‌లో కొండచరియలు పడి ఐదుగురు, గుంటూరు జిల్లా మంగళగిరిలో ఒకరు మరణించారు. గుంటూరు జిల్లా పెదకాకాని మండలంలో మురుగుకాల్వలోకి కారు కొట్టుకుపోయి ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఎన్‌టిఆర్ జిల్లా చందర్లపాడులో వాగులో కొట్టుకపోయి మరొకరు మరణించారు. విజయవాడ సింగ్‌నగర్ ప్రాంతాన్ని బుడమేరు ముంచెత్తింది. ఆ ప్రాంతానికి కొట్టువచ్చిన ఓ మహిళ మృతదేహం కారుపై ఇరుక్కుపోయింది. విజయవాడ రూరల్ మండలం పైడూరుపాడులో ఓ యువకుడు, ఇబ్రహీపట్నం మండలం జూపూడిలో విద్యుత్ లైన్‌మ్యాన్ వరద నీటిలో గల్లంతయ్యాడు. సుమారు ఎనిమిది డివిజన్లలోని 30 వేల కుటుంబాలకు చెందిన లక్ష మందికిపైగా ప్రజలు వరదలో నీటిలో చిక్కుకుపోయారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కాజా గ్రామం వద్ద హైవేవైపు వాహన దారులు ఎవ్వరూ రావద్దని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. విజయవాడలో దుర్గాఘాట్, ఫ్లై ఓవర్లను మూసివేశారు.


**జిల్లాల్లో వరద ప్రభావం**

వాయుగుండం ప్రభావంతో ఉమ్మడి కర్నూలు, ఏలూరు, విశాఖలో కుండపోత వర్షం కురిసింది. పలు వాగులకు గండ్లు పడ్డాయి. లోతట్టు ప్రాంత ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 39.7 అడుగులకు చేరింది. చింతూరు వద్ద శబరి నీటిమట్టం 37.49 అడుగులకు చేరింది. కర్నూలు, నంద్యాల జిల్లాల వ్యాప్తంగా ఎడతెరపిలేని వర్షం కురిసింది. కర్నూలు ప్రధాన రహదారులపై వర్షపు నీరు ఏరులై ప్రవహించింది. శ్రీశైలం ఘాట్ రోడ్డులో కొండచరియలు విరిగి పడుతుండటంతో హైదరాబాద్ నుంచి వాహనాల రాకపోకలను నిలిపివేశారు. చాగలమర్రి మండలంలో వక్కిలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఏలూరు జిల్లాలో వరద బీభత్సం సృష్టించింది. నూజివీడు పెద్ద చెరువుకు గండి పడడంతో నూజివీడు పరిసర ప్రాంతాలు వరద తాకిడికి గురయ్యాయి. వరద నీటిలో చిక్కుకున్న పలువురిని ఎన్డిఆర్ఎఫ్ బృందాలు రక్షించాయి. రామిలేరు వరద తాకిడికి పెదపాడు మండలం అప్పన్నవీడు గ్రామంతోపాటు పలు ప్రాంతాలు నీట మునిగాయి.


అల్లూరి జిల్లాలోని రంపచోడవరం ఏజెన్సీలో వాగులు, గెడ్డలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. చింతూరు మండలంలో జాతీయ రహదారిపైకి నీరు చేరడంతో ఆంధ్రా, ఒడిశా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. విఆర్. పురంలో కాజ్ వే పై నుంచి నీరు ప్రవహించడంతో 40 గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. విలీన మండలాల్లో శబరి, గోదావరి నదుల్లో ప్రవాహ ఉధృతి పెరిగింది. డుంబ్రిగుడ మండలంలోని పలు గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగాయి. శనివారం ఉదయం నుంచీ ఆదివారం (ఆగస్టు 31 నుంచి మరునాడు) ఉదయం వరకూ 83.7 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. ఇక... మున్నేరు వాగు పొంగడంతో విజయవాడ – హైదరాబాద్ మధ్య రాకపోకలు ఆగిపోయాయి.

**వరద నివారణ చర్యలు**

విజయవాడలో బుడమేరు సృష్టించిన విలయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇతర మంత్రివర్గ సహచరులు తక్షణం స్పందించారు. అధికారులకు, మంత్రులకు బాధ్యతలు అప్పజెప్పారు. వరద ప్రాంతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు బోటులో పర్యటించి పరిస్థితులు సమీక్షించారు. బాధితులతో మాట్లాడారు. ప్రజలకు పాలు, ఆహారం, తాగునీరు, కొవ్వొత్తులు, టార్చ్‌లు అన్నీ వెంటనే అందించాలని అధికారులను ఆదేశించారు. ఖర్చుకు వెనుకాడవద్దని స్పష్టం చేశారు. అన్ని జిల్లాల నుంచి వాహనాలు, పడవలు తెప్పించారు. అక్షయ పాత్ర నుంచి, ఇతర ఏజెన్సీల నుంచి సరఫరా చేయగలిగిన ఆహారం తెప్పించారు. అధికారులు, మంత్రులకు ఎవరి బాధ్యతలు వారికి అప్పగించి, వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని, బాధితులందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. మంత్రులు కొల్లు రవీంద్ర, అనిత, నారాయణ, ఇతర ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. ట్రాక్టర్‌పై వరద ప్రభావిత ప్రాంతాల్లో తిరిగి, బాధితులను పరామర్శించి వారికి భరోసానిచ్చారు. ముఖ్యమంత్రి విజయవాడ కలెక్టరేట్‌లోనే ఉండి, ఎప్పటికప్పుడు సమీక్షించారు.



**తురగా నాగభూషణం**
సీనియర్ జర్నలిస్ట్




39

# శత్రు మిత్ర మార్గదర్శకులు

శరభంగ మహాముని ఆశ్రమంవైపు నడుస్తున్న సీతారామలక్ష్మణులు ఒక విచిత్ర సన్నివేశం చూసారు. ఆకాశములో రథము మీదనుంచి ఒక దివ్య పురుషుడు దిగి, శరభంగ మహాముని ఆశ్రమంలోనికి వెళ్లాడు. ఆయనకు దివ్యాంగనలు వింజామరలు వీస్తున్నారు. శ్వేతచ్ఛత్రము పట్టి ఉన్నారు. రాముడు ఆ వచ్చిన వ్యక్తి దేవేంద్రుడని ఊహిస్తాడు. తన ఊహ నిజం అవునో కాదో తెలుసుకోవటానికి రాముడొక్కడూ ఆ మహర్షి ఆశ్రమంవైపు అడుగులు వేస్తాడు.

ఆ దివ్యపురుషుడు ఇంద్రుడే! శరభంగ మహామునితో "స్వామీ రాముడు వస్తూ ఉన్నాడు. ఇప్పుడు నేను ఆయనను కలుసుకొనకూడదు. మానవ మాత్రులెవరూ చేయలేని అసాధ్యకార్యం (రావణ సంహారం) అతడు చేయవలసి ఉంది. అప్పుడు నేను ఆ పురుషోత్తముణ్ణి కలుసుకుంటాను" అని చెప్పి, వడివడిగా వచ్చినదారినే, దివ్యరథం మీద వెళ్లిపోయాడు. ఇదీ రాముడు చూచాడు. వెంటనే, సీతాలక్ష్మణులను వెంట బెట్టుకుని శరభంగ మహాముని ఆశ్రమంలోనికి వెళ్లాడు.

ఇంద్రుడు, రామ వనవాసం ప్రారంభ దశలో రాముని కలుసుకోదలచలేదు. శ్రీరాముడు ఇంకా రాక్షస సంహారం తీవ్రంగా చేయలేదు. రాక్షస సంహారానికి కావలసిన ఇంకా కొన్ని హంగులు (అక్షయ తూణీరాలు, వైష్ణవ ధనసు, మరింత శక్తిమంతమైన అస్త్రాలు) ఒనగూడలేదు. ఈ తరుణంలో రాముడు మానవాతీతుడుగాగాక, మానవోత్తమునిగానే ఉన్నాడు. ఇప్పుడు తాను రామునికి ప్రత్యక్షంగా కనిపించి, మైత్రి చేసుకోవటం ప్రమాదకరం. రామునిలో తాను దివ్యపురుషులు కొలిచే మానవతీతుడనే భావం... "అహం" రాకూడదు. వినయంతో వన్యా శ్రమాలలో జీవించి, వారికి రాక్షస మృగ బాధలు తొలగించి, వారి ఆశీస్సులనే అమోఘ బలమూ, సంపదా, సాధించుకొని, తర్వాత రావణ సంహారానికి ఒక్కో మెట్టుగా రంగం సిద్ధం చేసుకోవాలి. ఇంతటి బృహత్తర ప్రణాళిక ముందు ఉండగా "ఇంద్రుడంతటివాడు నన్ను శ్లాఘించాడు. నాకు తోడున్నాడు" అనే భావనకు రామునిలో ఆస్కారం ఉండకూడదు.

అంచేత ఇక్కడ అదృశ్యుడైన ఇంద్రుడు – రామ రావణ యుద్ధఘట్టంలో, రావణుడు రథంమీదా, రాముడు నేలమీదా నిలబడి యుద్ధం చేస్తున్న తరుణంలో, సమాన స్థాయిలో పోరాడటంలోనే ఔచిత్యం ఉందనే ఆలోచనతోనే రావణ సంహారం జరిగి తీరవలసిన అవసరమూ, కాలమూ ఆసన్నం కావటంతోనూ, తన దివ్యరథాన్ని రథసారథి అయిన మాతలిని, శ్రీరాముని వద్దకు పంపి, ఆ రథం అధిరోహించి రావణాసురుని సంహరించవలసిందిగా మాతలి చేత చెప్పించి, శ్రీరాముని రథారూఢునిగా చేసి, రావణ సంహారానికి అదీ ఒక ఉపకరణంగా మారుస్తాడు.

శరభంగ మహర్షి, సీతారామలక్ష్మణులను ఉచిత రీతిన సత్కరించాడు. అంతక్రితం వచ్చిన దివ్య పురుషుడు దేవేంద్రుడననీ, తనను బ్రహ్మలోకము తీసుకుపోవటానికి ఇంద్రుడిక్కడికి వచ్చాడనీ, శ్రీరాముడు వస్తున్న విషయం తెలుసుకుని, శ్రీరాముని కనులారా చూచి, తర్వాత బ్రహ్మలోకము పోవచ్చునని తాను ఆగాననీ, శరభంగ మహాముని రామునికి తెలియ జేసాడు. అంతేగాక, తాను తపస్సుతో సాధించిన స్వర్గలోక, బ్రహ్మలోక భోగ భూములను శ్రీరామునికి ధారాదత్తం చేస్తాననీ చెబుతాడు.

ఈ చిన్న సంఘటనలో 'శరభంగ మహాముని దానం చేస్తానన్న భోగాలకు, శ్రీరాముడు ప్రలోభ పడతాడో లేదోనని ఒరువు వేసి చూశాడా మహాముని. శ్రీరాముడు మృదువుగా తిరస్కరించి, "మీరు మాకు వాసయోగ్యమైన ప్రదేశాన్ని శలవివ్వండి, ఈ మహారణ్యంలో. అంతే చాలు!" అన్నాడు వినమ్రంగా. ఒకరు జీవితకాలం శరీరాన్ని కాష్ఠ సదృశంగా మార్చి, ఆస్తిగత జపంతో,తపస్సుతో, సర్వలోకాలూ జయించి, ఆ ఆర్జిత పుణ్యభోగాలన్నింటినీ తృణ ప్రాయంగా శ్రీరాముని పాదాల ముందు సమర్పిస్తానని నిర్ద్వంద్వంగా చెప్పిన (శరభంగ మహాముని) పాత్ర!

**– పవని నిర్మల ప్రభావతి, జాగృతి 3.02.1986**

ఆధ్యాత్మికం





# నేతవస్త్రాల సృష్టికర్త దేవలుడు

దేవలుడు దేవుడనే మనువు ముని మనవడు.అష్టావసువులలోఒకరైన ప్రత్యూషుడి కుమారుడు.(దేవుడి కుమారుడు ప్రజాపతి. ఆయన తనయుడు ప్రత్యూషుడు ఆయన పుత్రులు దేవలుడు, విభువు). సత్యవ్రతులలో మొదటివాడుగా, బ్రహ్మనిష్ఠ కలవాడుగా పేరున్నవాడు. కఠోర తపస్సులో ఉన్న ఆయనను రంభ వరించగా తిరస్కరించి ఆమె శాపాన బారిన పడ్డాడు. అయినా ధర్మమార్గం వీడలేదు. ఆయన నల్లగా ఉండడం వల్ల 'అసితుడు' అనీ వ్యవహరిం చేవారు. దేవాంగుడు అనే పేరు కూడా ఉంది. వ్యాస భగవానుడి ప్రముఖ శిష్యులలో ఒకరు. ఆ మహర్షి విరచిత

39

# ఒక ద్వారక




భాగవతంలో శ్రీకృష్ణుడు, విశ్వకర్మ చేత నిర్మింపజేసిన "ద్వారకానగరం" విష్ణుభక్తులకు వైకుంఠధామం. ద్వారకానాథుడు, ద్వారక అనే పేర్లు గల పురుషులు, స్త్రీలు ఎందరో ఉన్నారు ఉత్తర హిందూస్థానంలో. షిర్డీశాయిబాబా తాను ఉన్న చిన్న మందిరానికి "ద్వారకామయి" అని పేరు పెట్టి, ఆ మందిరాన్ని, ఆ పేరునూ శాశ్వతం చేశారు. దేశంలో ఎక్కడెక్కడ షిర్డీసాయిబాబా మందిరాలు వెలిశాయో వాటన్నింటికీ ఇంచుమించు "ద్వారకామయి" అనే పేర్లే ఉన్నాయి. సముద్ర మధ్యలో ఉన్న ఆ నగరం చుట్టూ జలవలయంతో అబేధ్యమూ అజేయమూ అయ్యింది. నైసర్గికంగా, ఇక వాతావరణ రీత్యా. పరిశీలిస్తే సముద్ర జల మధ్యంలో ఉన్న ఆ నగరం చుట్టూరా పర్వతాలు, ఆరణ్యాలు, నదులు, ఉపనదులు, ఏరులు ఫలపుష్ప, వనఔషధమూలికా వృక్షాలతో ఆరోగ్యప్రదము, ఆహ్లాదకరమూ అయ్యింది. ఆర్థిక వనరు గమనిస్తే రత్నగర్భ అయిన సముద్రంలోలేని, దొరకని ఆహారం (చేపలు వగయిరా) గానీ, రత్నాలు, ముత్యాలు, పగడాలు, మణులు, మాణిక్యాలు, స్ఫటికాలు (నేటి మేటి డైమండ్స్ మొదలు క్రిస్టల్స్ వరకూ) బంగారం, వెండి వగయిరా సర్వసంపదల వస్తువులు కొల్లలుగా సమకూరినదా నగరం. అది నిర్మించినది విశ్వకర్మ పీఠానికి వారసుడయిన ఈనాటి ఇంజనీరింగ్ చదువుకు కోట్లరెట్లు విజ్ఞాన నిధి అయిన విశ్వకర్మ! లంకానగరంలానే ఇదీ ఆనాటి ఇంజనీరింగ్ ఫీట్‌కు ఓ చక్కని ఉదాహరణ. ఇక అక్కడికి చేరాలంటే యోగులకు గగన గమనం ఓ రహస్య ప్రదేశం నుంచి భూభాగయానం, జలయానం, ముఖ్యమైన విమాన యానం. ఆనాడు చిత్రకేతుడనే గంధర్వ రాజు పార్వతీదేవి శాపంతో వృతాసురునిగా జన్మించిన విష్ణుభక్తుడు. వివిధ లోకాలు మనో ఇచ్ఛా గమనంతో ప్రయాణించగల విమానం. కర్దమమహర్షి తన భార్య అయిన దేవ హూతి సంతోషం కోసం నిర్మించిన "సేభరి" అనే మహాద్భుత విమానం, సాళ్వుడు అనేవాడు శ్రీకృష్ణుని నిర్జించటానికి ఈశ్వరుని తపస్సుతో మెప్పించి పొందాడు. "సేభకం" అనే విమానం శ్రీకృష్ణుడు స్వయంగా పయనించే విమానం. అలాటివెన్నో విమానాలు ఉన్నాయి, రావణుని (కుబేరుని బాధించి లాక్కున్న) పుష్పక విమానం లాంటి విమానాలు కోకొల్లాలుగా ఉన్నాయి ఆనాడు. మనో ఇచ్ఛాగమనం యోగ దృష్టితోనూ, (ఈనాటి ఎలక్ట్రానిక్ సిస్టమ్‌లానే) సాధారణ వైజ్ఞానిక సాంకేతిక నిపుణత్వంతోను నడిచే విమానాలున్నాయి. వాటి నుంచే ఈనాటి ఎన్నో హెలికాప్టర్లు, బుల్లి విమానాలు రూపుదిద్దుకున్నాయి.

ఇక శ్రీమన్నారాయణుడు సాక్షాత్తు భగవంతుడే తన కోసం ఏర్పరచుకున్న ఆవాసం సకల కళలతో సర్వసౌందర్యాలతో శోభిల్లుతుంది. శోభించి తీరాలి మరి! తనవారినందరికీ నాయకుడై, తన భక్తులను తనను నమ్మినవారిని రక్షించ టానికి నిర్మింపజేసిన ద్వారకానగర వర్ణన పోతన మహాకవి మహాద్భుత అక్షర శిల్పాలలో భాగవతంలో అద్భుతంగా వర్ణించ బడింది!

ఎందరో కవులకు, రచయితలకు, రచయిత్రులకు కవితాభిక్ష పెట్టిన మహాద్భుత అక్షర శిల్పాల మచ్చుతునకలు అవి. మహాకవి కాళిదాసు కవిత్వంతో కొంత స్ఫూర్తి పొందిన పోతన మహాకవి అక్షర శిల్పాలవి!

అయితే ద్వారకానగరం భూమి మీద వెలసిన వైకుంఠం! అంత క్రితం శ్రీకృష్ణుడున్న మధురానగరం అంటే శ్రీకృష్ణుడు పొత్తిళ్ళ నుంచి పెరిగిన నంద గోకులం వ్రజభూమి, బృందావనం, యమునాతీగల, సర్వం ఆ ప్రకృతి సౌందర్యం, ఆ ప్రజల సౌశీల్య పరిమళ భరిదాత, గజేంద్రమోక్షం కథలో వర్ణింపబడిన "త్రికూటపర్వతం" దాని పరిసర ప్రకృతి సౌందర్యం వైకుంఠంగా పేరు పొందిన (వికుంశ" పుత్రుడు వైకుంపడు, వైకుంపడున్న ప్రదేశం "వైకుంఠలోకం) అదే మహత్మ్యం కలిగినవి.

ఇక రామాయణంలోని శ్రీరామ జన్మభూమి అయిన అయోధ్యను, దాని పరిసర ప్రాంతాలను ఆ చుట్టుప్రక్కల ప్రకృతి రమణీయతను సరయూ నది సౌందర్యాన్ని ఇలాగే వర్ణించాడు ఆదికవి వాల్మీకి. ఏ యుగంలో అయినా భగవంతుడు కాలుమోపిన ప్రదేశం వైకుంఠం దివ్యక్షేత్రం.

ఈశ్వర భక్తులకు హిమాలయ పర్వతాలు, కైలాసపర్వతం దివ్యధామాలు!

– పవని నిర్మలాప్రభావతి, జాగృతి 20.01.1989

మహాభారతాన్ని పితృలోకంలో వ్యాప్తి చేశాడు. గురువుకు తగిన శిష్యుడిగా మన్ననలు అందుకున్నాడు.

గజేంద్రమోక్ష కథకు కారకుడు, ఒకసారి దేవలుడు చెరువులో స్నాన ం చేస్తుండగా, 'హూహూ' అనే పేరు గంధర్వుడు భార్యాసమేతంగా అక్కడే స్నానం చేస్తూ, దేవులుడు పాదాలు పట్టి బాధించాడు. దాంతో,కోపించిన దేవలుడు,'నువ్వు మొసలివై పుట్టు' అని శపిం చాడు. పశ్చాత్తాపం చెందిన గంధర్వుడు కాపాడాలని వేడుకోవడంతో, 'మొసలిపై ఒక ఏనుగును పట్టుకున్నప్పుడు దానిని కాపాడేందుకు శ్రీ మహావిష్ణువు వచ్చినప్పుడు శాపం తీరుతుంది'అని దేవలుడు చెప్పాడు.

గజేంద్రుని బట్టి విష్ణువు చక్రాయుధంతో శాపవిముక్తి పొందిన మకరమే ఈ గంధర్వుడు. దేవలుడు, పరమేశ్వరుడి ఆనతి ప్రకారం, నేత వస్త్రాల తయారీకి ఉపక్రమిం చాడు. విష్ణువు నుంచి దారం, మయుని నుంచి నేత ఇతర సామగ్రి సేకరించి రూపొందించిన వస్త్రాలను దేవతలకు బహూకరించాడు. ఆతను ఆమోదపుర రాజు అయ్యేలా శివుడు అనుగ్రహించాడు. శేషుడి కుమార్తె చంద్రరేఖ, సూర్యుడి సోదరి దేవదత్తను వివాహమాడాడు. తన ముగ్గురు కుమారులు దివ్యాంగుడు, విమలాంగుడు, ధవలాంగుడితో సహకరం నేత పరిశ్రమను లోక వ్యాపితం చేశాడు మహా ధర్మశాస్త్రాన్ని ప్రతిపాదించిన ఆయన 'దేవస్మృతి'అనే గ్రంథం రాశాడు. వంశవృద్ధి అనంతరం సన్యాసం స్వీకరించి ముక్తి చెందాడు.

– రామచంద్ర రామానుజ

## వివేకానంద సూక్తిశతి

**Do good to all,
like everyone,
but do not love
anyony**

మంచి చేయవలయు మానవాళికెపుడు
పగను వీడి ప్రేమ పంచవలయు
వాస్తవమ్ము వదలి వ్యామోహపడనేల?
వినుడి స్వామి సద్వివేక వాణి!!





బండిరాజుల శంకర్

## కథ

చంద్రయాన్ 3 విజయం చూసి ప్రపంచ దేశాలు మెచ్చుకొన్నాయి. ఆ తరువాత అనుకోకుండా మూడవసారి కరోనా వచ్చినపుడు ప్రభుత్వం తీసుకొన్న జాగ్రత్తలను చూసి ప్రజలు మెచ్చుకునేలా చేసింది.

కరోనా రెండుసార్లు వచ్చి దేశ ప్రజలలో ఎన్నో భయాలను చూపించింది. ఎదురు చూడని విధంగా కరోనా మూడవసారి విజృంభించడంతో, ఈ సారి ప్రభుత్వం తీసుకొన్న చర్యల వలన మరణాల సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. కార్పొరేట్ ఆసుపత్రులవైపు వెళ్లడం మానుకొని ప్రభుత్వ ఆసుపత్రులవైపు వెళ్లడం, క్వారంటైన్‌లో ఇంటిలోనే గడపడం అలవాటు చేసుకోన్నారు. రైలు, బస్సు నిలిచిపోవడం, లాక్ డౌన్ వలన కూలీలకు ఉద్యోగాలు లేకపోవడంతో మునుపటి లాగానే పట్టణం విడిచి సొంతగ్రామాలకు నడచి వెళ్లడం జరుగసాగింది.

ముంబై పట్టణం దాటగానే ఆ రోడ్డుపైకి మూడు వైపులనుండి వచ్చిన ఆ మూడు కుటుంబాల వారు విశ్రాంతిగా అక్కడ కూర్చొన్నారు. ఒకరినొకరు పరిచయం చేసుకొన్నారు. మూడు కుటుంబాల వారికి కరోనా లాక్ డౌన్ కారణంగా కూలిపని లేదన్నారు. కూలీపని దొరకక పోవడంతో ముంబైనుండి తెలుగు రాష్ట్రంలోనున్న సొంత ఊరికి వెళ్లడానికి కాలినడకతో బయలుదేరారు. మూడు కుటుంబాల వారు వేరువేరు గ్రామవాసులైనా ఒకే జిల్లా కావడం వల్ల ఒకరికొకరు తోడుగా ఉంటూ ఒకటిగా కలసి వెళ్లవచ్చునన్న తృప్తి కలిగింది. ఆ మూడు కుటుంబాలవారి పిల్లలు ఒకటిగా కలుసుకొన్నారు.

"నా పేరు వేదమ్మ. నేను నాలుగవ తరగతి చదువుతున్నాను. మా అమ్మానాన్నలు నన్ను మా గ్రామంలో వదలి ముంబైకి వచ్చారు. మా నానమ్మ ఇక్కడకు వచ్చి పది రోజులు వుండి తిరిగివస్తాను అని వెళ్తుంటే, నేనూ బయలుదేరాను. నేను వచ్చిన కొన్ని రోజులకే బస్సులు, రైళ్లు నిలిచిపోయాయి. మా నాన్నమ్మకు కరోనా వచ్చి ముంబై లోనే చనిపోయింది."

"నా పేరు కమల. నాలుగవ తరగతి చదువుతున్నాను. ముంబై పట్టణం నుండి మా అమ్మా నాన్నలు మా ఊరికి వచ్చారు. వెళ్లేటప్పుడు నేనూ వస్తానని మొండితనం చేసాను. పదిరోజుల తరువాత మన జిల్లా వారు ఎవరైనా వస్తే తిరిగి వెళ్లాలని చెప్పి తీసుకొనివచ్చారు. ఇక్కడకు వచ్చిన కొన్ని రోజులకే లాక్ డౌన్ వల్ల రైళ్లు పోవడంలేదని ఇప్పుడు నడచుకొంటూ వెళ్తున్నాము."

"నా పేరు నాగాలమ్మ. నేనూ మా ఊరిలో ఐదవ తరగతి చదువుతున్నాను. మా అమ్మకు కడుపులో ఆపరేషన్ చేయవలసి వచ్చిందని చెబితే ఇక్కడకు వస్తున్న మా ఊరి వారితో కలసి వచ్చాను."

ముగ్గురూ స్నేహితుల్లా కలసిపోయారు. పదిరోజులు గడిచింది.

రోడ్డుకు అడ్డంగా పోలీసులు వుండటం చూసారు.

"ఇక్కడ కరోనా తీవ్రంగా వుండటంవల్ల ఆ దారిగుండా వెళ్లడానికి అనుమతించకూడదని పై అధికారులు చెప్పారు. అక్కడున్న భవనంలో మీలాంటి వారికి సేవా సంఘం వారు ఆశ్రయం కల్పిస్తున్నారు వెళ్లండి." అంటూ ఒక పోలీసు చెప్పగానే పోయిన ప్రాణాలు తిరిగివచ్చినట్లనిపించింది. మూడు కుటుంబాల వారు ఆ భవనంవైపు వెళ్లారు.

మరికొంత సేపటికి ఒక వాన్ రావడం చూసి పోలీసులు అడ్డుకొని ఆ భవనం వైపు వెళ్లమన్నారు.

వీడియో గేమ్స్‌లో మునిగిపోయిన మౌనిక, లక్షణ్య, తన్మయిలు భవనం దగ్గర వాన్ నిలబడగానే అయిష్టంగా సెల్ ఫోన్ ఆఫ్ చేస్తూ "అప్పుడే మానవూరు వచ్చేసిందా" అంటూ దిగారు.

"మనవరాళ్లకు సెల్ ఫోన్ తప్ప వేరే ప్రపంచమే తెలీదు!" బాధగా భార్యతో అన్నాడు జయరాం. హాలులో ఒక మూల తమ సంచులను వుంచారు. జయరాం దంపతులు గాలి కోసం హాలు బయట కూర్చొన్నారు.

అవ్వా,తాతల ప్రక్కన కూర్చొని ముగ్గురూ వీడియొ గేమ్స్ చూస్తుంటే, "ఇక్కడా సెల్‌ఫోన్ ఆటలేనా... అక్కడ చూడండి ఆ ముగ్గురమ్మాయిలు బాగా ఆడుకొంటున్నారు." అంది జయరాం భార్య నాగభూషణమ్మ.

తన్మయి వారి వైపు ఆసక్తికరంగా చూడటం గమనించి ''నీవూ ఆడేటట్లుంటే రా.''అంది నాగాలమ్మ .

తన్మయి వారి దగ్గరకు వెళ్లింది. నాగాలమ్మ తన గురించి అక్కడున్న ఇద్దరి గురించి చెప్పింది.


"నా పేరు తన్మయి, మూడవ తరగతి చదువుతున్నాను. అక్కడున్న మా అక్క మౌనిక, మా బాబాయ్ కూతురు లక్షణ్య అక్క.. ఇద్దరూ ఐదవ తరగతి చదువుతున్నారు. లాక్ డౌన్ వల్ల మా నాన్న, బాబాయ్ పనిచేసే కంపెనీ మూసివేయడంతో మేముంటున్న ఇల్లు ఖాళీ చేసి మా అవ్వా తాతలతో మా సొంత ఊరికి బయలుదేరాము. మా అమ్మ నాన్నలు, పిన్నీ బాబాయ్‌లు పది రోజుల తరువాత వస్తారంట."

"మీరు ముగ్గురూ ఎల్‌కేజీ నుండి ముంబయ్‌లో చదువుకొన్నారా! తెలుగు చదవడం వచ్చా?"

"అవును. తెలుగు మాట్లాడటమే వచ్చు."అంది తన్మయి

''వాళ్లిద్దరినీ రమ్మను, అందరూ ఆడుకొందాము."

''మీ ఇద్దరూ రండి కలసి ఆడుకొందాము!'' అని తన్మయి



చెప్పగానే, వారిద్దరూ వచ్చారు. వాళ్లు ఆడుతున్న ఆట ఎలా ఆడాలో చెప్పింది వేదమ్మ. అందరూ ముఖానికున్న మాస్క్ తీయకుండా ఆడుకొనసాగారు.

కొంతసేపటి తరువాత “వేరే ఆటలేమైనా ఆడుకొందాము .... ఇది బోర్ కొడుతోంది” అంది తన్మయి.

“కుంటాట ఆడుకొందాము.”

“ఇదేకదా కుంటాట “

“దానిపేరు తొక్కుడు బిళ్ల” అంటూ నాగలమ్మ కాలుతో ఒక ఆ మట్టినేల మీద పెద్ద వృత్తం గీసి ‘‘దొంగ కుంటుకుంటూ వచ్చి పట్టుకోవాలి. మిగిలినవారు గీత దాటి బయటకు వెళ్లకుండా తప్పించుకోవాలి ఈ ఆటపేరు కుంటాట.”

“ఎవరు దొంగ?”

“ పంటలేస్తే తెలుస్తుంది!”

“పంటలా...ఎలాగా “ఒక్కసారిగా ముగ్గురూ అడిగారు .

“ఎలాగంటే మనమంతా గుండ్రంగా నిలబడి ‘అవ్వ అప్పచ్చి కోతి కొమ్మచ్చి’ అంటూ చేతులు ఒక్కటిగా వేయాలి. అలా వేస్తే దొంగ ఎవరో తెలిసి పోతుంది. ఇవన్నీ చెప్పినా అర్థంకాదు. ఒకసారి చూస్తే అర్థమౌతుంది” అంది నాగాలమ్మ .

పంటలేసినప్పుడు వేదమ్మ దొంగ అయింది. ఒక్కసారి చూడగానే పంటలెయ్యడం ఎలాగో వారి ముగ్గురికీ అర్థమయింది. వేదమ్మ కుంటుకుంటూ వెళ్తుంటే మిగిలిన ఐదుమంది తప్పించుకొనడానికి ప్రయత్నించసాగారు.

ఈ సారి నాగాలమ్మ దొంగగా కుంటుతున్న సమయాన “నాగాలమ్మా!” అన్న తల్లి పిలుపు వినగానే ఒక్క సారిగా కాలు కింద పెట్టి “అంబాలీస్ ....మా అమ్మ పిలుస్తోంది!” అంది.

“ఎవరినైనా దొంగను పట్టుకొని వెళ్లు.”అంది వేదమ్మ.

‘‘అవసరమైతేనే అంబాలీస్ చెప్పి ఆట మధ్యలోంచి వెళ్తారు. మా అమ్మ పిలిచింది నీకు వినపడలేదా.. పిలుస్తూనే పోకుంటే తోలు తీస్తుంది.. నా బదులు నీవు దెబ్బలు తింటావా.. అంబాలీస్” అంటూ వేగంగా వెళ్లింది.

“ఇప్పుడు దొంగ ఎవరో తెలుసుకొనడానికి మనం పంటలేసుకొందాం!” ఉత్సాహంతో అంది లక్షణ్య

తల్లి చెప్పిన పని పూర్తి చేసాక బయటకు వచ్చింది నాగాలమ్మ

“కుంటడానికి భయపడి ఆట అయిపోయాక వచ్చావా?” అంది మౌనిక.

“నాకు భయమా... ఇప్పుడు మళ్లా నేను దొంగగా కుంటుతాను” అంది నాగాలమ్మ.


“వద్దు వద్దు. కొత్తాట ఆడుదాము!” అంది తన్మయి.

“కోతి కొమ్మచ్చి ఆడుకొందామా!?”

“ మాకు తెలీదు!” అంది లక్షణ్య. ఆ ఆట ఎలా

# ఆటలో అరటిపండు

ఓట్ర ప్రకాష్‌రావు



**వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది**

ఆడాలో కమల చెప్పింది.

"చెట్లు ఎక్కాలా... నేను ఎక్కలేను!" అంది తన్మయి.

"మేము ఎక్కిస్తాము" అంది నాగులమ్మ. పంట లేస్తే లక్షణ్య దొంగ అయింది.

"చెట్లు ఎక్కడానికి తన్మయికి రాదు. తన్మయి ఆటలోఅరటిపండు" అంటూ మెల్లగా చెప్పింది నాగాలమ్మ.

"అంటే ఏమిటి?" మెల్లగా నాగాలమ్మ చెవిలో లక్షణ్య అడిగింది.

"సరిగ్గా ఆడలేకపోయిన వారిని అలా అంటారు, నీవు తన్మయిని పట్టకూడదు." అంది.

"తన్మయా నిన్ను మౌనిక భుజం పైకి ఎక్కించాక అలాగే నిలబడి కొమ్మను పట్టుకొని ఎక్కాలి."

"ఏమిటీ! నా భుజంపైనా... కొత్త గౌను, నల్లగా అవుతుంది." అంది మౌనిక.

''నల్లగా మారకుండా బంగారంలాగా అవుతుందా! ఎక్కించుకోకుంటే నువ్వు ఆటలో వద్దు" అంది కమల.

''తన్మయిని నేను భుజంపైన ఎక్కించుకొంటాను?" బుంగమూతితో అంది మౌనిక.

తన్మయి భయపడుతూ వారందరి సహాయంతో చెట్టెక్కింది. మౌనిక కూడా చెట్టెక్కటానికి భయపడితే నాగులమ్మ భుజంపై ఎక్కించుకొని చెట్టు ఎక్కడానికి సహాయపడింది. చీకటి పడేవరకు ఆడుకొని వచ్చారు. సెల్ ఫోన్ తీసుకోకుండా ఆడిన ఆటలు గురించి ఉత్సాహంతో చెబుతుంటే ఆశ్చర్యపోయింది నాగభూషణమ్మ.

సేవా సంఘం వారు పంచిన భోజన పొట్లాలు తీసుకొని తిన్న తరువాత మరలా ఆ పిల్లలందరూ ముఖానికి మాస్క్ వేసుకొని ఒక చోట గుమికూడి ఆడుకొనసాగారు. మరుసటి రోజు టిఫన్ పూర్తయ్యాక పిల్లలందరూ బయట ఆడుకొనసాగారు.

మూడవ రోజు మధ్యాహ్నం భోజనాల సమయంలో "సెల్‌ఫోన్‌లో చెప్పలేనన్ని వీడియో గేమ్స్ ఉన్నట్లు... వారికి చాలా చాలా ఆటలు తెలుసు." ఆశ్చర్యంతో అంది మౌనిక.

"ఇన్ని ఆటలున్నాయని మాకు తెలీదు." అంది తన్మయి

"గోళీలు ఉంటే చాలా ఆటలు ఆడవచ్చన్నారు. పెద్ద ముగ్గులు వేస్తారంట .మాకు నేర్పిస్తామన్నారు." అంది లక్షణ్య.

భోజనం పూర్తికాగానే చెట్టుకింద ఆడుకొనసాగారు.

అక్కడ పిల్లలు కలసినట్లే ఇక్కడ పెద్దవారు కలసి కలుపుగోరుతనంతో స్నేహంగా మాట్లాడుకొనసాగారు.

అప్పుడే వచ్చిన ఎస్ఎంఎస్ చూస్తూ "మనం వెళ్లడానికి సాయంత్రం నుండి అనుమతిస్తారట. ఈ రోజు రాత్రి బయలు దేరాలి" అన్నాడు జయరాం.

"మేమూ పొద్దున్నే నాలుగు గంటలకు లేచి నడక ప్రారంభిస్తాము" అన్నారు.

"మా వాన్ వెనుక సీట్లలో లగేజీ ఉంది. దాన్ని వాన్ పైన వేసి కట్టేశామంటే మీరందరూ కూర్చొని రావచ్చు. మాసొంత ఊరు మీ పక్క జిల్లా, మిమ్మల్ని మీ ఊర్లలో దిగబెట్టుతాను."

" బాబూ! మాకు జన్మజన్మలకు మరచిపోలేనంత గొప్ప సాయం ..." అంటూ చేతులు జోడించారు.



**నేటితరం పిల్లలు శారీరక వ్యాయామం లేని వీడియో ఆటలకు బానిసలు కావడం వల్ల మానసిక వత్తిడికీ, అనారోగ్యానికీ దగ్గరవుతున్నారు. ఆరోగ్య కరమైన ఆటలేమిటో మరచిపోయారు. మూడు రోజుల్లో నా మనవరాళ్లలో మార్పు గమనించి ఆశ్చర్యపోయాను. సెల్‌ఫోన్ ప్రపంచంగా జీవిస్తున్న మా మనవరాళ్లు ఈ మూడు రోజులు సెల్‌ఫోన్ తాకలేదు. ఇతర పిల్లలతో కలిసి ఆటలాడుకోవడం ద్వారా వారి మధ్య ఐక్యత, స్నేహం, మానసిక ఎదుగుదలను గుర్తించాను.**

"మీ పిల్లలు మాకు మరచిపోలేనంత గొప్ప పాఠం నేర్పారు. దానిముందు ఇదేమంత పెద్దది కాదు"

"మా పిల్లలా... ఏం చేశారు..!" అయోమయంగా చూస్తూ అడిగారు.

"ముంబైలో ఉద్యోగం పోయాక సొంత ఊరైన పల్లెటూరికి వెళ్లకుండా పిల్లల చదువుల కోసం పట్టణంలో స్థిరపడాలనుకొన్నాను. మూడు రోజులలో మీ పిల్లలను చూసాక మా నిర్ణయాన్ని మార్చుకొన్నాము, మా సొంత గ్రామానికే వెళ్లాలనుకొన్నాం!"

"ఆళ్లేమి చేశారు సారూ"అడిగాడు కన్నప్ప తండ్రి

"నేటితరం పిల్లలు శారీరక వ్యాయామం లేని వీడియో ఆటలకు బానిసలు కావడం వల్ల మానసిక ఒత్తిడికీ, అనారోగ్యానికీ దగ్గరవుతున్నారు. ఆరోగ్య కరమైన ఆటలేమిటో మరచిపోయారు. మూడు రోజుల్లో నా మనవరాళ్లలో మార్పు గమనించి ఆశ్చర్యపోయాను. సెల్‌ఫోన్ ప్రపంచంగా జీవిస్తున్న మా మనవరాళ్లు ఈ మూడు రోజులు సెల్‌ఫోన్ తాకలేదు. ఇతర పిల్లలతో కలిసి ఆటలాడుకోవడం ద్వారా వారి మధ్య ఐక్యత, స్నేహం, మానసిక ఎదుగుదలను గుర్తించాను. మొదటి రోజు చెట్టు ఎక్కడమంటేనే భయపడే తన్మయి ఇప్పుడు చెట్టు ఎక్కుతోంది."

"ఆటలు ఆడుతుంటే అన్నీ తెలుసుకొంటారు సారూ అన్నాడు నాగాలమ్మ తండ్రి."

"పల్లెటూరి పిల్లల్లో ఆటల పరిజ్ఞానం ఎక్కువ, నగరాల్లో చదువుల పోటీ ఎక్కువగా ఉండటం వలన పిల్లలు ఆటలపై ఆసక్తి లేదని తెలుసుకున్నాను.మా అబ్బాయిలిద్దరికీ ఉద్యోగం ఎక్కడ దొరికినా నా మనవరాళ్లు ముగ్గురూ మా గ్రామంలో నాదగ్గరే పెరుగుతారు."

"ఆళ్ల చదువులు!" అడిగాడు నాగాలమ్మ తండ్రి.

"మా గ్రామంలో గవర్నమెంట్ బడిలో పదవ తరగతివరకు వుంది. పది వరకు అక్కడే చదివిస్తాము. మా అబ్బాయిలిద్దరూ ఆ బడిలో చదివే ఇప్పుడు ఇంజినీర్లయ్యారన్న సంగతిని ఇంతకాలం విస్మరించాము. మా అబ్బాయిలిద్దరికీ వీళ్లు ఆడిన ఆటలను వీడియో తీసి వాట్సాప్‌లో పంపాను. వాళ్లు ఆశ్చర్య పోయారు. నా నిర్ణయానికి మా అబ్బాయిలిద్దరూ సంతోషంతో అంగీకరించారు. నా మనవరాళ్లు ఆటలో అరటి పండులా కాకుండా ఆటల్లో మెరుగైన ఆడపిల్లలా ఉండాలంటే పల్లెటూరు అనువైన స్థలం." అన్నాడు

"ఈమధ్య పట్టణాలలో అత్యాచారాలు ఎక్కువయ్యాయంటే అందుకు కారణం చదువుకున్న ఆ ఆడపిల్లల్లో ధైర్యం లేకపోవడం, ఎలా తప్పించుకోవాలన్న ఆలోచన లేకపోవడం... ఎటువంటి వెధవయినా వేషాలు వేసాడంటే ఎదుర్కొనగల ధైర్యం, ఆపదల సమయంలో తప్పించుకొనే తెలివితేటలూ ఆటల వల్లనే వస్తాయి." అంది నాగభూషణమ్మ.

పిల్లలందరూ ఒక్క సారిగా అక్కడికి వచ్చారు

''కమల దొంగ అయినప్పుడే తన్మయికి కుంటడం సరిగ్గా రాదు. ఆటలో అరటిపండు లాగా ఉంటుంది దొంగను చెయ్యద్దు అని చెప్పాను. ఎవరినీ దొంగను చెయ్యలేక తన్మయిని దొంగను చేసింది నాన్నా. అది చెల్లదంటే ఒప్పుకోవడంలేదు." అంది నాగాలమ్మ

"తాతా, ఇంకా నన్ను ఆటలో అరటిపండు అని అనుకొంటున్నారు. నేనిప్పుడు బాగా ఆడతాను అంటే వీళ్లే ఒప్పుకోవడంలేదు." ధీమాగా అంది తన్మయి

"తన్మయి ఆడటానికి ఒప్పుకొంటే మీరందరూ ఎందుకు అడ్డుపడుతున్నారు." కోపంగా అంది కమల

ఆతరువాత పెద్దవాళ్ల సమాధానం చూడకుండానే తిరిగి ఆటలాడటానికి వెళ్లారు. మనవరాలు తన్మయి కుంటుతూ ఆడుతున్న దృశ్యాన్ని చూస్తూ ఊహల కందని పరవశమేదో మనస్సుని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నట్టుగా ఆనందంలో మునిగిపోయారు జయరాం నాగభూషణమ్మ దంపతులు. ★

ఇకపై అరుపులు, కేకలు, వాకౌట్ల నడుమ సభను వాయిదా వేయవలసిన అవసరం రాజ్యసభ స్పీకర్‌కు రాదు. త్రిశంకు స్వర్గం మాదిరిగా ఎగువ సభలో ప్రవేశపెట్టిన బిల్లులు ఎటూ కాకుండా ఊగిసలాడుతూ ఉండిపోవు. ఇకపై రాజ్యసభలో బిల్లులు ప్రవేశపెట్టి, ఆమోదింప చేసుకోవడం క్లిష్టం కాదు. ముఖ్యంగా సుదీర్ఘకాలంగా, రాజ్యసభ అటకెక్కించిన బిల్లులను కిందకు దింపి, దుమ్ము దులిపి ఆమోదించే అవకాశం వచ్చింది. ఇందుకు కారణం, ఒక చరిత్రాత్మక మార్పుకు సంకేతంగా, ఒక భారీ రాజకీయ పరిణామానికి నాందిగా ఇటీవలే రాజ్యసభకు జరిగిన ఎన్నికలలో గణనీయ విజయాలను సాధించి నేషనల్ డెమొక్రాటిక్ అలయెన్స్ (ఎన్డీయే) మెజార్టీ మార్కును దాటేయడమే. దీనితో ఎన్డీయే ప్రభుత్వం అటు దిగువ సభలో, ఇటు ఎగువ



# ఎన్డీయే అజెండాకు మార్గం సుగమం

సభలో ఆత్మవిశ్వాసంతో వివాదా స్పదమైన బిల్లులను కూడా ప్రవేశపెట్టి, తమ అజెండాను ఎటువంటి ఆటంకాలూ లేకుండా అమలు చేసేందుకు అవకాశం లభించనుంది.

భారతదేశం స్వాతంత్ర్యం సాధించిన తర్వాత 1989 వరకూ రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీనే స్పష్టమైన మెజారిటీని కలిగి ఉంది. అందుకు కారణం, వివిధ రాష్ట్రాలలో బలమైన కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉండడమే. ఆ తర్వాత కాలంలో సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. సంకీర్ణ రాజకీయలలో ఉండే సంక్లిష్టతల నడుమ అధికారంలో ఉన్న పార్టీ ప్రయాణించవలసి వచ్చేది. రాజ్యసభలో బిల్లులను ఆమోదింప చేసేందుకు చిన్నపొన్న పార్టీల మద్దతుపై కూడా ఆధారపడవలసి వచ్చేది. కొన్ని సందర్భాలలో చిన్న చిన్న ప్రాంతీయ పార్టీలు లేదా స్వతంత్ర ఎంపీలు చేసే అనుచిత డిమాండ్లకు బందీ కావలసి వచ్చేది.

తొలిసారి ఇంతటి ఘన విజయం సాధించిన ఎన్డీయేకు ముఖ్యమైన బిల్లులు ప్రవేశపెట్టడానికి ఒక వేదిక సిద్ధమైందన్నమాట. మొత్తం 245 స్థానాలు కలిగిన ఎగువ సభలో ప్రస్తుతం 237మంది సభ్యులు ఎన్నికయిన వారు కాగా, ఎనిమిది స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఇందులో నాలుగు జమ్ము, కశ్మీర్‌కు చెందినవి కాగా, నాలుగు నామినేటెడ్ స్థానాలు. కనుక, ప్రస్తుతం మెజారిటీ మార్కు 119గా చెప్పుకోవచ్చు. ప్రస్తుత ఎన్నికలలో విజయంతో 112 స్థానాలను చేరుకున్న ఎన్డీయేకు ఆరుగురు నామినేటెడ్ సభ్యుల, ఒక స్వతంత్ర సభ్యుడి మెజారిటీ ఉండడంతో రాజ్యసభలో స్పష్టమైన మెజారిటీని సాధించిందని చెప్పుకోవచ్చు. ఈ విజయం పార్లమెంటు మరింత సమర్ధవంతంగా పని చేసేందుకు దారి తీస్తుంది.

ఇందులో పార్టీల వారీగా సాధించిన స్థానాలను చూసుకున్నప్పుడు, బీజేపీకి 96 స్థానాలు ఉండగా, మిత్ర పక్షాలకు 19 స్థానాలు, నామినేటెడ్ సభ్యులవి 6 స్థానాలు. ఈ గణాంకాలు ఎన్డీయే స్పష్టమైన మెజారిటీతో రాజ్యసభలో పై చేయి కలిగి ఉండటాన్ని ప్రతిఫలిస్తున్నాయి. ఎగువ సభలో కీలక బిల్లులను ఆమోదింప చేసేందుకు తరచుగా ఎదుర్కొనే ఆటంకాలను పరిష్కరించేందుకు అధికార కూటమికి ఈ విజయం ప్రోత్సాహాన్నివ్వనుంది.

ఇలా ఉండగా, లోక్‌సభలో 99 స్థానాలు సాధించి, తామే అధికారంలో ఉన్నంత హంగామా చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాజ్యసభలో మిగిలిన స్థానాలు 27 మాత్రమే. జాతీయ రాజకీయ యవనికపై క్షీణిస్తున్న దాని ప్రభావాన్ని ఈ గణాంకాలు పట్టి చూపుతున్నాయి. ఆరున్నర దశాబ్దాలకు పైగా దేశాన్ని పాలించి ప్రధాన పార్టీగా ఉన్న కాంగ్రెస్ ప్రస్తుతం అధికార కారిడార్లలలో తన అస్తిత్వాన్ని, ఔచిత్యాన్ని నిలుపుకునేందుకు పోరాటం చేస్తోందన్నది నిర్వివాదం.

**వివాదాస్పద బిల్లుల ఆమోదానికి మార్గం సుగమం**

ఎన్డీయే నూతనంగా సాధించిన ఈ మెజారిటీ శాసన ప్రక్రియపై దీర్ఘకాలిక ప్రభావాలను కలిగి ఉండే హామీని ఇస్తున్నదని విశ్లేషకుల భావన. రాజ్యసభలో వ్యతిరేకతను ఎదుర్కొంటున్న బిల్లులు ఇప్పుడు కాస్త సజావుగా ఆమోదముద్ర పొందే అవకాశం కనిపిస్తోంది. తమకు కావలసిన గణాంకాలు ఉన్నందున, ప్రతిపక్షాలు అడ్డుకుంటాయనే నిరంతర ముప్పు లేకుండా ప్రభుత్వం కీలక సంస్కరణలను, విధాన మార్పులను ఆమోదించవచ్చు. అదనంగా, రాజ్యసభలో రాష్ట్రపతి కోటాలో ఖాళీగా ఉన్న నాలుగు నామినేటెడ్ స్థానాలలో నియామకాలతో ఎన్డీయే బలం మరింత పెరగనుంది. ఈ స్థానాలు తప్పనిసరిగా, ఎన్డీయేకు అనుబంధంగా ఉన్న వ్యక్తులకే వెడతాయి. కీలకమైన శాసనాలను ఆమోదించడంలో కూటమి సామర్థ్యాన్ని ఇది మరింత పెంచనుంది.

**భారత రాజకీయాలలో నూతన శకం**

భారత రాజకీయాలలో ఈ మెజారిటీ నూతన శకానికి నాంది పలుకుతోంది. అటు లోక్‌సభలోనూ, ఇటు రాజ్యసభలోనూ ఎన్డీయే తన అధికారాన్ని స్థిరీకరించుకోవడానికి సంకేతంగా ఉండనుంది. బీజేపీ, దాని మిత్రపక్షాలకు రాజ్యసభలో ఈ విజయం కేవలం గణాంకాల ఆట మాత్రమే కాదు. ఇది ఏళ్ల తరబడి పన్నిన రాజకీయ వ్యూహ తంత్ర పరాకాష్ట. భారత రాజకీయాలలో ఎన్డీయే ఆధిపత్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు మార్గాన్ని సుగమం చేసింది.

అధికార కూటమికి భవిష్యత్ మార్గం రాచబాటలానే ఉంది. దీర్ఘకాలికంగా వేచి ఉన్న సంస్కరణలను చట్టబద్ధం చేసి, తన దార్శనికతకు అనుగుణంగా భారత్ భవిష్యత్తును మలచే సంభావ్యత ఇప్పుడు మరింత మెరుగ్గా కనిపిస్తోంది. కాగా, ఎన్డీయేకు మార్గం సుగమంగా కనిపిస్తున్న కొద్దీ, వేగంగా మారిపోతున్న రాజకీయ సమీకరణాల నడుమ ప్రయాణించడానికి ప్రతిపక్షాల ఎదుట సవాళ్లు నానాటికీ పెరిగిపోతున్నాయి.

– జాగృతి డెస్క్

మతోన్మాదం

# గుడి మీద కొత్త దాడి,

పేరు 'రక్షాపురం'. కానీ అక్కడి హిందువులకు ఏనాడూ రక్షణ లేదు. ఎప్పుడేమీ జరుగుతుందనే అభద్రతా భావంతో వారు బతుకుతున్నారు. యావత్ దేశం రాత్రి సమయంలో ఆనందోత్సాహాల మధ్య కృష్ణాష్టమి జరుపుకునే వేళ భాగ్యనగరం పాతబస్తీలోని రక్షాపురం ప్రజలు ఆందోళనతో గడిపారు. పాతబస్తీ శివారులలో ఉన్న డీఆర్‌డీఎల్, డీఆర్‌డీఓ, బీడీఎల్ వంటి రక్షణశాఖ కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది కార్యాలయాలకు సమీపంలో ఏర్పాటు చేసుకున్న కాలనీ రక్షాపురం. దేశ రక్షణ కోసం శ్రమించే వీరి రక్షణ ప్రశ్నార్థకం కావడం విచారకరం.



ఆగస్టు 26 సోమవారం రాత్రి సుమారు పదకొండు గంటల సమయంలో రక్షాపురంలో ఒక అమ్మవారి దేవాలయంపై ముష్కరులు దాడి చేసి విగ్రహాలను ధ్వంసం చేయడం కలవరం రేపింది. భాగ్యనగరం, ముఖ్యంగా పాతబస్తీలో అర్ధరాత్రులలో కూడా జనసంచారం సర్వసాధారణం. అయినా ప్రధాన రహదారిపై ఉన్న ఈ ఆలయంపై పనిగట్టు కొని దాడి చేశారంటే వీరి వెనుక ఎవరున్నారో ప్రత్యేకించి చెప్పవలసిన అవసరం లేదు. సహనంతో ఉండే హిందువుల దేవాలయాలపై దాడులు చేయడం, తర్వాత పోలీసులు వచ్చి మతిస్థిమితం లేనివారు ఈ పని చేశారని, చర్యలు తీసుకుంటామని చెప్పడం రివాజు. పది పదిహేను రోజుల తర్వాత అంతా మర్చిపోవడం ప్రజల వంతు. అయితే రక్షాపురంలో జరిగిన ఈ ఘటన మతిస్థిమితం లేని ఒక మానసిక రోగి చేసింది కాదు. మతోన్మాదంతో చేసింది. దీని వెనుక భారీ కుట్ర ఉంది.

**రాజకీయ లక్ష్యంగా హిందువులపై కుట్రలు**

పాతబస్తీలో ఎన్నికలు, రాజకీయ అంశాలు, ప్రభుత్వ నిర్ణయాలు అన్నీ మతప్రాతిపదికనే జరుగుతాయనేది బహిరంగ రహస్యమే. మెజార్టీగా ఉన్న ముస్లింల అండతో ఓట్ల రాజకీయాల్లో పైచేయి సాధిస్తున్న మజ్లిస్ పార్టీ తన పట్టును మరింత పెంచుకోవడానికి చేయవలసినదంతా చేస్తున్నది. అయితే తెర వెనుక ఉండి నడిపించే ఈ కుయుక్తులకు అధికార, అనధికార అండదండలు నిత్యం ఉంటాయి. అక్రమంగా వలస వచ్చి పాతబస్తీ శివారులలో తిష్టవేసిన బంగ్లాదేశీయులు, రొహింగ్యాలకు అన్ని రకాల గుర్తింపు కార్డులు ఇప్పించి పబ్బం గడుపుకుంటున్న ఆ పార్టీ, మరోవైపు హిందువులు నివసించే ప్రాంతాలలో భయభ్రాంతులు సృష్టించి వారు అక్కడి నుండి పారిపోయే విధంగా ప్రణాళికలు రూపొందిస్తోంది. అవకాశ రాజకీయాలతో, భయంతో ఆ పార్టీకి పాలకులు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తూ వ్యవహరిస్తుండడంతో వీరి ఆగడాలకు అంతు లేకుండా పోయింది. 2009లో నియోజక వర్గాల పునర్విభజన జరిగిన తీరే ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

నియోజకవర్గాల పునర్విభజనకు ముందు మజ్లిస్ పార్టీ ఆధిపత్యం ఉండే పాతబస్తీ పరిధిలోకి వచ్చే హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంతో సహా అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆ పార్టీకి ఇతర పార్టీలతో ప్రధానంగా బీజేపీతో గట్టి పోటీ ఉండేది. పునర్విభజనలో ఎవరు చక్రం తిప్పారో కానీ సంబంధిత స్థానాల్లో మైనార్టీలు అధికంగా ఉండేలా విభజన చేయడంతో పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు మిగతా ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కూడా ఇప్పుడు ఆ పార్టీకి ఎదురే లేకుండా పోయింది. భాగ్యనగరం దక్షిణాన చార్మినార్‌కు కూతవేటు దూరంలో ఉండే గుల్జార్‌హౌజ్, శాలిబండ, హరిబౌలి, లాల్‌దర్వాజ, గౌలిపుర, సుల్తాన్‌షాహీ, పార్థివాడ, అలియాబాద్, జంగమ్మెట్, ఛత్రినాక, నల్లవాగు, ఉప్పుగూడ, అరుంధతి కాలనీ, రక్షాపురం వంటి ప్రాంతాల్లో హిందువులదే మెజార్టీ. 1990, 1992 పాతబస్తీలో అల్లర్లు, ఆ తర్వాత కాలంలో కూడా ఆయా ప్రాంతాల్లో అడపాదడపా శాంతిభద్రతల సమస్యలు రావడంతో భవిష్యత్‌పై ఆందోళనతో చాలా ప్రాంతాల్లో మెజార్టీ హిందూ కుటుంబాలు పాతబస్తీని వీడి నగరంలోని ఇతర ప్రాంతాల్లో స్థిరపడడంతో సదరు ప్రాంతాల్లో హిందువులు సంఖ్యాపరంగా మైనార్టీలుగా మారారు. ఇప్పుడు పాతబస్తీలో హిందువులు అధికంగా నివసించే ప్రాంతాలు పరిమిత సంఖ్యలోనే ఉన్నాయి. రక్షాపురం ఘటనకు, పాతబస్తీ రాజకీయాలకు, హిందువుల వలసలకు దగ్గర సంబంధం ఉండడంతోనే వీటి గురించి చర్చించాల్సి వచ్చింది. హిందువులను పాతబస్తీ నుండి వీలైనంతగా పారిపోయేలా చేసి రాజకీయంగా మరింత బలపడేందుకు చేయాల్సిన ప్రయత్నాలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. రక్షాపురంలో దేవాలయంపై దాడికి ప్రధాన కారణం ఇదే అని పలు కారణాలు నిరూపిస్తున్నాయి.

రక్షణ శాఖ సంస్థల సిబ్బంది ఏర్పాటు చేసుకున్న రక్షాపురం కాలనీ గతంలో ప్రశాంతతకు మారు పేరుగా ఉండేది. విశాలమైన రోడ్లు, పార్కు, వసతులతో ఉండే ఆ కాలనీలో ఒకప్పుడు అక్కడ ఇళ్లు దొరకాలంటే గగనంగా ఉండేది. అయితే పాతబస్తీ శివారులలో ఉండడంతోనే ఆ కాలనీవాసులకు కష్టాలు ప్రారంభమయ్యాయి. ఈ కాలనీకి ఒక పక్క



హిందువులు అధికంగా ఉండే ఉప్పుగూడ, అరుంధతీ కాలనీలుండగా, మరోవైపు ముస్లింలు అధికంగా ఉండే రియాసత్ నగర్‌తో పాటు పలు బస్తీలున్నాయి. దీంతో రక్షాపురం కాలనీలో పాగా వేయాలని చూస్తున్న కొన్ని దుష్టశక్తులు కాలనీలో అశాంతి కలిగేలా ఒక ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతున్నట్టు స్థానికులు వాపోతున్నారు.

**రక్షాపురంలో అశాంతే ధ్యేయం**

రక్షాపురం కాలనీని ఆనుకొని ఉన్న రియాసత్ నగర్ నుండి కొంతమంది పనిగట్టుకొని కాలనీ వాసులతో ఏదో అంశంపై తరచూ ఘర్షణలకు దిగుతున్నారు. దీంతో విద్యావంతులైన కొందరు కాలనీవాసులు తమ పిల్లల భవిష్యత్‌పై ఆలోచనలతో అక్కడి నుండి నగరంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లడం ప్రారంభించారు. దీన్ని అవకాశంగా తీసుకొని ముస్లింలు ఈ ఇళ్లను కొనుక్కోవడం ప్రారంభించడంతో కాలనీలో మెజార్టీగా ఉన్న హిందువుల సంఖ్య తగ్గడం ప్రారంభమైంది. గతంలో రక్షాపురం

# పాత పాట

కాలనీలో 95 శాతంపైగా ఉండే హిందువులు ఇప్పుడు 40 శాతం లోపలే ఉండడం ఇందుకు నిదర్శనం. ఐదేళ్ల నుండి ఈ వలసలు మరింత ఎక్కువయ్యాయి. మిగిలిన హిందువులు కూడా వెళ్లిపోయేలా చేయాలని కొందరు పనిగట్టుకొని కొంత కాలంగా దుశ్చర్య ఘటనలు కాలనీలో తరచూ జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

గతంలో రక్షాపురంలో జరిగిన కొన్ని ఘటనలను పరిశీలిస్తే... రక్షాపురం కాలనీలో ఉన్న పార్కులో స్థానికులు వినాయక మండపం ఏర్పాటు చేయడం దశాబ్దాలుగా కొనసాగుతోంది. ఆ సమీపంలో ముస్లింలు ఇళ్లను కొనుగోలు చేశాక, పార్కులో



వినాయక విగ్రహం ఏర్పాటుపై అభ్యంతరం చెప్పడం మొదలయింది. పోలీసులు విగ్రహాన్ని స్టేషన్‌కు తరలించారు. అప్పటి నుండి అక్కడ మండపం ఏర్పాటు చేయడం లేదని స్థానిక యువకులు చెబుతున్నారు. మరో ఘటనలో కాలనీలోనే మరొక చోట ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద కొందరు పశు మాంసం పడేసి అపవిత్రం చేశారు. ప్రస్తుతం దాడి జరిగిన అమ్మవారి దేవాలయం ద్వారాలను గతంలోనూ ఒకసారి ధ్వంసం చేశారు. రెండు ప్రాంతాల సరిహద్దులో ఉన్న ఈ దేవాలయంపై దాడి చేస్తే సంచలనం అవుతుందని, దీంతో రక్షాపురం కాలనీ వాసులు మరింత భయభ్రాంతులకు గురవుతారనే ఉద్దేశంతోనే ఈ చర్యలకు పాల్పడ్డారు.


**మతిస్థిమితం ఒక సాకు మాత్రమే**

శ్రావణమాసంలో కృష్ణాష్టమి రోజున జరిగిన ఈ ఘటన వెనుక భారీ కుట్ర ఉంది. దాడి చేసిన వారిని అరెస్టు చేశామని, ప్రధాన నిందితుడు ఒక మతిస్థిమితం లేనివాడని పోలీసులు చెబుతుండడం అనేక సందేహాలకు తావిస్తున్నది. స్థానికులు చెబుతున్న సమాచారం ప్రకారం ద్విచక్రవాహనాలపై కొందరు యువకులు దేవాలయం వద్దకు వచ్చారు. వారిలో ఒకడు ద్వారాలు పగులగొట్టి లోపలున్న అమ్మవారి విగ్రహాలను ధ్వంసం చేశాడు. ఈ అలికిడితో చుట్టుపక్కలుండే స్థానికులు ఘటనాస్థలానికి చేరుకునే లోపలే దుండగులు పారిపోయారు. నిందితుడు మతిస్థిమితం లేనివాడే అయితే, అతని వెంట వచ్చిన వారు పిచ్చి వాడు చేస్తున్న పిచ్చి పనులను ఆపకుండా చూస్తూ కూర్చున్నారా? వారెందుకు ప్రోత్సాహించారు? లేకపోతే ఆ గుంపంతా కూడా మతిస్థిమితం లేనిదేనా? ఇది మతిస్థిమితం లేని వాడెవడో చేసిన పనే అయితే పోలీసులు ముగ్గురిని ఎందుకు అరెస్టు చేసినట్టు? వీరందరికీ మతిస్థిమితం లేదా? ఘటనా స్థలంలో విగ్రహాలు ధ్వంసం అయిన తీరును చూస్తే దుండగులు ఏదో పెద్ద బండరాయి లేదా మరో పెద్ద వస్తువుతో దాడి చేశారని అర్థమవుతుంది. అమ్మవారి తల ముక్కలైనట్టు కనిపిస్తుంది. ఒక పిచ్చివాడు ఒక్కడే విగ్రహ ధ్వంసానికి బరువైన రాయిని లేదా బరువైన వస్తువును లోపలికి మోసుకెళ్లగలిగాడా? విగ్రహాన్నే ధ్వంసం చేసిన మతోన్మాది అమ్మవారి విగ్రహాన్నే లక్ష్యంగా చేసుకున్నాడు. దేవాలయంలో ఉన్న ఇతర వస్తువుల వద్దకు, హుండీ జోలికెళ్లలేదు. స్థానికులు చెబుతున్న దాని ప్రకారం గతంలో ఇదే ఆలయం ద్వారాన్ని ధ్వంసం చేసింది కూడా ఈ దుష్టుడే. ఇదే నిజమైతే ఒక దుండగుడు ఒక దేవాలయం ధ్వంసమే లక్ష్యాన్ని నిర్దేశించుకోవడాన్ని మానసికస్థితి సరిగ్గా లేదని అంటారా? మరో విచిత్రం- దుండగులను సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి పట్టుకున్నట్టు పోలీసులు చెబుతున్నారు. మరోవైపు ఘటన జరిగిన కొద్ది సేపటికే అక్కడికి చేరుకున్న స్థానిక ఎంఐఎం కార్పొరేటర్ తానే దుండుగులను గుర్తించి పోలీసులకు అప్పగించినట్టు చెప్పుకున్నాడు. ఇదే నిజమైతే పోలీసుల కంటే ముందే కార్పొరేటర్ నిందితుడిని ఎలా గుర్తించారో పోలీసులకు, ఆ కార్పొరేటర్‌కే తెలియాలి. ఘటనా స్థలం దేవాలయానికి సమీపంలో కార్పొరేటర్ ఇల్లు ఉండడంతో కొందరు హిందువులు ఆవేశంగా ఘటనపై ఆయనను ప్రశ్నించడానికి వెళ్తే వారు తనపై దాడికి ప్రయత్నించారని ఆయన పోలీసులకు ఫిర్యాదు చేయడంతోనే ఆయన నిజాయితీ బట్టబయలైంది. ఘటనపై పోలీసుల వద్ద నుండి సరైన సమాధానమే రాకపోవడమూ సందేహాలకు తావిచ్చేదే.

**హిందువుల మనోభావాలే లక్ష్యంగా దాడి**

అమ్మవారి విగ్రహాల ధ్వంసం చేయడానికి ఎంచుకున్న సమయాన్ని పరిశీలిస్తే దురుద్దేశాలు బయటపడుతున్నాయి. శ్రావణం. పవిత్ర సోమవారం, కష్ణాష్టమి. తెల్లారితే శ్రావణ మంగళవారం అమ్మవారిని మంగళగౌరిగా హిందూ మహిళలు పూజిస్తారు. శ్రావణంలో నిత్యం ఏదో ఉత్సవం జరుగుతూనే ఉంటుంది. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొనే హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా కుట్ర చేశారు. అంతేకాక త్వరలో వినాయక ఉత్సవాలు ప్రారంభం కాబోతున్నాయి. పాతబస్తీలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జరుగుతాయి. ఈ ఉత్సవాల సమయంలో ఉద్రిక్త వాతావరణం సృష్టించాలనేది వీరి మరో కుట్రగా కనిపిస్తున్నది. అంతేకాక రక్షాపురం పార్కులో ఇప్పటికే వినాయక మండపం ఏర్పాటును అడ్డుకున్న వీరికి, కాలనీలోని ఇతర ప్రాంతాలలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే వారిలో కూడా భయం సృష్టించడమే వీరి ధ్యేయం. తెలంగాణలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు కూడా ఈ ధోరణికి ఒక కారణం కావచ్చనే వాదన కూడా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం 'హైడ్రా' కింద నగరంలోని పలు అక్రమ కట్టడాలను నేలకూల్చుతున్న పరంపరలో ఎంఐఎం నేత ఓవైసీ కుటుంబానికి చెందిన భవనాలు కూడా నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. దీనిపై ఓవైసీ సోదరులు మాటల యుద్ధాన్ని మొదలుపెట్టి ప్రభుత్వాన్ని సున్నితంగా హెచ్చరిస్తున్నారు. 'హైడ్రా' అంశాన్ని మరుగు పరిచేందుకు పాతబస్తీలో అల్లర్లు రేపి పరోక్షంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఈ కుట్రకు తెరలేపారనే వ్యాఖ్యలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి.

హిందూ వ్యతిరేక శక్తులు ఎన్ని కుట్రలు చేసినా పాతబస్తీలోని హిందువులు ఐక్యంగా, ధైర్యంగా అడ్డుకున్నారు. రక్షాపురంలో ఆలయంపై దాడి జరిగిన నిమిషాల్లోనే స్థానికులతో పాటు వీహెచ్‌పీ, బజరంగ్ దళ, బీజేపీ, పలు హిందూ సంఘాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. అన్నివైపుల నుండి ఒత్తిడి తీవ్రమవడంతోనే పోలీసులు వెంటనే నిందితులను పట్టుకున్నారు. ఇలాంటివి జరిగిన తర్వాత మేల్కొనే కంటే ముందస్తుగానే కలిసికట్టుగా జాగ్రత్తపడితే హిందువులపై కన్నెత్తడానికే దుష్టశక్తులు జంకుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి దురదృష్టకర ఘటనలు పునరావృతం కాకుండా, సనాతన ధర్మాన్ని పరిరక్షించేలా ఆ పరాశక్తి హిందువులను జాగృతపరిచే విధంగా శక్తి సామర్థ్యాలు ఇవ్వాలని కోరుకుందాం.



**ఐ.వి.మురళీ కృష్ణ శర్మ**
సీనియర్ జర్నలిస్ట్

# వసుధైవ కు

'వసుధైవ కుటుంబకమ్'– విశ్వ మానవాళి అంతా ఒకే కుటుంబం అన్న ఉదాత్త లక్ష్యం. అదే భారతీయ సంస్కృతికి మూలం. ఈ లక్ష్య సాధన కోసం హిందూ స్వయంసేవక సంఘ్ (హెచ్ఎస్ఎస్) కృషి చేస్తోంది. ప్రస్తుతం 45 దేశాలలో హెచ్ఎస్ఎస్ శాఖలు నడుస్తున్నాయి. అమెరికా, కెనడా, కిన్యా, బ్రిటన్, జర్మనీ, మయన్మార్ ఇలా హిందువులు ఉన్న ప్రతి దేశంలోనూ శాఖలు జరుగుతున్నాయి. 1950వ దశకంలోనే కిన్యా రాజధాని నైరోబీలో మొదటి శాఖ ప్రారంభమైంది. క్రమక్రమంగా ఇతర దేశాలలో శాఖలను ప్రారంభించారు.

హిందువులు ఉపాధి అవకాశాలను వెతుక్కుంటూ ఆయా దేశాలకు వెళ్లారు. అక్కడి పరిస్థితులను అవగాహన చేసుకుంటూ తమ హిందుత్వ మూలాలను కాపాడు కుంటూ తాము పొందిన సంస్కారాలను తోటి హిందువులకు అందజేయడానికి హిందు స్వయం సేవక సంఘ్ శాఖలను ప్రారంభించారు. వీరు భారత్‌లో ఆర్ఎస్ఎస్‌లో చేరి స్వయం సేవకులుగా శిక్షణ పొందినవారే. ఇక్కడ శాఖలు నడుస్తున్న తీరులోనే ఆయా దేశాలలో శాఖలు నడుస్తున్నాయి. అయితే అవి ప్రతీవారం ఒకసారి... కుటుంబ సభ్యులు అందరూ పాల్గొనే విధంగా నడుస్తాయి.

గత ఫిబ్రవరి నుంచి సుమారు ఆరుమాసాల పాటు నేను, నా శ్రీమతి సుధామణి మా ఇద్దరు అమ్మాయిల కుటుంబాలతో గడపడానికి కెనడా, అమెరికా వెళ్లాం. అప్పుడే అక్కడి శాఖలను సందర్శించే అవకాశం లభించింది.

కెనడాలోని నోవాస్కోటియా రాష్ట్ర రాజధాని 'హెలీఫోక్స్' పట్టణంలో మా పెద్దమ్మాయి కుటుంబం ఉంది. అక్కడికి వెళ్లాక ఆ పట్టణంలో జరిగే హెచ్ఎస్ఎస్ శాఖకు మూడుసార్లు హాజరయ్యాం. ప్రతీ శనివారం ఉదయం గంటన్నరపాటు శాఖ జరుగుతుంది. శాఖలో బాలలు, బాలికలు, యువకులు, యువతులు, గృహిణులు కూడా పాల్గొంటున్నారు. ఒక కమ్యూనిటీ హాలును ఏడాదిపాటు అద్దెకు తీసుకొని శాఖలు నిర్వహిస్తు న్నారు. మన శాఖల మాదిరిగానే అన్ని కార్యక్రమాలు – సూర్యనమస్కారాలు, ఆసనాలు, ఆటలు, శ్లోకాలు, చిన్న చిన్న నీతి కథలు, చర్చలు, గోష్ఠి... అన్ని జరుగు తాయి. చిట్టచివరగా సంస్కృతంలో ప్రార్థన ఉంటుంది. ప్రార్థన ఇక్కడ కన్నా భిన్నంగా... విశ్వమానవాళి శ్రేయస్సును కాంక్షిస్తూ ఉండటం గమనార్హం. హెలిఫాక్స్ పట్టణంలో జరిగిన ఉగాది ఉత్సవంలో పాల్గొని డాక్టర్ హెడ్గేవార్ జీవిత విశేషాలను మిగిలిన సభ్యులతో కలసి పంచుకునే సదవకాశం కూడా నాకు లభించింది.



అమెరికాలోని ఒహాయో రాష్ట్ర రాజధాని కొలంబస్‌లో మా చిన్నమ్మాయి కుటుంబం ఉంది. ఈ పట్టణంలో రెండు శాఖలు నడుస్తున్నాయి. ఆ శాఖలను సందర్శించినప్పుడు అనిర్వచనమైన ఆనందం పొందగలిగాను.

## సంస్కృతి పరిరక్షణ

భారతీయ సంస్కృతి పరిరక్షణ కోసం అక్కడి భారతీయులు కృషిచేస్తున్నారు. కెనడాలోని హెలిఫాక్స్ నగరంలో హిందూ దేవాలయం సందర్శించాం. అక్కడ నిర్వహించిన సామూహిక సత్యనారాయణ వ్రతంలో పాల్గొన్నాం. స్థానిక 'మాటా' – మేరిటైమ్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి, ఉగాది వేడుకల్లో పాల్గొన్నాం. హెలిఫాక్స్ పట్టణాలలో సుమారు ఐదు వందల తెలుగు కుటుంబాలు ఉన్నాయి. అదే విధంగా మన దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చినవారు కూడా సంస్కృతి పరిరక్షణలో భాగస్వాములవు తున్నారు. కెనడాలోని టొరంటో, మాంట్రియల్, కేలిగెరి తదితర పట్టణాలలో కూడా హిందూ దేవాలయాలు ఉన్నాయి. అక్కడ జరిగే హిందూ ఉత్సవాలు, పండుగలలో భారతీయులు పాల్గొనటం విశేషం.

## అమెరికాలో హిందూ దేవాలయాలు

అమెరికాలోని అన్ని పట్టణాలలో హిందూ దేవాల యాలను నిర్మించారు. పిట్స్‌బర్గ్ పట్టణంలో 1976 సంవత్సరంలోనే శ్రీ వెంకటేశ్వర దేవాలయం నిర్మించారు.



అమెరికాలో పథసంచలన్



కెనడాలో ఓ నగరంలో సాంఘిక్

# టుంబకమ్



వేదుల నరసింహం, సీనియర్ జర్నలిస్ట్

ప్రతి పట్టణంలో బాలాజీ, సాయిబాబా, హనుమాన్, శివాలయాలు నిర్మించి అన్ని విధాలుగా సంప్రదాయ బద్ధంగా పూజలు, ఇతర ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల అనేక పట్టణాలలో స్వామి నారాయణ్ పంథకు చెందిన అక్షరధామ్ ఆలయాలను కూడా నిర్మించారు. న్యూజెర్సీ రాష్ట్రంలో నిర్మించిన అక్షరధామ్ ఆలయం ప్రపంచంలోనే అతి పెద్దది కావడం గమనార్హం. ఇస్కాన్ ఆలయాలు కూడా అన్ని నగరాలలో ఉన్నాయి.

గత అర్ధశతాబ్దంపైగా ఆయా దేశాలలో హిందూ సంస్థలు చేసిన కృషి ఫలితంగా స్థానికుల జీవనశైలిపై చక్కటి ప్రభావం చూపుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయం 'వేదపఠనం' మనం గమనించాం. అన్ని ఉత్సవాలకు స్థానిక నేతలు, ఉన్నతాధికారులు హాజరై భారతీయ సంస్కృతిపై ప్రశంసలు కురిపిస్తున్నాయి.

**చికాగో నగరంలో వరల్డ్ కల్చర్ సెంటర్**

అమెరికాలోని చికాగో నగరంలో 1893 సెప్టెంబర్ 11వ తేదీన జరిగిన సర్వమత మహా సభలో వివేకానంద స్వామి 'హిందూ సింహగర్జన' చేసి ప్రపంచం దృష్టిని ఆకర్షించిన విషయం తెలిసిందే. ప్రపంచ సర్వమత సభ జరిగిన ఆ ప్రదేశంలో నేడు అతి పెద్ద సాంస్కృతిక కేంద్రం వరల్డ్ కల్చర్ సెంటర్ ఏర్పాటైంది. ఆ కేంద్రంలో సనాతన భారతీయ సంస్కృతితోపాటు ఇతర సంస్కృతులను అన్నిటినీ ప్రతిబింబించే రీతిలో అనేక విభాగాలను ఏర్పాటు చేస్తారు. ఆ సాంస్కృతిక కేంద్రం పూర్తిగా సందర్శించటానికి కనీసం నాలుగైదు గంటలు పడుతుంది. ఆ కేంద్రం కింది అంతస్తులో స్వామి వివేకానందకు అంకితం చేస్తున్నట్లు ఒక శిలాఫలకం, స్వామీజీ సందేశం ఏర్పాటు చేశారు.

ఈ వరల్డ్ కల్చర్ సెంటర్ ఉండే రోడ్డుకు 'స్వామి వివేకానంద మార్గ్'గా నామకరణం చేశారు.

**సామాజిక జీవనం**

ఉపాధి కోసం, చదువుకోసం అమెరికా, కెనడా దేశాలను సందర్శిస్తున్న భారతీయులు, తెలుగువారు అక్కడ చక్కగా రాణిస్తున్నారు. సాఫ్ట్‌వేర్‌తోపాటు ఇంజనీరింగ్, వైద్యరంగంలోనూ వాణిజ్యరంగం లోనూ నిలదొక్కుకుని తమ ప్రభావాన్ని చాటుతున్నారు.

ప్రతీ పట్టణంలో ఇండియన్ స్టోర్స్, రెస్టారెంట్లు ఉన్నాయి. అందువల్ల గతంలో మాదిరిగా కాకుండా నేడు అక్కడ మన పట్టణాలలో దొరికే అన్ని వస్తువులు దొరుకుతున్నాయి. అదేవిధంగా ఇండియన్ రెస్టారెంట్లు స్థానిక ప్రజలను కూడా ఆకట్టుకుంటున్నాయి. అమెరికన్ ప్రజలు భారతీయ రుచులు ఆస్వాదిస్తున్నారు. అనేక ఇండియన్ రెస్టారెంట్లలో 25శాతం మంది స్థానికులే కనిపించటం విశేషం.

**రాజకీయాలపై ప్రభావం**

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో భారతీయుల ప్రభావం బాగానే ఉందని చెప్పవచ్చు. త్వరలో జరుగబోయే దేశాధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిస్ భారతీయ మూలాలు ఉన్న వ్యక్తి అన్నది తెలిసిందే.

రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన వైస్‌ప్రెసిడెంట్ అభ్యర్థి జె.డి.వాన్స్ తెలుగు మూలాలు ఉన్న అమ్మాయి ఉషా చిలుకూరిని వివాహం చేసుకున్న విషయం విదితమే. అధ్యక్ష



ఎన్నికల బరిలో నిలిచిన ఇరువురు అభ్యర్థులూ తమకు ప్రవాస భారతీయుల మద్దతు ఉందని ప్రచారం చేసుకుంటున్నారు. మన దేశంలో మాదిరిగానే ఎన్నికల హామీలను గుప్పిస్తున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు గెలిచినా భారతీయులకు అనుకూలంగా వ్యవహరించక తప్పదు.

**కొసమెరుపు**

అత్యాధునిక వసతులు, పరిశుభ్రమైన వాతావరణం ఉన్న ఉత్తర అమెరికాలో వ్యక్తిగత భద్రత అంశం ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోంది. ఫ్రీ గన్ కల్చర్ కారణంగా ఎక్కడ ఏ ఉన్మాది కాల్పులు జరుపుతాడో అన్న భయం అక్కడి ప్రజలను నిరంతరం వెంటాడుతూనే ఉంటుంది. సమాజం అంతా ఒకే కుటుంబం అన్న భావన లోపించడమే దీనికి కారణం కావచ్చు. ★



ప్రవాసుల నృత్య కళాభిమానం

ఇద్దరు రచయిత్రులను ఇప్పుడు మనం గుర్తు చేసుకుని తీరాలి.

ఒకరు – గోవిందరాజు సీతాదేవి. మరొకరు – శివరాజు సుబ్బలక్ష్మి.

ఇద్దరి పేర్లలోనూ 'రాజు'. రచనా వ్యాసంగాన ఉభయులూ మహారాణులే! అప్పట్లో వారి ప్రతీ రచనా అంతగా వెలిగింది.

ఎన్నెన్నో కథలు రాశారు. నవలలు రచించారు.

పొందిన పురస్కారాలు, అందుకున్న సత్కారాలు లెక్కకు మిక్కిలి.

సెప్టెంబరు అనగానే ఇద్దరూ మనోనేత్రాల ముందు నిలుస్తారు. మనో యవనిక మీద ప్రత్యక్షమవుతారు. 'చదువరులారా! బహుపరాక్' అని కలం హెచ్చరికలు జారీచేసింది ఈ నెలలోనే.

ప్రత్యేకించి వీరు చూపు సారించింది పాఠకుల మీదనే. 'ఏది చదవాలో నిర్ణయించుకోవాల్సింది మీరే! మీ ఆ నిశ్చయానికి వెన్నుదన్ను సంప్రదాయ, ఆధునికతలను జోడించిన రచయిత్రులే' అనేలా వ్యవహరించారిద్దరూ.

మరింత వివరంగా గుర్తు చేసుకుందాం.



శివరాజు సుబ్బలక్ష్మి


# ఇద్దరూ రచనల

అమ్మ, గోరంత దీపం, జీవన సంగీతం... ఈ శీర్షికల్లో సంప్రదాయతత్వం ప్రతిఫలిస్తుంది. ఈ కాలపు పిల్లలు ఇంతే, కొత్త బంధం, చట్టాన్ని గౌరవించాలని తెలుసు కానీ... ఈ పేర్లున్న రచనల్లో ఆధునికత ధ్వనిస్తుంది.

'తాతయ్య గర్ల్‌ఫ్రెండ్'.. నవలలో అత్యాధునికత పరిమళిస్తుంది. ఇవన్నీ గోవిందరాజు సీతాదేవి సృష్టి.

తెలుగునాట కృష్ణాజిల్లా ప్రాంతం తన స్వస్థలం. అస్తమయం దశాబ్దం కిందట హైదరాబాద్‌లో, దాదాపు 82 వసంతాల జీవితకాలం.

మూడొందలు దాకా కథలు, ఇరవైకి పైగా నవలలు రాశారన్న సమాచారం ఉన్నప్పటికీ; వాస్తవ సంఖ్య అంతకుమించే ఉంటుంది. ఎందుకంటే, ప్రచురితం కావాల్సిన రచనలూ ఇంకా అనేకం ఉన్నాయి కాబట్టి.




'అంతరాత్మ' అని ప్రచురిత కథ ఒకటుంది. పైకి చూస్తే – ఆధ్యాత్మిక, తాత్విక, మానసిక రీతిగా అనిపిస్తుంది. కానీ–లోలోపల మాత్రం దాంపత్య బంధమే కీలక ఇతివృత్తం.

'నాకో చిన్న ఉద్యోగం కావాలి జలజా! నీ దగ్గర ఉండి ఈ ఊళ్లో ఎక్కడన్నా ప్రయత్నిస్తాను. నాకు ఉద్యోగమనేది చాలా అవసరం' అంటుంది మిత్రురాలు. అటు తర్వాత పరిణామాలు ఎంత వేగంగా మారాయన్నదే ఉత్కంఠ. కథనం, శైలిపరంగా మచ్చుకు...

మానవ జీవితం క్షణభంగురం. ఇది తెలుసుకోవడం ప్రతివారికీ అవసరం. అంతరాత్మను చంపేసుకోకుండా బతకం ఇంకా అవసరం!

ఇలా సులువైన మాటలతో, అర్థమయ్యే భావాలతో సాగిపోతాయి సీతాదేవి రచనలన్నీ.

'చెల్లీ! రైలెక్కు కమ్మా!!' ఇది మరో కథ. దీని ఎత్తుగడ ఎంత చదివించేలా ఉందో చూడండి.

కుటుంబరావు కుంటి పడక కుర్చీలో కూర్చుని కళ్లజోడు సరిచేసుకుంటూ ఇంటాయన జాలి తలచి ఇచ్చిన దినపత్రికని ఆత్రంగా చదవబోతూ... తల తిప్పి చూడకుండానే... 'నిన్నే ఓసారి ఇలా తగలడు' అన్నాడు.

ఈ తొలి వాక్యంతోనే కుటుంబరావు నైజమేమిటో చదువరికి తెలిసిపోతుంది.

'ఏమిటా గావుకేకలు, నేను డన్‌లప్ పరుపుమీద నిద్దరోతున్నానా' అంటూ వచ్చింది భార్య లక్ష్మీ నర్సు. ఆవిడ ప్రతీ మాటా–భర్త అడ్డదారుల్లో డబ్బు సంపాదించలేని 'చవట' అనే ధ్వనితో వినిపిస్తుంటుంది.

ఈ విధంగా ప్రతీ వాక్యాన్నీ పదాన్నీ సందర్భశుద్ధితో రాయడమే సీతాదేవి ప్రత్యేకత.

ఆకట్టుకునే ధోరణి ఇంతగా ఉంటే, పాఠకులు చివరిదాకా చదవకుండా ఎలా ఉంటారు?

ఇంతకీ ఎవరా చెల్లి? రైలెక్కు వద్దని అనడంలో ఉద్దేశమేమిటి? వీటన్నింటినీ తెలుసుకునేందుకు ఎంతో ఉత్సుకత చూపుతారు చదువరులు (ఈ కథ ప్రచురితమై ఇప్పటికి సరిగ్గా అర్ధశతాబ్ది).

థ్రిల్ అనే ఆంగ్ల శీర్షికతో ఆధునిక కథను రాశారామె. ఇది 1983 నాటి మాట. ఇందులో సంభాషణ ఎలా ఉందంటే....


'అవును! నా మనవడే దొంగతనం చేశాడు. దొరలా పెంచుతున్నా ఆ పని చేశాడు. ఎందుకూ? తల్లిదండ్రుల ఆత్మీయత కరువైందా? లేదు. దరిద్రమా కాదు. తన అవసరాలు తీరకనా? అదీ కాదు. అజ్ఞానమా? అది కూడా కాదేమో. మరెందుకు? ఎందుకు చేశాడు దొంగతనం? వాడి మాటల్లోనే చెప్పాలంటే....?

ఈ రకంగా కొనసాగుతుంది కథన విధానమంతా.

'దేవుడు బతికాడు, రానిక నీ కోసం, ఆశల వల' వంటి రచనలూ గోవిందరాజు సీతాదేవి కలం బలాన్ని చాటి చెప్తున్నాయి. అవును మరి. తాను యద్దనపూడి సులోచనారాణి సోదరీమణి.

జీవనజ్యోతిని వెలిగించే చమురు... డబ్బు కాదు. అనురాగ ధార అంటారు ఒకచోట. కుటుంబ సభ్యుల మధ్య ఉండాల్సిన బంధాన్ని అంత బాగా విశదపరిచారు.

2014 సెప్టెంబరు 11న ఆమె వెళ్లిపోయారు. తన రచనలతో ఇప్పటికీ మనతోనే ఉన్నారు.



గోవిందరాజు సీతాదేవి

# ఇద్దరే!.. రాణులు..

పాఠకులను తనతో పురోగమింపచేసిన మేటి సీతాదేవి.

రాయడంతోపాటు చిత్రాలు గీయడంలోనూ సాటిలేని వనిత శివరాజు సుబ్బలక్ష్మి. పుట్టింది సెప్టెంబరు 17న. సాహితీవేత్త బుచ్చిబాబుతో వివాహం.

గృహలక్ష్మి స్వర్ణకంకణం, తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిభా పురస్కారం, నాటి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ పురస్కృతి ఆమెను ఏరికోరి వరించాయి.'

తన కథల సంకలనాల్లో ప్రధానంగా చెప్పాల్సింది 'కావ్యసుందరి' గురించే. అదృష్టరేఖ నవలతోనూ సుప్రసిద్ధులయ్యారు.

అన్నట్లు... ఇది ఆమె శతజయంతి వసంత సందర్భం. తెలుగువారి భాగ్యం. బెంగళూరులో ఉండటంతో, కన్నడవాసుల అభిమాన భాగ్యాన్నీ అందుకున్నారు.

'తీర్పు, మగత జీవిత చివరిచూపు, ఒడ్డుకు చేరిన ఒంటి కెరటం, మనోవ్యాధికి మందుంది, నీలంగేటు అయ్యగారు...' ఇంకా ఎన్నెన్నో వెలయిం చారు ఆమె. ఎందరెందరో ప్రసిద్ధుల ప్రస్తావనలూ చేశారు. జ్ఞాపకాలన్నింటినీ పంచి పెట్టారు. తన ఇంటిని సరస్వతీ నిలయంగా తీర్చిదిద్దుకున్నారు.

ఎనిమిదన్నర దశాబ్దాల వయసులోనూ పరంపరగా రాస్తూ వచ్చారు. ప్రచురణకు పంపింది మాత్రం కొన్నింటినే!

ఉత్సాహానికి చిరునామాలా ఉండేవారు. రాసినా, బొమ్మలు వేసినా తనదైన ముద్రనే కొనసాగించారు. అచ్చమైన భావసంపద. అమ్మాయిల అంతరంగ మథనానికి అక్షర రూపమిచ్చారు.

'మట్టిగోడల మధ్య గడ్డిపోచ' మరో రచన. కాలం వేసిన ఎగుడు దిగుడు బండలమీద జీవితం సాగుతోంది వంటి వర్ణలు చేశారు.

తొమ్మిదిన్నర దశాబ్దాల వయసులో 'తరలివెళ్లిన' భర్త బుచ్చిబాబు జ్ఞాపకాలనూ పాఠక లోకానికి అందించారు. సంస్కృతం, ఆంగ్లం, ఇతర భాషా సాహిత్యాలను ఆయన నుంచే పుష్కలంగా అంది పుచ్చుకున్నారు.

వృద్ధాప్య సమస్యల గురించి అంతకుముందు ఎవరో ప్రస్తావిస్తే 'వయసు అనేది గణాంకం మాత్రమే. ఉండాల్సింది మనసు, అందులో శక్తి' అంటూ భావస్ఫూర్తితో బదులిచ్చారు సుబ్బలక్ష్మి.

ప్రకృతిని, మానవ ప్రకృతిని ఇష్టంతో అధ్యయనం చేశారామె. బుచ్చిబాబుతో కలిసి చిత్రించిన వందలాది వర్ణచిత్రాలను పుస్తకంగా రూపొందించి చదువరులకు, రసహృదయులకు సమర్పించారు.

మరుగుపడిన ఆత్మీయత, మూతపడని కన్ను వంటి శీర్షికలు ఆమె పరిశీల నాసక్తి, పరిశోధనా శక్తిని చాటి చెప్తాయి.

'అప్పట్లో ఇప్పట్లా మనుషుల్ని డబ్బుతో విలువ కట్టేవారు కాదు, సామాన్యులను కూడా ఆప్యాయంగా ఆదరించే మంచి మనసులు. తన ఘనతను మరచి మరీ దరికి చేర్చుకునేవారు.'

నిత్యసత్యాలే కదా ఈ అన్నీ!

మూడు దశాబ్దాల కాలంలో తెలుగునాట కలిగిన పరిణామాలన్నింటినీ జ్ఞాపకాలుగా వెల్లడించారామె. ఆ పరామర్శనే పుస్తకరూపంగా చూడవచ్చు మనం.

ఏ అంశాన్నయినా అక్షరబద్ధం చేయటం ఆమె నుంచే నేర్చుకోవాలి. సాటివారి వ్యక్తిత్వాలను ఎంతో తెలివిగా అంచనావేసేవారు. అక్షరీకరించేవారు కూడా.

కాలం మారింది. మారుతోంది. మారుతూనే ఉంటుంది. మనస్తత్వాలు మారాయా, మారుతు న్నాయా, మారతాయా? ఈ ప్రశ్నలకు జవాబులనీ ఆమె ఇచ్చారు.

ఎందరెందరో సాహితీమూర్తులు వారి ఇంటిని దర్శించేవారు. ఆ జ్ఞాపకాలన్నింటినీ అక్షరబద్ధం చేశారు సుబ్బలక్ష్మి. ఆ తీరూ తెన్నూ చదువరులను అలరిస్తూనే ఉంది.

క్రియాపరత్వం, సృజనశీలతకు తాను మారు పేరు. తాత్వికత ఉన్నప్పటికీ, అంతకుమించిన ఆచరణాత్మకత, సాహిత్య, చిత్రలేఖనలతో పాటు సంగీతంలోనూ అభినివేశం ఉండేది.

మరో విలక్షణత–శివరాజు సుబ్బలక్ష్మిలోని పఠన

మూడు దశాబ్దాల కాలంలో తెలుగునాట కలిగిన పరిణామాలన్నింటినీ జ్ఞాపకాలుగా వెల్లడించారామె. ఆ పరామర్శనే పుస్తకరూపంగా చూడవచ్చు మనం.
ఏ అంశాన్నయినా అక్షరబద్ధం చేయటం ఆమె నుంచే నేర్చుకోవాలి. సాటివారి వ్యక్తిత్వాలను ఎంతో తెలివిగా అంచనావేసేవారు. అక్షరీకరించేవారు కూడా.

శీలత. విస్తృతంగా చదివారు. విస్తారంగా ఆలోచనలు సాగించారు.

పాత్రల పరిశీలనతో ఆరితేరారు. విస్పష్ట అభిప్రాయాలకు పట్టం కట్టారు. ఎంత వైవిధ్యం ఉండాలో అంతటి వైవిధ్యాన్నీ తన రచనల్లో ప్రతిఫలింప చేశారు.

నక్షత్రం తాను వెలుగుతుంది. ఆ వెలుగునే చుట్టూతా విస్తరింపచేస్తుంది. దంపతులూ అదే విధంగా ఉండాలి. ఆ జాడలతోనే జీవితాలు పరిపూర్ణమవుతాయి. సుబ్బలక్ష్మి దంపతులే ఉదాహరణలు.

ఆమె అనుభవాలు సుదీర్ఘాలు. జ్ఞాపకాలు అసంఖ్యాకం. వాటన్నింటినీ పుస్తకంగా తేవడం సాహసమే. ఆ సాహసిక ప్రవృత్తితోనే ముందు నిలిచారామె.

పల్లెల పంట పొలాలు, నగరాల ఆకాశభవనాలు. ఆ అంతరాలనీ తరచి చూడగలిగారు. చూసినవాటిని రాశారు. రాసినవాటిని పుస్తక రూపానికి తెచ్చారు. అందుకే ఆ జ్ఞాపకాలు, వ్యాపకాలు ఈనాటికీ పాఠక ప్రపంచాన్ని ఆకర్షితం చేస్తున్నాయి.

కళకోసమే పుట్టి, కళతోనే పెరిగి, ఆ కళనే జీవితంగా మలుచుకున్న ప్రతిభాశాలిని తాను.

అందువల్లనే–సాహితీ కళామూర్తులైన సీతాదేవిని, సుబ్బలక్ష్మిని గుర్తు చేసుకోవాలి. చదువరులు ఏం చదవాలో, జాగ్రత్తలు ఎందుకు తీసుకోవాలో, వాటివల్ల ఫలితమేమిటో నిర్దేశించారు ఆ ఇద్దరూ! రచనల రాణులు.



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్



# దేశ హితమే లక్ష్యంగా

భారతీయ వాస్తవ చరిత్రను, వారసత్వాన్ని, అస్తిత్వాన్ని, జాతి ఐక్యత, సమగ్రతను పరిరక్షించేం దుకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సమయానికి అనుకూలమైన పద్ధతులను ఎంచుకుంటూ వస్తోంది. ఈ క్రమంలోనే వచ్చే ఏడాది శతాబ్ది ఉత్సవాలు జరుపుకోనున్న సందర్భంగా కేరళలోని పాలక్కడ్‌లో ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 2వరకూ ఏర్పాటు చేసిన ఆర్ఎస్ఎస్ సమన్వయ బైఠక్ శతాబ్ది ఉత్సవాల నిర్వహణ నుంచి, మహిళల రక్షణ, బాంగ్లాదేశ్ సమస్య, తమిళనాడులో మతాంతరీకరణ వరకూ విస్తృత అంశాలపై దృష్టి పెట్టి చర్చించింది. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో అఖిల భారత ప్రచార ప్రముఖ్ సునీల్ అంబేకర్ పై అంశాలను ప్రస్తావించడంతో పాటుగా విస్తృతమైన సామాజిక సంస్కరణలే లక్ష్యంగా రూపొందించిన 'పంచ పరివర్తన్' చొరవను ఆవిష్కరించారు.

సంఘ శతాబ్ది ఉత్సవాలకు కేంద్రమైన 'పంచ పరివర్తన్' పై సదస్సు కీలకంగా దృష్టి పెట్టి, దాని అమలుకు విధి విధానాలను చర్చించింది. ఇంతకీ ఏమిటీ పంచ పరివర్తన్?

**1. సాంస్కృతిక పునరుజ్జీవనం:** భారత జాతిని ఒకటిగా కలిపి ఉంచే సాంస్కృతిక వారసత్వాన్ని, విలువలను పునరుద్ధాటించి, ప్రోత్సహించడం.

**2. ఆర్థిక అభివృద్ధి:** దేశవృద్ధికి, స్థానిక సమాజాల మనుగడకు మద్దతునిచ్చే నిలకడైన ఆర్థిక కార్యకలాపాలను, పద్ధతులను ప్రోత్సహించడం.

**3. విద్యా సంస్కరణలు:** సమకాలీన అవసరాలు, విలువలతో మెరుగ్గా అనుసంధానమయ్యేలా విద్యా వ్యవస్థను మెరుగుపరచడం.

**4. సామాజిక సమరసత:** ఐక్యతపై దృష్టితో విభేధాలు సృష్టించగల సమస్యలను పరిష్కరించి, సామాజిక సామరస్యాన్ని, ఐక్యతను పెంపొందించడం.

**5. రాజకీయ సమగ్రత:** సమర్ధవంతమైన, న్యాయమైన పాలనను నిర్ధారించేందుకు ప్రభుత్వ పాలనలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం.

ప్రధానంగా పశ్చిమ బెంగాల్‌లో జరిగిన డాక్టర్‌పై అత్యాచారం కేసును కేంద్రంగా చేసి, మహిళల రక్షణ, భద్రతపై ఐదంచెల సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సదస్సు చర్చించింది.

బహుముఖ వ్యూహం ద్వారా మహిళల భద్రతను, రక్షణను పెంచేందుకు సదస్సు దిగువ పేర్కొన్న చర్యలను చర్చించింది.

**1. చట్టపరమైన చర్యలు:** మహిళలను హింస, వేధింపుల నుంచి కాపాడేందుకు కఠినమైన చట్టపర మైన చట్టాలు, వాటి సమర్ధవంతమైన అమలు అవసరాన్ని సదస్సు చర్చించి, నొక్కి చెప్పింది. కేవలం చట్టాలను చేయడమే కాకుండా, వాస్తవ రక్షణను అందించేందుకు వాటిని అమలు చేయడంపై కూడా దృష్టి పెట్టాలనే విషయాన్ని పట్టి చూపింది.

**2. సామాజిక చైతన్యం, కుటుంబ విలువలు:** మహిళల పట్ల మారుతున్న సామాజిక వైఖరుల ప్రాముఖ్యతను సదస్సు పట్టి చూపింది. మహిళలను రక్షించి, మద్దతునిచ్చే సానుకూల కుటుంబ విలువ లను బలపరుస్తూ, సామాజిక చైతన్యాన్ని, సున్నితీ కరణను ప్రోత్సహించేందుకు కృషి చేయాలని నిర్ణయించింది.

**3. విద్యా విలువలు:** పాఠశాలలు, కళాశాలల వ్యాప్తంగా పాఠ్యపుస్తకాలలో జెండర్ సెన్సిటివిటీ సమగ్రం చేయడంపై సదస్సులో చర్చించారు. ఈ విద్యా చొరవ, మరింత సమానమైన సమాజానికి పునాదిని నిర్మించేలా చిన్న వయసు నుంచే గౌరవం, సమానత్వాన్ని పెంపొందించడంపై ఈ చొరవ దృష్టి పెడుతుంది.

**4. ఆత్మరక్షణ కార్యకలాపాలు:** మహిళలను భౌతికంగా, మానసికంగా సాధికారం చేసే ఒక సాధనంగా విస్తృతంగా ఆత్మరక్షణ శిక్షణా కార్యక్రమా లను అమలు చేయడంపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమం ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాక సంభావ్య ముప్పులను ఎదుర్కొనేందుకు ఆచరణాత్మక నైపుణ్యాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

**5. అశ్లీల, లైంగిక అసభ్యకరమైన కంటెంట్ నియంత్రణ:** డిజిటల్, ఓటీటీ వేదికలపై అశ్లీల, లైంగికంగా అసభ్యకరమైన కంటెంట్‌ను నియం త్రించవలసిన విషయంపై దృష్టి పెట్టింది. మహిళల పట్ల సామాజిక దృష్టికోణంపై ఇటువంటి విషయాం శాలు చూపే ప్రతికూల ప్రభావాలను నివారించడం, నిర్మూలించడం ఈ చొరవ లక్ష్యం.

**చారిత్రిక మహిళామణులను స్మరించుకోవడం: అహల్యాబాయి హోల్కర్ - రాణీ దుర్గావతి**

త్వరలో జరుగనున్న ఈ చారిత్రిక మహిళా మణుల శతాబ్ది వేడుకలను సునీల్ అంబేకర్‌జీ ప్రస్తావించారు. అహల్యాబాయి హోల్కర్ త్రిశతాబ్ది జన్మదినోత్సవాలను, ఆమె సమాజ హితం కోసం చేసిన పనులను గుర్తిస్తూ కార్యక్రమాలను నిర్వహించ నున్నారు. అదనంగా, రాణి దుర్గావతి 500వ జయంతి ఉత్సవాలను వనవాసీ కళ్యాణ్ ఆశ్రమ్ ఇతర సంస్థల మద్దతుతో నిర్వహించనుందని చెప్పారు.

ఈ అంశాలతో పాటుగా సమన్వయ కృషితో ఆచరణాత్మక పరిష్కారాలపై దృష్టి పెట్టి, వివిధ ప్రాంతీయ సమస్యలను చర్చించింది.

**వయనాడ్ కొండచరియలు విరిగి పడడం:** వయనాడ్‌లో కొండ చరియలు విరిగి పడటంతో చోటు చేసుకున్న విధ్వంసక పరిణామాలపై చర్చ జరిగింది. అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవలసిన చర్యలతో పాటుగా, కొనసాగుతున్న పునరావాస, సహాయక చర్యలను చర్చించింది. వయనాడ్‌లో సంఘ్‌తో పాటుగా అనుబంధ సంస్థ సేవాభారతి చాలా చురుకుగా ఈ సహాయక చర్యలలో పాల్గొంటున్న సంగతి తెలిసిందే. భవిష్యత్తులో ఇటువంటి ముప్పును నివారించేందుకు విపత్తు సంసిద్ధతను, ప్రతిస్పందనను పెంచాలని పునరుద్ఘాటించారు.

**తమిళనాడు:** రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న మతాంతరీకరణ కార్యకలాపాలపై ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు,




# 'పంచ పరివర్తన్'

ఈ ప్రాంతం స్థిరంగా, భద్రంగా ఉండేలా నిర్ధారించేందుకు ప్రభుత్వ ఏజెన్సీలతో సమన్వయపూరిత కృషి చేయాలని సదస్సు పిలుపిచ్చింది.

**బాంగ్లాదేశ్:** బాంగ్లాదేశ్‌లో హిందువులు సహా మైనారిటీల పరిస్థితిని సదస్సు చర్చించింది. ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు, మైనార్టీల సమస్యలను పరిష్కరించేందుకు బాంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంతో భారత ప్రభుత్వం చర్చలు జరపాలని సదస్సులో పాల్గొన్న అనుబంధ సంస్థలన్నీ విజ్ఞప్తి చేశాయి.

'రాష్ట్ర సర్వోపరి' అన్న నినాదంతో సానుకూల సామాజిక మార్పును పెంపొందించే లక్ష్యంతో సామాజిక కార్యక్రమాలను అమలు చేసేందుకు ప్రణాళికలతో ఆర్ఎస్ఎస్ శతాబ్ది కేవలం వేడుకలకు పరిమితం కావడం లేదు.

సమన్వయ బైఠక్ సందర్భంగా బాంగ్లాదేశ్‌లో ఇటీవలి అధికార మార్పిడి అనంతరం జరిగిన ఘటనలపై తీవ్ర ఆందోళనను వ్యక్తం చేయడమే కాకుండా, అక్కడ హిందువులను, ఆలయాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని పిలుపిచ్చింది. తమిళనాడులో సామూహిక మతాంతరీకరణలపై ఆర్ఎస్ఎస్ గంభీరమైన వైఖరిని తీసుకుని, మతాంతరీకరణల కోసం దారిద్ర్యాన్ని దోపిడీ చేయవద్దని నొక్కిచెప్పింది.

వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడి విధ్వంసం సృష్టించినప్పుడు, ఆర్ఎస్ఎస్, సేవాభారతి చేస్తున్న ప్రశంసనీయ కృషిని బైఠక్ గుర్తించింది. ఈ కార్యక్రమాలను జనమ్ టివి, జాగృతి టివి కూడా విస్తృతంగా కవర్ చేయడం గమనార్హం.

రిజర్వేషన్లు, కుల గణన వ్యవహారాలను ఎంతో సున్నితంగా నిర్వహించ వలసిన అవసరాన్ని చర్చ పట్టి చూపుతూ, ఈ చర్యలు ఓటు బ్యాంకు రాజకీయా లకు పరికరాలుగా కాక అర్హమైన సమూహాలకు లబ్ధి చేకూర్చేలా ఉండాలని అభిప్రాయపడింది.

సమన్వయ బైఠక్ సెప్టెంబర్ 2 మధ్యాహ్నం ఆర్ఎస్ఎస్ సర్‌సంఘచాలక్ డా॥ మోహన్ భాగవత్ జాతీయ పురోగతిని సాధించడంలో ఈ పరివర్తనల ప్రాముఖ్యతను తన ముగింపు ఉపన్యాసంలో పునరుద్ఘాటించారు. కుల సమస్యలు, ఇతర సున్నితమైన అంశాలను ఆలోచించి, జాగ్రత్తగా పరిష్కరించాలి తప్ప అవి జాతీయ సమైక్యతను, సమగ్రతకు హాని కలిగించే రాజకీయ సాధనాలుగా ఉపయోగించరాదని హితవు పలికారు. ★

కవిత్వం

# రాధమ్మా!

నువ్వా మనిషివని
దానికి తెలియదు
మానవ సహజ ఆశలుంటాయని
ఇంకా గ్రహించలేదు
ఈ నేల మీద
నీకూ జీవించే హక్కు ఉందని
ఏనాడో మర్చిపోయింది

అందుకే
నిజాయతీకి ప్రాణపరీక్ష పెట్టింది
అంతమాత్రానికే నిందిస్తే ఎలా !?
సత్ప్రవర్తన చర్యల కింద
అప్పుడప్పుడు దేహాలు మృతదేహాలవుతుంటాయి
అంతదానికే అనుమానిస్తే ఎలా !?
క్రమశిక్షణ గుర్తొచ్చినప్పుడల్లా
ఎర్రసిరా ఒకరి పేరు రాస్తుంది
ఆదేశానుసారం
కొడవలి తన పనితనం చూపుతుంది
అంత దానికే ఎదిరిస్తే ఎలా !?
అది వాటి నియమం
వాటి సహజ తత్వం

రాధమ్మా !
త్యాగం శంకించబడింది
నమ్మిన సిద్ధాంతం
ఇంత ప్రేమగా ఉసురు తీసింది
నిన్ను రోడ్డు మీద
దిక్కులేని శవాన్ని చేసింది
అయినా ఏ కలమూ రాయదు
ఏ గళమూ పాడదు
ఉగ్రమూక హక్కులకోసం కొట్లాడుతారు గాని
ఏ మానవతావాది మాట్లాడడు
ఏ హక్కుల సంఘమూ నిలబడదు.

– నక్క హరిక్రిష్ణ



హైడ్రా.. హైదరాబాద్‌ను హడలెత్తిస్తోంది. కూల్చివేతలతో కలకలం సృష్టిస్తోంది. హఠాత్తుగా తెరపైకి వచ్చి.. హడావిడి చేస్తోంది. సామాజికంగానే కాదు.. రాజకీయంగానూ దుమారం రేపుతోంది. అక్రమ నిర్మాణాల యజమానుల్లో దడ పుట్టిస్తోంది. అయితే, మొదట్లో అందరితోనూ శభాష్.. అనిపించుకున్న హైడ్రా.. క్రమంగా ఆ ప్రతిష్టను కోల్పోతోంది. విమర్శలను మూటగట్టుకుంటోంది. దీర్ఘకాలిక ప్రణాళికతో.. సంస్కృతిని, కాలుష్య రహిత పర్యావరణాన్ని, పాతతరాల జ్ఞాపకాలను పదిలం చేసి.. ముందుతరాలకు కూడా జాగ్రత్తగా అందించాలన్న ఆశయం మంచిదే అయినా.. ఆ ఆశయం వెనుక అంతర్గత ఆలోచనలు, హస్తినశక్తులు ఉంటే మాత్రం ఆక్షేపణీయమనే చెప్పాలంటున్నారు విశ్లేషకులు.

# హైడ్రా లక్ష్యం కొంద

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలతో హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) ప్రత్యేక అధికారాలతో ఆవిర్భవించింది. వరదలకు పరిష్కారం చూపించేం దుకు, పాత చెరువుల వైభవాన్ని తిరిగి తేవడమే లక్ష్యంగా హైడ్రాను ఏర్పాటు చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు వరకు హైడ్రాను విస్తరించారు. హైడ్రాకు చైర్మన్‌గా సీఎం రేవంత్ రెడ్డి, కమిషనర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్ వ్యవహరిస్తున్నారు. ఒకప్పుడు చెరువులు, కుంటలతో విలసిల్లిన హైదరాబాద్ మహానగరం ఇప్పుడు ఆ కళను కోల్పోయింది. కాంక్రీట్ జంగిల్‌గా మారింది. చెరువులు కుచించుకు పోయాయి. నాలాలు కనుమరుగయ్యాయి. కేవలం కాంక్రీట్ నిర్మాణాలు తప్పితే ఏవీ కనిపించడం లేదు. చినుకు పడితే రహదారులు చెరువులను తలపిస్తు న్నాయి. చెరువులను ఆక్రమించి, నాలాలను మూసి వేయడంతో ఈ సమస్య ఏర్పడింది. దీంతో అక్రమ నిర్మాణాలు కూల్చేసే పనిలో హైడ్రా నిమగ్నమైంది.

**బయటకు తెలిసే సరికే కూల్చివేతలు సమాప్తం**

గత కొద్దిరోజులనుంచి హైదరాబాద్‌లోనే కాదు.. తెలంగాణ అంతటా ఎక్కడ చూసినా హైడ్రా గురించే హాట్‌హాట్ చర్చలు సాగుతున్నాయి. ఏ నలుగురు కలుసుకున్నా దీనిమీదే ముచ్చటించుకునే స్థాయిలో హైడ్రా యాక్షన్ కొనసాగుతోంది. హైదరాబాద్ మహానగరంలో చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ఏర్పాటైన హైడ్రా వ్యూహా త్మకంగా ముందుకు వెళ్తోంది. తెల్లవారుజామున ఆక్రమణల కూల్చివేతలు మొదలుపెట్టి రెండు రోజులైనా సరే మొత్తం భవనాలను నేలమట్టం చేసి గానీ సిబ్బంది వెనుదిరిగి రావడం లేదు. చెరువులు ఉన్న చోట, చెరువులకు సంబంధించిన బఫర్‌జోన్ ప్రాంతాల్లో, చెరువుల ఫుల్‌ట్యాంక్ లెవెల్ పరిసరాలకు హైడ్రా సిబ్బంది, అధికారులు చేరుతున్నారు. అవసర మైతే భారీ బందోబస్తును వెంట తీసుకెళ్తున్నారు. రాత్రి నిద్ర పోయిన వాళ్లు.. తెల్లవారి కళ్లు తెరిచేలో గానే హైడ్రా కూల్చివేతలు పూర్తి చేసేస్తోంది.

ఈ కూల్చివేతలను అడ్డుకునేందుకు పలువురు ప్రయత్నిస్తున్నారు. న్యాయస్థానం మెట్లు ఎక్కేందుకు చూస్తున్నారు. కానీ.. కోర్టుల్లో పిటిషన్ వేసే లోగానే హైడ్రా పని కానిచ్చేస్తోంది. ఒకవేళ న్యాయస్థానాలు స్టేలు ఇచ్చినా.. అప్పటికే కూల్చివేతల పర్వం పూర్తయి పోతోంది. సినీ హీరో అక్కినేని నాగార్జున ఎన్ కన్వెన్షన్ విషయంలోనూ ఇదే జరిగింది. తెల్లవారు జామున 5 గంటలకే రంగంలోకి దిగిన హైడ్రా ఎన్ కన్వెన్షన్‌ను నేల మట్టం చేసింది. ఈ వ్యవహారం బయటి ప్రపంచానికి తెలిసేసరికే.. పావు వంతు కూల్చివేతలు అయిపోయాయి. ఇక, నాగార్జున మేల్కొని హైకోర్టుకు వెళ్లి.. స్టే తెచ్చుకునే సరికి హైడ్రా తన పని పూర్తి చేసేసింది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేత తర్వాత హైడ్రాకు విపరీతమైన పబ్లిసిటీ వచ్చింది. సోషల్ మీడియాలో హైడ్రాపై ఓ స్థాయిలో చర్చలు సాగుతున్నాయి. కానీ, గత ప్రభుత్వంలో అధికారులు ఇచ్చిన అనుమతుల మేరకే తాము నిర్మించామని.. తప్పు తమది కాదంటూ, తమకు కనీసం సమయం ఇవ్వకుండా ఇంత దూకుడు అవసరమా? అని వాపోతున్నారు. పైగా న్యాయ పోరాటానికి కూడా సమయం ఇవ్వకుండా చేయడాన్ని నిరసిస్తున్నారు.

**అప్పుడు పాక్షికం.. ఇప్పుడు సంపూర్ణం**

కొన్నేళ్లుగా చూస్తే జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అధికారులు అక్రమ భవనాలు కూల్చివేతలు పాక్షి కంగా చేపట్టేవారు. కొన్ని గోడలను కూల్చివేయడం, స్లాబులకు రంధ్రాలు చేసి అక్రమ నిర్మాణాలు కూల్చివేశామని ప్రకటించేవారు. ప్రస్తుతం హైడ్రా చేపడుతున్న కూల్చివేతలు సాదాసీదాగా ఉండటం లేదు. ఎంతటి నిర్మాణాలనైనాసరే పూర్తిగా నేలమట్టం చేస్తున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఎర్రకుంట చెరువులో రెండు రోజులపాటు శ్రమించి 3 భారీ భవనాలను నేల మట్టం చేశారు. సుమారు రూ.10 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం శాస్త్రిపురంలోని బూమ్‌రుఖా ఉద్ దవాళ చెరువులో



అక్రమంగా నిర్మించిన పలు భవనాలు, ప్రహరీ గోడలను, అక్రమంగా వేసిన లేఅవుట్లను కూకటి వేళ్లతో పెకలించేశారు. చెరువు ఎఫ్‌టీఎల్‌కు సంబం ధించి పదెకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారు.

**మొదలుపెట్టారంటే నేలమట్టం చేసుడే**

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని దేవేంద్రనగర్ చెరువు బఫర్ జోన్‌లోని 51 అక్రమ నిర్మాణాల పునాదులను కదిలించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ తుమ్మిడికుంట చెరువులో అక్రమంగా నిర్మించిన ఎన్ కన్వెన్షన్‌ను ఆరు గంటలలో పూర్తిగా నేలమట్టం చేశారు. నెల రోజుల వ్యవధిలోనే హైడ్రా సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలోని ఆక్రమణలను తొలగించింది. ఇలా ఆక్రమణలకు సంబంధించిన జాబితాను సిద్ధం చేసిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



రేనా?





ఒక్కొక్కటిగా నేలమట్టం చేస్తూ కబ్జాదారుల గుండెల్లో వణుకు పుట్టిస్తున్నారు. ఎక్కడ, ఎప్పుడు కూల్చివేతలు మొదలు పెడతారో ఏ ఒక్కరికీ తెలియకుండా జాగ్రత్త పడుతూ నిబంధనలు అతిక్రమించి కట్టిన కట్టడాలపై ఉక్కు పాదం మోపుతున్నారు. హైడ్రా నుంచి కూల్చివేతలకు సంబంధించిన ముందస్తు సమాచారం బయటికి పొక్కకుండా జాగ్రత్త పడుతున్నారు. పెద్ద పెద్ద నిర్మాణాలను కూల్చాలని నిర్ణయానికి వచ్చిన తర్వాత ముందు రోజు రాత్రి సిబ్బందిని, యంత్రాలను సిద్ధం చేస్తున్నారు. వీరంతా ఎక్కడికి వెళ్లాలో ఆఖరి నిమిషం దాకా చెప్పడం లేదు. ఉదయమే కూల్చివేతల ప్రాంతాలకు తీసుకెళ్లి విరామం లేకుండా పనులు సాగిస్తున్నారు. హైడ్రాకు ఇంకా పూర్తి స్థాయిలో సిబ్బంది కేటాయింపు కాకపోవడంతో డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ సిబ్బందికి వంతుల వారీగా విధులను అప్పగిస్తున్నారు. వారంలో ఐదు రోజులు అక్రమ నిర్మాణాల తనిఖీ, వాటిపై ఉన్న ఫిర్యాదులు, కోర్టు వివాదాలు, ఇతర ముఖ్య అంశాలను పరిశీ లించి, ఆ తర్వాత శని, ఆదివారాల్లో కూల్చివేతల ప్రక్రియ చేపడుతున్నారు.

కూల్చివేతలకు ముందే చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లకు సంబంధించి జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్, నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖల అధికారులతో తనిఖీలు నిర్వహిస్తున్నారు. వారు ఇచ్చిన నివేదిక ఆధారంగా నోటీసులు జారీచేయడం లేదంటే, ఇప్పటికే నోటీసులు జారీచేసినా నిర్లక్ష్యంగా ఉన్న నిర్మాణాలపై నేరుగా కూల్చివేతలకు సిద్ధపడుతున్నారు. ఇక, తాజాగా హైడ్రా అధికారులు సికింద్రాబాద్ నడిబొడ్డున ఉన్న రాంనగర్‌పై పడ్డారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలోని అడిక్‌మెట్‌లో నాలాలను ఆక్రమించి నిర్మాణాలు చేశారంటూ.. వాటిని తెల్లవారు జామునుంచే కూల్చివేయడం ప్రారంభించారు. వాస్తవానికి ఈ నిర్మాణాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ చూసి వెళ్లిన రెండు రోజుల్లోనే కూల్చివేతలు చేపట్టారు. వాస్తవానికి సదరు నిర్మాణాల యజమానులు.. 'నోటీసులు ఇస్తారు లే.. అప్పుడు చూసుకుందాం..' అని భావించారు. కానీ.. ఉరుములు లేని వర్షంలా హైడ్రా ఒక్కసారిగా విరుచుకుపడింది. ఉదయం ఈ వార్త బయటకు వచ్చే సరికే నిర్మాణాల కూల్చివేతలు పూర్తయ్యాయి. అయితే.. ఈ వ్యవహారంపైనా మిశ్రమ స్పందన వస్తుండడం గమనార్హం. నాలాలు, చెరువులు, సరస్సులు ఆక్రమించుకుని కట్టుకున్నవారికి తగిన శాస్తి జరిగిందని కొందరు ఆనందం వ్యక్తం చేస్తుం దగా, తమకు అవకాశం ఇవ్వకుండానే ఇలా చేయడం ఏమిటి? అని యజమానులు అంటున్నారు..

**హైడ్రా మొగ్గు ఎవరివైపు?**

మరోవైపు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చెందిన విద్యాసంస్థల నిర్మాణాలు కూడా చెరువులను ఆక్రమించుకొని జరిగినవేనని విమర్శలు మొదలయ్యాయి. పాతబస్తీకి చెందిన ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ నిర్వహిస్తోన్న ఫాతిమా కాలేజీ కూడా పూర్తిగా చెరువులోనే కట్టారన్న ఆధారాలు బయటకు వచ్చాయి. వీటితో పాటు.. పలువురు ప్రజా ప్రతినిధులు, ఏకంగా కీలకస్థానాల్లో ఉన్న మంత్రులకు సంబంధించిన నిర్మాణాలపైనా తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. కానీ, హైడ్రా మాత్రం తాను అనుకున్నది చేసుకుంటూ వెళుతోంది. పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చెందిన అనురాగ్ యూనివర్సిటీని పరిశీలించిన అధికారులు నోటీసులు జారీ చేశారు. కానీ, ఎంఐఎంకు చెందిన ఒవైసీల ఆక్రమణలపై కిమ్మనడం లేదన్న విమర్శలు అప్పుడే ఓవైపు హైడ్రాను, మరోవైపు ప్రభుత్వాన్ని చుట్టు ముట్టాయి. తమ విద్యాసంస్థను కూల్చివేయొద్దని, అవసరమైతే తనపై బుల్లెట్లు కురిపించాలని, గతంలో మాదిరిగా తనను కత్తులతో పొడిపించినా పర్వాలేదని, విద్యాసంస్థ జోలికి మాత్రం రావొద్దని అక్బరుద్దీన్ ఒవైసీ మీడియా సాక్షిగా వేడుకున్నారు. అంటే, చెరువును ఆక్రమించుకున్నట్లు అక్బరుద్దీన్ అంగీకరించినట్లే అన్నది మాత్రం సుస్పష్టం. దీనిపై బీజేపీ నాయకులు ఫిర్యాదులు చేసినా, హైడ్రా మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం చర్చనీయాంశమవుతోంది. ఒక దశలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా, విద్యాసంస్థల జోలికి వెళ్లడానికి విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నామని వ్యాఖ్యానించారు. అదే నిజమైతే బీఆర్ఎస్ నేత పల్లా విద్యాసంస్థల వైపు ఎందుకు వెళ్లారన్నది విమర్శలకు తావిస్తోంది. అంటే.. హస్తిన పెద్దల ఒత్తిడితోనే ఒవైసీల వైపు హైడ్రా వెళ్లడం లేదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక.. అటువైపు చూస్తే కేటీఆర్‌కు చెందిన జన్వాడ ఫామ్‌హౌజ్ కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని అధికారులు నిర్ధారించిన తర్వాత కూడా హైడ్రా బుల్డోజర్లు అటువైపు చూడకపోవడం ఏంటన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఈ పరిణామాల నేపథ్యంలో పార్టీల మధ్య వైరం నాయకుల మీదకు మళ్లిందా?లేక నాయకుల మధ్య ముదిరిన యవ్వారం పార్టీలకు పాకిందా? అనేది తెలియదు గానీ హైడ్రా అంటేనే హడలెత్తిపోతున్నారు. ఎప్పుడేం జరుగు తుందో, ఎవరిపైన విరుచుకు పడు తుందోనని బెంబేలెత్తిపోతున్నారు. తామేం చేసినా లోకకల్యాణం కోసమే అన్నట్టుగా అధికార కాంగ్రెస్ సమాధానమిస్తోంది. అటు.. హైడ్రా వ్యవహారంపై అధికార కాంగ్రెస్, బీజేపీల మధ్య వైరం రోజురోజుకు తీవ్ర రూపం దాల్చుతోంది. ప్రతిపక్షాలు అధికార పక్షంపై ఆరోపణలు చేయడం సహజం. ఇప్పుడు తెలంగాణలో విచిత్ర పరిస్థితి నెలకొంది. అధికార కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే అని బీఆర్ఎస్ పార్టీ విమర్శిస్తుండగా.. కాంగ్రెస్ పార్టీతో బీఆర్ఎస్ అంటకాగుతోందని బీజేపీ నేతలు విమర్శల వర్షం కురిపిస్తున్నారు. ఈ విమర్శలే అతి విచిత్రంగా తోస్తున్నాయి.

**సుజాత గోపగోని**
**సీనియర్ జర్నలిస్ట్ 6302164068**

**ఆధునిక యుగంలో సమాచారం ఒక ఆయుధంగా మారింది. ఇందుకు ఫేస్‌బుక్‌, ఎక్స్‌, యూట్యూబ్‌, టెలిగ్రాం, వాట్సాప్‌లాంటివి మనం నిత్యం ఉపయోగించే యాప్‌లు వాహకాలు. కానీ, ఇవి రెండంచుల కత్తులు. నిన్నటివరకూ 'స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం' పేరుతో, 'మానవ హక్కుల' పేరుతో తూర్పు దేశాలకు పాఠాలు చెబుతూ వస్తున్న ఐరోపా దేశాలు ఇప్పుడు తాము చెప్పిన నీతులను తుంగలో తొక్కి అత్యంత ప్రాచుర్యం పొందిన టెలిగ్రాం యాప్‌ యజమాని పావెల్‌ దురోవ్‌ను ఫ్రాన్స్‌ ఆగస్టు 24వ తేదీన అరెస్టు చేయడాన్ని సమర్ధిస్తున్నాయి. ఈ చర్య ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేయగా, ఇది కేవలం చట్టపరమైన చర్య కాదని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రపంచ సమాచార ప్రసార, మార్పిడి వేదికలపై తమ గుత్తాధిపత్యం కోసం డీప్‌ స్టేట్‌ పన్నిన విస్తృత వ్యూహంలో ఇది కీలక ఎత్తుగడ మాత్రమే అని వారంటున్నారు.**

# భావ ప్రకటనపై పట్టుకోసం పోరు

ప్రపంచవ్యాప్తంగా టెలిగ్రాంకు దాదాపు ఒక బిలియన్‌ (వందకోట్లు)కు పైగా యూజర్లు ఉన్నారు. ఫేస్‌బుక్‌, యూట్యూబ్‌, వాట్సాప్‌, ఇన్‌స్టాగ్రాం, టిక్‌టాక్‌, వియ్‌చాట్‌ తర్వాత ఏడవ అతిపెద్ద సోషల్‌ మీడియా వేదిక టెలిగ్రాం. వాక్‌స్వేచ్ఛకు అనియంత్రిత పరికరమైన దీనిపై ఇప్పుడు తమ అజెండాను ప్రచారం చేసేందుకు యూఎస్‌లోనే ఈ వేదికను తయారు చేశాయనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో దీనిని యుఎస్‌ డీప్‌స్టేట్‌ ఉపయుక్త పరికరంగా చూసినప్పుడు, వారి అంతర్జాతీయ కథనాలపై పట్టుకు టెలిగ్రాం ముప్పుగా పరిణమించిందనే వాదనలు వినిపిస్తున్నాయి. కానీ, ఇటీవలి కాలంలో డిజిటల్‌ స్వేచ్ఛ విషయంలో యూరోపియన్‌ యూనియన్‌ మండిపడుతోంది. అందుకే, పావెల్‌ అరెస్టును ఒక వేరు ఘటనగా చూడలేం. ఇది వాక్‌స్వాతంత్ర్యంపై యుద్ధం తీవ్రతరం కావడానికి సంకేతంగానే చూడాలి. తాము ఎంపిక చేసిన సత్యాలను సవాలుచేసే వేదికలు ఏవైనా అణచివేయాలనే పట్టుదలతో డీప్‌స్టేట్‌ ఉన్నట్టు కనిపిస్తోందని విశ్లేషకులు అంటున్నారు.

**సిఐఎ ప్రణాళికా?**

టెలిగ్రాం వంటి వేదికకు తొలుత యుఎస్‌ స్టేట్‌ రూపురేఖలు ఇవ్వగా, సిఐఎ దీని ప్రణాళికను రచించిందిట. ఇంటర్నెట్‌ వినియోగం పరిమితంగా, ఖరీదైన వ్యవహారంగా ఉండి, కొద్దిమంది పెద్దలకు పరిమితమైనదనే స్వభావం కలిగి ఉన్నంతవరకూ ఇటువంటి ప్రోగ్రామ్‌లను సిఐఎ ఉపయోగించింది. ఈ ఛానెళ్లు విదేశాలలో రహస్య కార్యకలాపాలకు ఆదర్శ వేదికలుగా ఉండేవి. దాని ఎన్‌క్రిప్ట్‌ చేసిన మెసేజింగ్‌ వ్యవస్థ, దానిని విస్తృతంగా ఉపయోగించే వ్యక్తులు ఉండటంతో, అది ఇరాన్‌, రష్యా, బెలారూస్‌ వంటి దేశాలలో ప్రభుత్వాలను కూలదోసే కుట్రలకు చక్కటి పరికరంగా మారింది. తమ భౌగోళిక రాజకీయ లక్ష్యాలతో సమలేఖనం అయ్యే కథనాలను విపులీకరించేందుకు, అసమ్మతిని ప్రోత్సహించేందుకు తొలుత టెలిగ్రాంను ఒక మంచి పరికరంగా యుఎస్‌ నిఘా వర్గం పరిగణించిందనే వాదనా వినిపిస్తున్నది.

కానీ, ఇప్పుడు టెలిగ్రాంలోని అనియంత్రిత వాతావరణం కేవలం ఇతర దేశ ప్రయోజనాలను వ్యతిరేకించే కథనాలే కాక యుఎస్‌ ప్రయోజనాలను వ్యతిరేకించేవాటితో సహా అన్ని గొంతుకలు ప్రోత్సాహం పొందేందుకు అవకాశం కల్పించింది.

ఒక నియంత్రిత ప్రయోగంగా ప్రారంభమైన ఈ డిజిటల్‌ విప్లవం ఇంతై ఇంతింతై అన్నట్టుగా పెరిగి అందరిదీ అయింది. టెలిగ్రాం యూజర్లు సంప్రదాయ మీడియాను, ప్రభుత్వ సెన్సార్‌షిప్‌ను అధిగమించి సెన్సార్‌చేయని విషయాలను వ్యాప్తి చేస్తున్నారు. ప్రజలకు కొత్తగా లభ్యమైన ఈ వాక్‌స్వాతంత్ర్యం అనేది డీప్‌ స్టేట్‌కు పీడకలగా మారింది. అంతర్జాతీయ చర్చను నియంత్రించగలిగే వారి సామర్ధ్యాన్ని ఇది బలహీనపరిచింది. వారు తమ నియంత్రణపై పట్టుకోల్పోయారనడానికి దురోవ్‌ అరెస్టే సంకేతం. తమ ఇష్టానికి వ్యతిరేకంగా కాక స్వతంత్రంగా మారిన వేదికలను అణచివేసేందుకు వేసిన తొలి అడుగుగా దీనిని పరిగణించవచ్చు.

**దురోవ్‌ అరెస్టుపై అనుమానాలు..**

దురోవ్‌ను అరెస్టు చేసేందుకు టెలిగ్రాం చాట్‌ రూమ్‌లను మనీ లాండరింగ్‌, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు, బాలలపై లైంగిక అత్యాచారాలకు ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు చేశారు. అయితే, ఈ చాట్‌లన్నీ ఎన్‌క్రిప్ట్‌ అయినవి. పైగా ఈ విధంగా ఉపయోగించుకోమని ఆ సోషల్‌ మీడియా వేదిక ప్రచారం కూడా చేయడం లేదు.

కాగా, తమ నియమనిబంధనలకు లోబడి విషయాలను నియంత్రించడం లేదన్నది టెలిగ్రాంపై అధికారిక ఆరోపణ. అదే నిజమైతే, తమ నిబంధనలకు కట్టుబడనందుకు దానిని నిషేధించవచ్చు, కానీ సిఇఒను ఎందుకు అరెస్టు చేశారనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇప్పుడు ఫ్రాన్స్‌ భయమల్లా టెలిగ్రామ్‌ యాప్‌ ఎక్కడ రైటిస్టుల వైపు వాదనలను బయటపెడుతుందోననే. అందుకే, నేరపూరిత కార్యకలాపాలకు దోహదం చేశాడనే ఆరోపణలతో దురోవ్‌ను అరెస్టు చేశారన్న వాదన వాస్తవంలా కనిపించక మానదు.

**రష్యా ఆరోపణలు**

టెలిగ్రాం సిఇఒ పావెల్‌ దురోవ్‌ రష్యాలో జన్మించి, ఫ్రెంచి పౌరసత్వం స్వీకరించినవాడు. పుతిన్‌ వ్యతిరేకులు అతడి వేదికను ఉపయోగించి అసమ్మతిని వ్యాప్తి చేస్తున్నారంటూ ఆరోపణలు రావడంతో అతడు రష్యా నుంచి పారిపోయాడు. టెలిగ్రాం రష్యాకు వ్యతిరేకంగా ఉన్నంతకాలం ఎటువంటి సమస్య లేకుండా అది పని చేసేందుకు డీప్‌ స్టేట్‌ అనుమతించిందన్నమాట!

టెలిగ్రాం సిఇఒను అరెస్టు చేసినా అభియోగాలను లిఖితపూర్వకంగా మోపలేదు. అయితే, అతడిపై ఎప్పటికీ అభియోగాలు మోపరన్నది రష్యా అభిప్రాయం. ఈ అరెస్టు లేదా నిర్బంధం అన్నది డీప్‌ స్టేట్‌ ఒత్తిడి తంత్రంలో భాగమని రష్యా అనుమానించి, విమర్శిస్తోంది. మరొకరకంగా, చెప్పాలంటే ఉక్రెయిన్‌ యూజర్‌ చాట్‌ రూంలలోకి అనుమతి పొందడమే డీప్‌ స్టేట్‌ లక్ష్యమని రష్యా ఆరోపిస్తోంది. తమకిష్టుడైన జెలెన్‌స్కీకి వ్యతిరేకంగా సమాచారాన్ని నియంత్రించడం వారి లక్ష్యం కావచ్చు లేదా రష్యా అనుకూల సమాచార మార్పిడిని నిలిపివేయడం కోసం కావచ్చు, వారికి ఆ చాట్‌రూంలు కావాలి. గుర్తుతెలియని వ్యక్తిగా సిఇఒను నిర్బంధం/ అరెస్టులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అందుకే, జాతీయ భద్రత, ఇతర కారణాల ముసుగులో అసలు వాస్తవాన్ని దాచేశారు.

**వాక్‌స్వాతంత్ర్యం - డీప్‌ స్టేట్‌ ఆయుధమా?**

యుఎస్‌ స్టేట్‌ డిపార్ట్‌మెంట్‌ ఆయుధీకరించి ఉపయోగించినంత సమర్ధవంతంగా ఆన్‌లైన్‌ వాక్‌స్వాతంత్ర్యాన్ని ఎవరూ ఉపయోగించలేరేమో. వారు తమ విదేశాంగ విధాన ఆయుధాగారంలో భావ ప్రకటనా స్వేచ్ఛను ఒక పదునైన ఆయుధంగా

చేసుకున్నారు. ఒకనాడు అమెరికన్ ప్రజాస్వామ్యానికి మూల స్తంభంగా ఉన్న ఈ హక్కు ఇప్పుడు విదేశీ ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే పరికరంగా మారింది. తమకు వ్యతిరేకంగా ఇతర దేశాలలో ఇటువంటి వేదికల ద్వారా ప్రచారం జరుగుతున్నప్పుడు, ఆ దేశాలు సెన్సార్‌షిప్ చట్టాలను అనుసరించాలని డిమాండ్ చేయవలసిందిగా డీప్ స్టేట్ అమెరికాకు చెప్తుంది. తప్పుడు సమాచారాన్ని నిర్మూలించడం, నైతిక ప్రమాణాలను ప్రోత్సహించడమన్న ముసుగులో వారు డీప్ స్టేట్ భావనలను ప్రతిధ్వనించని గొంతు కను అణచి వేయాలని ఇతర దేశాలపై ఒత్తిడి తెస్తాయి.

అంటే, వారు ఎంతో గర్వించే స్వేచ్ఛలని చెప్పుకునే వాటి నోరుమూయించడానికి జరుగుతున్న ప్రయత్నాలకు ప్రభుత్వానికి పన్నులు కట్టే అమెరికన్లు తమకు తెలియకుండానే మద్దతు ఇస్తున్నారన్న మాట. అందుకే, 'సెన్సార్‌షిప్'పై ఇంత చర్చ జరుగుతోంది. భావ ప్రకటనా స్వేచ్ఛ పట్ల యుఎస్ ప్రభుత్వ పరస్పర విరుద్ధ విధానాలు, అభిప్రాయాలు ఎవరికైనా అయో మయాన్ని కలిగిస్తాయి. వారు నోటితో స్వేచ్ఛలను ప్రోత్సహించినా, విదేశాలలో ఉండేవారి స్వేచ్ఛలను చురుకుగా అణచివేస్తున్నారు. ఇదంతా కూడా భౌగోళిక రాజకీయాల నియంత్రణ కోసమే అన్నది నిర్వివాదం. తమ అంతర్జాతీయ హోదాను సవాలు చేయగల రైట్ వింగ్ లేదా జాతీయభావాలు కలిగిన నాయకులను నిలువరించడం కోసం ఈ వాక్ స్వాతంత్ర్యపు సంకెళ్లను డీప్‌స్టేట్ సమర్ధిస్తోంది. సమాచార ప్రవాహాన్ని నియంత్రించడం ద్వారా తమకు ఇష్టమైన కథనాలు, తమ ప్రయోజనాలు నెరవేర్చ గల విషయాలపై చర్చలే ఊపందుకునేలా డీప్ స్టేట్ నిర్ధారిస్తుంది.




**డీప్ స్టేట్ తంత్రానికి భారత్ లక్ష్యంగా మారిందా?**

ప్రస్తుతం భావ ప్రకటనా స్వేచ్ఛపై డీప్ స్టేట్ చేస్తున్న యుద్ధంలో ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యమైన భారత్ కీలక యుద్ధ క్షేత్రంగా మారింది. ఫేస్‌బుక్ యజమాని మార్క్‌జుకెర్‌బర్గ్ సహా సహా భారీ టెక్ కంపెనీలే ఇటీవలే అమెరికన్ కాంగ్రెస్‌లో ప్రమాణం చేసి మరీ యుఎస్ ఎన్నికలను ప్రభా వితం చేసేందుకు అసమంజసమైన సెన్సారింగ్ డిమాండ్లు యుఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ చేసినప్పుడు, వారికి అనుగుణమైన విషయాలను వ్యాప్తి చేసి, వ్యతిరేక విషయాలను అణచివేయడం ద్వారా తాము వారికి సహకరించి, ఎన్నికలలో జోక్యం చేసుకున్నా మని అంగీకరించాయి. ఇదే భారత్‌లో కూడా జరిగింది.

భారతదేశంలో 2024 సార్వత్రిక ఎన్నికలలో కూడా యుఎస్‌లో తరహా వ్యూహాలనే ఉపయోగిం చారు. మోడీకి అనుకూల, జాతీయవాద విషయాం శాలను సోషల్ మీడియా ఆల్గోరిథమ్‌లు అణచి వేశాయి. కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన కథనాలను ప్రోత్సహించాయి. సమాచార వ్యాప్తి పేరుతో ఎక్స్, ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్ వంటి యాప్‌లన్నీ కూడా ఈసారి భారత్‌లో జరిగిన ఎన్నికలలో జోక్యం చేసుకున్నాయన్నది సుస్పష్టం. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండీ కూటమి అబద్ధపు ట్వీట్లను, యూట్యూబ్ వీడియోలను ఎక్కువగా కనిపించేలా చేయడమే కాదు, బీజేపీ అనుకూల వీడియోలను, ట్వీట్‌లను షాడో బ్యాన్ (ఎక్కువమందికి చేరకుండా పరిమితం చేయడం) చేయడంతో ప్రజలు ప్రభావితమయ్యారు. ఎందుకంటే, భారతదేశంలో పాశ్చాత్య ప్రయోజనా లను సాధించుకోవడానికి రాహుల్ గాంధీని వారు మరింత ఉపయుక్తమైన పనిముట్టు. అంతర్జాతీయ యవనిక పై తన స్వాతంత్ర్యాన్ని స్థిరీకరించుకోకుండా నివారించి ఎప్పుడూ ఆత్మరక్షణలో భారత్‌ను ఉంచాలన్న విస్తృతమైన వ్యూహంలో భాగంగా ఈ ఎన్నికలలో సమాచార మానిపులేషన్ జరిగింది.

సార్వత్రిక ఎన్నికలలో విఫలమైనప్పటికీ, భారత్‌లో పాలనా మార్పు చేయడం లేదా ప్రస్తుత ప్రభుత్వాన్ని స్థిరంగా ఉండకుండా చూడటం డీప్ స్టేట్ అంతిమ లక్ష్యం. నిరంతరం భారతీయ సార్వభౌ మత్వాన్ని తక్కువ చేయడం, అణచివేయడం ద్వారా తన అంతర్జాతీయ ఆధిపత్యాన్ని సవాలు చేయగల శక్తిమంతమైన, స్వతంత్ర్య దేశంగా ఎదగకుండా నిలువరించాలని డీప్ స్టేట్ ఆశిస్తోంది. ఇందులో భాగంగా, భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాల యాలకు చెందిన అధికారులు ప్రస్తుతం ప్రతిపక్ష నాయకులను కలుసుకుని చర్చలు జరుపుతున్నదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

ఈ విధంగా భావప్రకటనా స్వేచ్ఛపై నియంత్రణ కోసం ప్రపంచస్థాయిలో జరుగుతున్న పోరాటంలో పావెల్ దురోవ్ అరెస్టు ఒక జ్వలన బిందువుగా చెప్పు కోవచ్చు. చట్టాలను వక్రీకరించడం ద్వారా వ్యక్తిగత స్వేచ్ఛలను ఉల్లంఘిం చేందుకు డీప్ స్టేట్ తన తొత్తులను వాడుకుంటుంది. దురోవ్ అరెస్టును దేశీయంగా, విదేశాలలో తమ పట్ల అసమ్మతిని అణచివేసే ప్రయత్నంగా చూడవచ్చు. అంటే, ప్రజా స్వామ్యాన్ని సంరక్షిస్తున్నామని చెప్పుకునే వ్యవస్థలే దానిని అణచివేసేందుకు చురుకుగా పని చేస్తున్నాయ న్నమాట. వనరులపై నియంత్రణ కోసం నిర్భయంగా మధ్య ప్రాచ్యంలో, దక్షిణాసియాలో ప్రభుత్వ మార్పిడిని వారు చేయించడం తెలిసిందే. కనుక డీప్ స్టేట్ కింద భావ ప్రకటనా స్వేచ్ఛ అన్నది వందల కోట్ల మానవులను మోసపుచ్చేందుకు కొన్ని వేలమంది నియంత్రించే ఒక వస్తువన్నమాట.

వాక్‌స్వాతంత్ర్యంపై నిఘా నుంచి ఆలోచనలపై నిఘా దాకా వెళ్లాలన్నది డీప్ స్టేట్ అంతిమ లక్ష్యం. దీనితో సత్యం, స్వేచ్ఛకోసం పోరాటం అన్నవి గతంలో కన్నా మరింత కీలకం అవుతాయి. వాక్ స్వాతంత్ర్యం ప్రస్తుతం ముట్టడిలో ఉంది, దాని ఎదురుగా ఉన్న శక్తులు అత్యంత శక్తిమంతమైనవి, అవిశ్రాంతమైనవి. టెలిగ్రాం పోరాటం ప్రారంభం మాత్రమే. ఇటువంటి ముప్పులను ఎదుర్కొనేందుకు ప్రపంచం అప్రమత్తంగా ఉండాలి. ఈ పోరాటం అసలు స్వభావాన్ని ప్రపంచం గుర్తించి, సమాచార ప్రవాహాన్ని నియంత్రించాలన్న డీప్ స్టేట్ యత్నాలను నిలువరించాలి. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం అన్న సూత్రా లకు అండగా నిలవడం ద్వారా మాత్రమే మనం టెలిగ్రాంవంటి వేదికలు గొంతుకలేనివారికి గొంతుక నిచ్చేందుకు కొనసాగడాన్ని నిర్ధారించగలం.

**– డి. అరుణ**



# దూకుడు పెంచిన

**స్వాతంత్ర్యం కోసం పాకిస్తాన్ మీద పోరాడుతున్న బెలూచీలు మరొకసారి హఠాత్తుగా ప్రపంచం దృష్టిని ఆకర్షించారు. ఆ ప్రాంతంలో కొన్ని గంటల పాటు బెలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ జరిపిన 'పకడ్బందీ' దాడులు ఇందుకు కారణం. పాకిస్తాన్ ఫెడరల్ ప్రభుత్వాన్నే కాదు, ఆసియా ఖండాన్నే ఇవి విస్తుపోయేటట్టు చేశాయి. 75 ఏళ్లుగా సాగుతున్న ప్రత్యేక దేశ పోరాటం మలుపు తిరిగిందని భావించే స్థాయిలో ఈ దాడులు ఉన్నాయి. బెలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ పోరాట స్థాయి పెరిగిందని ఈ దాడులతో వెల్లడైందని విశ్లేషకులు వ్యాఖ్యానించారు.**

గత కొద్దికాలంలో ఈ ప్రాంతంలో పాకిస్తాన్ సైన్యానికీ, బెలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీకీ, ఉద్యమ కారులకూ నడుమ ఘర్షణ తీవ్రరూపం దాల్చింది. దీనితో హింసాకాండ కూడా పెరిగింది. ఈ దాడులలో కనీసం 38 మంది మరణించారని కొన్ని పత్రికలు ప్రచురిస్తే, 130 వరకు మరణించారని కొన్ని మీడియా సంస్థలు వెల్లడించాయి. అందులో 'ఎకనమిక్ టైమ్స్' ఒకటి. 130 మంది పాకిస్తాన్ సైనికులను బెలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ చంపిందని ఆ పత్రిక నివేదించింది. అత్యాధునిక ఆయుధాలతో, నిర్దేశించుకున్న లక్ష్యంతో సైనికులు, పౌరుల మీద ఈ దాడులు జరిగాయి. ఈ దాడులు తామే చేశామని బెలూచిస్తాన్ లిబరేషన్ ఆర్టీ (బీఎల్ఏ) ప్రకటించుకుంది. సాధారణ పౌరుల మాదిరిగా యూనిఫారమ్ లేకుండా వెళుతున్న 'శత్రు సైనికులను' మట్టుబెట్టామని ఆ సంస్థ వెల్లడించింది. 35 వాహనాలకు నిప్పు పెట్టింది కూడా. వివిధ వాహనాల నుంచి కొందరిని దింపి కాల్చి చంపారని, 24 గంటలలోనే దాదాపు 70 మందిని కాల్చి చంపారని వారిలో 35 మంది సాధారణ పౌరులు కాగా, 14 మంది భద్రతా సిబ్బందికి చెందినవారని అల్ జజీరా నివేదించింది. మృతులలో 21 మంది బీఎల్ఏ సభ్యులు కూడా ఉన్నారని ఆ చానల్ వెల్లడించింది. బీఎల్ఏను పాకిస్తాన్‌తో పాటు అమెరికా కూడా ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. ఇంత పకడ్బందీ వ్యూహంతో, కొన్ని గంటల వ్యవధిలోనే పాకిస్తాన్‌ను గడగడలాడించే తీరులో బీఎల్ఏ దాడులకు దిగడం ఆ సంస్థ చరిత్రలో ఇదే మొదటిసారి.

పాకిస్తాన్‌లోని బెలూచిస్తాన్ ప్రాంతంతో పాటు ఇరాన్, అఫ్ఘాన్‌లలోని కొన్ని ప్రాంతాలు కలిపి బెలూచిస్తాన్ అనే స్వతంత్ర రాజ్యం ఏర్పాటు చేయాలని బీఎల్ఏ కోరుతున్నది. నిజానికి 1947లో భారత్, పాక్ విభజన జరిగిన నాటి నుంచి బెలూచిస్తాన్ వేర్పాటువాదంతో తల్లడిల్లుతున్నది. కోటీ యాభయ్ లక్షల జనాభా ఉన్న బెలూచిస్తాన్ ప్రకృతి సంపదల దృష్ట్యా కీలకమైనది. పాకిస్తాన్ ఫెడరల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 1947 నుంచి ఐదు తిరుగుబాట్లు జరిగాయి. వీటిలో ఆఖరి తిరుగుబాటు 2000 సంవత్సరంలో మొదలయింది. తమ ప్రాంత వనరులలో స్థానికులకు సింహభాగం ఉండాలన్న డిమాండ్‌తో ఈ తిరుగుబాటు తలెత్తింది. ఈ అసంతృప్తిని పరిశీలించాలన్న వాస్తవిక దృక్పథం పాకిస్తాన్ పాలకులకు ఏనాడూ కలగలేదు. కశ్మీర్ వేర్పాటువాద పోరాటానికి మద్దతు ఇస్తామని బాహాటంగానే ప్రకటించే పాక్ పాలకులు బెలూచీలను అతిదారుణంగా అణచివేస్తున్నారు. దానికి తోడు పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన వారు అధికంగా ఉండే రాజకీయ పార్టీలు, సైన్యం కూడా బెలూచిస్తాన్‌ను అణచివేసే ప్రక్రియను అదేపనిగా కొనసాగిస్తున్నాయి. బెలూచీల అశాంతి తీవ్రరూపం దాల్చేటట్టు చేసినది– పాక్–చైనా ఆర్థిక నడవా. 62 బిలియన్ డాలర్లతో దీనిని నిర్మిస్తున్నట్టు దశాబ్దం క్రితం చైనా ప్రకటించింది. బెలూచిస్తాన్‌కు బంగారుబాతు వంటి గ్వదర్ డీప్ సీ పోర్టు నిర్మాణం చైనా చేతిలో పెట్టడం కూడా వారి తిరుగుబాటును తీవ్రం చేసింది. వీటి కోసం పాకిస్తాన్‌లోని మిగిలిన ప్రాంతాల నుంచి కూలీలను రప్పించడం కూడా బెలూచీలకు ఆగ్రహం తెప్పించింది. క్వెట్టా దీని రాజధాని.

కాబట్టి ఈ ఆగస్ట్ చివరివారంలో జరిగిన దాడులు బీఎల్ఏకి కొత్తకాదు. ఈ ప్రాంతానికీ కొత్త కాదు. గడచిన రెండు దశాబ్దాలుగా ఇలాంటి దాడులు ఆ సంస్థ చేస్తూనే ఉన్నది. పాకిస్తాన్‌లో పెట్టుబడులు పెడుతూ తన వశంలోకి దేశాన్ని తీసుకుంటున్న చైనా దేశీయులను కూడా బీఎల్ఏ లక్ష్యంగా చేసుకుంటూ ఉంటుంది. తాజా దాడులు ఆగస్ట్ 26వ తేదీ రాత్రి ఆరంభించి 27వ తేదీ ఉదయం వరకు బీఎల్ఏ సాగించింది. ఇవి పాకిస్తాన్‌ను కుదిపేశాయి. పాకిస్తాన్ రాజకీయ, సైనిక వ్యవహారాలను శాసిస్తున్న అత్యధికుల వర్గాన్ని చాలాసార్లు లక్ష్యంగా చేసుకున్నది. అంటే పంజాబ్ ప్రావిన్స్‌కు చెందినవారే. ప్రధానంగా బెలుచిస్తాన్ ప్రాంతంలో నివసిస్తున్న ఆ వర్గం వారిని తరుచు లక్ష్యంగా చేసుకుంటున్నది బీఎల్ఏ. అక్టోబర్ 2023లో ఆరుగురు పంజాబీ ప్రాంత కూలీలను బెలూచ్ తీవ్రవాద సంస్థల సభ్యులు చంపారు. 2015లో బయట నుంచి బెలూచిస్తాన్‌కు వచ్చి కూలి పనులు చేస్తున్న వారిని కూడా లక్ష్యంగా చేసుకున్నారు. బస్సులో ప్రయాణిస్తున్న పంజాబీలను (పాకిస్తాన్‌లోని) కిందికి దించి సామూహిక హత్యాకాండకు పాల్పడడం కూడా ఇదే మొదటిసారి. 2019లో కూడా బెలూచ్ ప్రాంత ఉగ్రవాద సంస్థలు బస్సులను నిలిపివేసి ప్రయాణికుల గుర్తింపు కార్డులు చూసి పంజాబీ వారినీ, సైన్యానికి చెందిన వారినీ 14 మంది కాల్చి చంపారు. ఈ హత్యాకాండ యావత్తు 2012–2013లో హజారా బెలూచ్‌లో మైనారిటి షియా తెగవారిని ఊచకోత కోసిన తీరును గుర్తు చేస్తున్నదన్న వ్యాఖ్యలు వినిపించాయి. లష్కర్ ఏ ఝూంగ్వి నాడు షియాల హత్యలకు పాల్పడింది.

తాజా దాడి విస్తృత స్థాయిలోనే జరిగింది. హత్యలే కాకుండా కొన్ని పోలీస్ స్టేషన్‌లను కూడా బెలూచ్ ఉగ్రవాద సంస్థలు ఎంచుకున్నాయి. జాతీయ రహదారులను దిగ్బంధనం చేశాయి. రైల్వే లైన్లను పేల్చివేశాయి. పారా మిలటరీ మీద కూడా బీఎల్ఏలోని మాజిద్ బ్రిగేడ్ దాడి చేసిందని ఆ సంస్థ ప్రకటించుకున్నా పాకిస్తాన్ అధికారులు దీనిని ధ్రువీకరించలేదు. పాకిస్తాన్‌తో బెలూచిస్తాన్‌ను కలిపే జాతీయ రహదారిని ఎంచుకుని ఉగ్రవాద సంస్థలు బస్సులు, ట్రక్కులు, ఇతర వాహనాలను తగులబెట్టారు. బెలూచిస్తాన్‌లోని మూసాఖాలి నుంచి ఈశాన్యంలోని పంజాబ్ సరిహద్దు వరకు దాడులు జరిపారు. అలాగే గ్వదర్ పోర్టువరకు కూడా దాడులు జరిగాయి. బస్సు నుంచి ప్రయాణికులను దింపేసి కాల్చి వేసిన సంఘటన పంజాబ్ ప్రావిన్స్ సరిహద్దులలోనే జరిగింది.

'బీఎల్ఏకు దాడులు చేసే సామర్థ్యం బాగా పెరిగిందని ఈ ఘటనలు నిరూపిస్తున్నాయి. సున్నిత ప్రదేశాలతో పాటు, గహనమైన లక్ష్యాల మీద కూడా దాడి చేసే శక్తి అది సముపార్జించుకున్నది. వీటితో బీఎల్ఏకు విదేశీ సాయం ఉన్నదన్న అనుమానం పాకిస్తాన్‌లో మరింత పెరిగింది' అని పాకిస్తాన్ రాజకీయ, సైనిక వ్యవహారాల వ్యాఖ్యాత ఆయేషా



# బెలూచీలు

సిద్దికీ అంచనా వేశారు. సాధారణంగా బెలూచిస్తాన్ ఉగ్రవాదుల దాడులను పాకిస్తాన్ ఫెడరల్ ప్రభుత్వం ‘శత్రువుల’ పనిగా అభివర్ణిస్తూ ఉంటుంది. అయితే భారత వైమానిక దళ మాజీ అధికారి కుల్భూషణ్ జాదవ్ ఉదంతం తరువాత, అంటే 2017 నుంచి బెలూచిస్తాన్ హింసలో భారత్ హస్తం ఉన్నదని కొత్త పల్లవి అందుకుంది. ఇప్పటికి జాదవ్ పాకిస్తాన్ నిర్బంధంలోనే ఉన్నారు. అలాంటి ఆరోపణ తాజాగా పది రోజుల క్రితమే వినిపించింది కూడా. బెలూచిస్తాన్‌లోని పంజ్‌గుర్ జిల్లా పోలీస్ డిప్యూటి కమిషనర్‌ను ఉగ్రవాదులు హత్య చేశారు. ఈ హత్య వెనుక భారత నిఘా వ్యవస్థ ‘రా’ హస్తం ఉందని, నిధులు అందాయని ఆ ప్రాంత ముఖ్యమంత్రి ఆరోపించారు. కొన్ని గంటలలోనే ఇంత పకడ్బందీగా హత్యాకాండ సాగిందంటే దీని వెనుక ఎవరు ఉన్నారో ఊహించగలమని తాజా దాడుల నేపథ్యంలోనే, బెలూచిస్తాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహిసిన్ నక్వీ పేర్కొన్నారు.

బెలూచిస్తాన్ వేర్పాటువాదం నుంచి ఇంత తీవ్ర స్థాయిలో దాడులు జరగడం అంటే పాకిస్తాన్ సైన్యానికి కొత్త సమస్య మొదలయినట్టే. పశ్చిమ ప్రాంతంలోనే తెహ్రీక్ ఎ తాలిబన్ పాకిస్తాన్ సంస్థ పాక్ సైన్యాన్ని ముప్పుతిప్పలు పెడుతున్నది. వీటన్నిటి కారణంగానే, ఇకపై బెలూచ్ ప్రాంతం మీద పాకిస్తాన్ ప్రభుత్వ అణచివేత ఇంకాస్త పెరుగుతుందని, అరెస్టులు, మనుషులు కనిపించకుండా పోవడం, చట్ట వ్యతిరేక హత్యలు పెగడం చూడవలసి ఉంటుందని ఆయేషా సిద్దికీ భావిస్తున్నారు. బెలూచిస్తాన్ ప్రజానీకం చారిత్రకంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను, పరిస్థితులను పాకిస్తాన్ రాజకీయ, సైనిక వ్యవస్థలు మరింత సమర్థంగా పరిశీలించి ఉండవలసిందని ఆయన అభిప్రాయపడ్డారు.

చిరకాలంగా బెలూచిస్తాన్ ప్రజల పట్ల పాకిస్తాన్ ప్రభుత్వం దారుణ అణచివేత వైఖరినే అవలంబిస్తున్నది కాదనలేని సత్యం. అక్కడ దారుణ మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతున్న మాట కూడా నిజమే. అక్కడ మనుషులను అపహరించి మళ్లీ వారి జాడ లేకుండా చేయడం స్థానిక ప్రభుత్వ నిఘా సంస్థలు చేస్తున్న పనేనని 2023 నాటి నివేదికలో పేర్కొన్నారు. కనిపించకుండా పోయినవారి కోసం, రాజ్యాంగేతర హత్యలకు వ్యతిరేకంగా గళం ఎత్తుతున్న వాయిస్ ఆఫ్ బెలూచ్ మిసింగ్ పర్సన్స్, బెలూచ్ యాక్‌జెహెతి కమిటీ సభ్యులను కూడా భద్రతా బలగాలు తీవ్రంగా హింసిస్తున్నాయి. బెలూచిస్తాన్‌లో ఎన్నికలు కూడా ప్రహసన ప్రాయంగానే జరుగుతాయి. పౌర ప్రభుత్వాలు, వ్యవస్థలు, సైన్యం ఆ ఎన్నికలను తమకు అనుకూలంగా జరుపుకుంటూ ఉంటాయి. దీనితో ఆ ప్రాంత ప్రభుత్వం కూడా పాకిస్తాన్ అనుకూల జాతీయ పార్టీలు, అంటే పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ లేదా పాకిస్తాన్ ముస్లిం లీగ్ (ఎన్) వంటి పార్టీల నాయకులే ఎన్నికై, కీలుబొమ్మ ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తారు. లేదంటే బెలూచిస్తాన్ ఏర్పాటును వ్యతిరేకించే స్థానిక జాతీయ పార్టీలను గెలిపిస్తూ ఉంటారు. దీనితోనే బెలూచిస్తాన్ ప్రాంతంలోని వనరులను దోచుకోవడానికి రాజమార్గం ఏర్పడుతోంది. బెలూచిస్తాన్‌లో ఉండే బెలూచీలు, ఫఖ్తూన్ ప్రజల మధ్య సదా విభేదాలు రాజేయడానికి సైన్యం తన వంతు పాత్రను నిర్వహిస్తూ ఉంటుంది.



పాకిస్తాన్‌లో బెలూచిస్తాన్ చాలా పెద్ద ప్రాంతం. కానీ జనాభా తక్కువ. దీనితో ఆ ప్రాంత వనరులను ఉపయోగించుకుంటూ, అక్కడి ప్రజలను నిర్లక్ష్యం చేయడం చాలా సులభంగా మారింది. అక్కడ గ్యాస్ నిల్వలు, రాగి, బంగారు గనులు ఉన్నాయి. వీటిని యథేచ్ఛగా దోచుకుంటున్నారు. పైగా బెలూచ్ పంజాబీలు అధికంగా ఉన్న సైనిక విభాగం అధీనంలో ఉంది. దీనికి తోడు పాకిస్తాన్ పాలకులు చైనాను ఆహ్వానించి చైనా పాకిస్తాన్ ఆర్థిక నడవా ఏర్పాటుకు అనుమతించడం, గ్వదర్ నౌకాశ్రయం వ్యవహారం బెలూచీలలో మరింత ఆగ్రహాన్ని రగిలించాయి. నిజానికి చైనా–పాకిస్తాన్ ఆర్థిక నడవా నిర్మాణం పట్ల భారత్ తన నిరసనను వ్యక్తం చేసింది. ఇవన్నీ ఆర్థికపరమైన వ్యవహారాలే అయినా అందులో బెలూచిస్తాన్‌కు ఏమీ ప్రయోజనం ఒనగూడదు. బెలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ గత కొంతకాలంగా చైనా కేంద్రాల మీద దాడులు చేయడం కూడా ఇందుకే. అక్టోబర్ 2022లో ఇలాంటి దాడే ఒకటి చైనా కేంద్రం మీద జరిగింది. దీనితో చైనా తన రక్షణ కోసం, తన సొంత భద్రతా బలగాలను దింపవలసి ఉంటుందని పాకిస్తాన్ సైన్యాన్ని హెచ్చరించింది. అయితే ఇందులో ఉన్న ప్రమాదాన్ని పసిగట్టిన పాకిస్తాన్ చైనా ప్రతిపాదనను అంగీకరించలేదు. ఇందుకే బెలూచిస్తాన్‌లో హింసకు సంబంధించి భారత్ మీద పాకిస్తాన్ చేసే అన్ని ఆరోపణలకు చైనా మీడియా విపరీతమైన ప్రాధాన్యం ఇస్తూ ఉంటుంది.

బెలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ తాజా దాడులకు మరొక కారణం కూడా ఉంది. అది అక్బర్ ఖాన్ బుగ్తి 18వ వర్ధంతి. ఇతడు బుగ్తి తెగలో ప్రముఖ నాయకుడు. పర్వేజ్ ముషారఫ్ ఆదేశాల మేరకు ప్రయోగించిన క్షిపణి దాడిలో రహస్య స్థావరంలో ఉన్న బుగ్తి మరణించాడు. నిజానికి బుగ్తి మొదట పాకిస్తాన్ ఫెడరల్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన వాడే. బెలూచిస్తాన్ ప్రావిన్స్‌కు గవర్నర్‌గా కూడా బాధ్యతలు నిర్వహించాడు. తరువాత బెలూచీలు సాగిస్తున్న సాయుధ తిరుగుబాటులో భాగస్వామి అయ్యాడు. అతడు తిరుగుబాటులో చేరిన తరువాత కూడా చాలామంది పాకిస్తాన్ రాజకీయ నేతలు సత్సంబంధాలు కొనసాగించారు. జుల్ఫీకర్ అలీ భుట్టో ఉరితీత ఎంత తప్పిదమో, బుగ్తిని హత మార్చడం కూడా అంతే తప్పిదమని విశ్లేషకులు భావిస్తూ ఉంటారు. బుగ్తిని చంపడం బెలూచిస్తాన్ ఉద్యమానికి అమరత్వాన్ని ఆపాదించింది. 1970లో బెలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ ఆవిర్భవించినప్పటికీ, కార్యకలాపాలను బాగా విస్తరించినది మాత్రం బుగ్తి మరణం తరువాతే.

బెలూచిస్తాన్‌లో ఎప్పుడు హింసాకాండ జరిగినా పాకిస్తాన్ ఫెడరల్ ప్రభుత్వం స్థానికుల మీద మరింత అణచివేతకు పాల్పడుతున్నది. ఉగ్రవాదులుగా ముద్ర వేసి పౌరులను మాయం చేస్తున్నది. ఈ వైఖరితో బెలూచీలలో మరింత తిరుగుబాటు మనస్తత్వం పెరుగుతున్నది. బెలూచిస్తాన్ ఉద్యమకారులు భారత్ వైపు ఆశగా చూడడం పాత పరిణామమే. వారి ప్రదర్శనలలో భారత్ అనుకూల ప్లకార్డులు ప్రదర్శించడం కూడా సర్వసాధారణంగా మారింది. పాక్ ప్రస్తుత పరిస్థితులను బట్టి ఆ తుంటరి పిల్లాడికి బుద్ధి చెప్పవలసిన బాధ్యత, హక్కు భారత్‌కు ఉన్నాయని లండన్ కేంద్రంగా పనిచేసే బెలూచిస్తాన్ విముక్తి పోరాట సంస్థ కార్యకర్త ఒకరు అభిప్రాయపడడం విశేషం.

– జాగృతి డెస్క్

కథ

# చిట్టెమ్మ చెప్పింది

**పి. శ్రీనివాస్ గౌడ్**

అట్టా మెత్తగా వున్నావేంది డార్లింగ్..?" అన్నా చిట్టెమ్మమ్మమ్మ కుక్కిమంచంలో కూర్చొని ఆమె భుజం చుట్టూ చేతులేస్తా..

"ఏవుందిరా..మామూలే..ఎప్పుదుండేదే.." అంది చూపుదువేలు చుట్టూ బొటనవేలు తిప్పుతా తల తిప్పుకొని.

ఆమె శుక్లాల పూలు పూసిన కళ్లల్లో ఏదో దిగులు ముసిరి వుంది. జీవం లేని ఆమె కళ్లు యాడో చూస్తన్నాయి.

"కాదులే..ఏందో చెప్పు..!"

"ఏం లేదులేరా.." అని గువ్వలా ముడుచుకొని కుక్కిమంచంలో ముణగదీసుకొని పొణుకుంది.

'ఏందబ్బా..' వాసన పొడుం ఏసిన ముక్కు పొడుం తీసుకురమ్మని' అడగటల్లేదు..', మా అయ్యగదా కత ఏదయినా చదవరా' అని బతిమాలడటల్లేదు..'ఊర్లో విశేషాలు ఏందని' అడగటల్లేదు..అట్టా గుడ్డలమూటలా గమ్మున పొణుకోనుంది.

"మ్మా..లే..టీ తాగు!" పొగలు గక్కుతున్న బుడ్డ స్టీలుగ్లాసుతో వచ్చి నులుచుంది రవణం పిన్ని. ముసలమ్మ దగ్గర్నుంచి ఉలుకు లేదు. పలుకూ లేదు.

"ఇది బాగుందమ్మా..ఉరిమురిమి మంగళమ్మీద పడిందని, మద్దెలో నేనేం చేసాను పాడు పీడాకారం.. అందరికందరూ నన్ను ఏదిచ్చుకు తినేవోళ్లే..లే..లేసి తాగు" నిష్టూరంగా అంటా రవణం పిన్ని ఆడే నులుచుంది.

ఏం మాట్టాడకుండా మెల్లగా వణుకుతున్న తలతో బలంతాన లేచి కూచొని వణుకుతున్న చేతుల్తో గ్లాసందుకుంది చిట్టెమ్మమ్మమ్మ.

"రెండురోజుల మించి ఇదే వొరసరా..అటు ఆయనికి చెప్పలేను..ఇటు ఈవిడికి చెప్పలేను.మద్దెలో నేను సత్తన్నాను.." రవణం పిన్ని రుసరుసలాడతా ఇంటోకి ఎళ్లిపోయింది.

నాకేం పాలు పోలా. కొంచేపటికి నేనూ ఇంటోకి ఎళ్లా.

అఖిలాండమ్మక్క పక్క గదిలో మంచం మీద అటు తిరిగి పొణుకోనుంది. అలికిడయినా తిరిగి చూడ్లా. ఆమె ఆడపిల్లలిద్దరూ ముభావంగా చెరో వేపు బట్టలు మడతపెడతా వుండారు. ఎవ్వరేం మాట్టాడటం లేదు. ఇంటో కోటేశ్వర్రావు బాబాయ్ లేడు. ప్రసాద్ బావ లేడు. బజారు పోయినట్టున్నారు. మొత్తానికి ఏందో ఇంటో వాతావరణం వేడి మింద వుంది.

టయ్యిం పన్నెండవతా వుంది.బాగా ఎండెక్కింది. దొడ్లో ములక్కాయ చెట్టు మీంచి కాకి కా..కా..అని అరుత్తా వుంది.

"చెయ్.. ఇష్షో.. పాడు కాకని.." రవణం పిన్ని వంట గదిలోంచే కాకిని తోలింది."కాకి అరిత్తే చుట్టాలొత్తారంటారు. అసలికే లేక ఈడ అఘోరిత్తా వున్నాం..ఇంక మళ్లీ చుట్టాలా..!" రవణం పిన్ని గొణుక్కుంటా మధ్య గదిలోకి వచ్చి, అఖిలాండమ్మక్క వంకా, ఆడపిల్లల వంకా ఒక నిమిషం నిరసనగా మొకం పెట్టి చూసి, పొడుగ్గా నిట్టూర్చి పంచలోకి ఎళ్లింది. చిట్టెమ్మమ్మమ్మ కుక్కిమంచంలో ఇంకా ముణగదీసుకొని పొణుకునే వుంది. డొక్కలు పైకి కిందకి ఎగసి పడుతుండగా ఎగశ్వాస దిగశ్వాస తీస్తా, నడుం మీద చేతులుంచుకొని పంచలో బండల మీద పడతన్న ఎండపొడ వంక చూస్తా నిరామయంగా ఒక నిమిషం అట్టాగే నిల్చుంది రవణం పిన్ని. బండల మీంచి ఎండ రవణం పిన్ని మొకంలోకి కొడతా వుంది. ఆ ఎల్తురుకి ఆమె మొకంలో విచారం మరింతగా అవుపడతా వుంది.

ఇంతలో భుజం మీద టర్కీ టవలుతో మొకం మీద చెమట తుడుచుకుంటా కోటేశ్వర్రావు బాబాయ్

"ఈడ మీ బాబుగాడి ముల్లేం లేదు విరగబడి పోవడానికి.. వున్నప్పుడు చేసి పెడితే వయినంగా తిన్లేదా ఏంది!? లేనప్పుడు కాత్త సర్దుకుపోవాలి.. ఒక్కదాని రెక్కల కష్టం మీద ఇంటిల్లపాదీ తిని కూర్చుంటా వుంటే ఎట్టా జరుగుద్ది..?" రవణం పిన్ని ఈ మాటలంటున్నప్పుడు ప్రసాద్ బావ అప్పుడే వచ్చినట్టున్నాడు. ఈ మాటలిని తమనే అంటన్నట్టుగా ముక్కుపుటాలు పొంగించుకుంటా ఏం మాట్టాడకుండా విసురుగా పోయి కూచున్నాడు.

బయట ఏదో అలికిడి అయితే ఏందా అని చూత్తే కాకి అరిచినట్టే.. రవణం పిన్ని చిన్నమ్మాయి విజయ.. అల్లుడు నారాయణ వత్తన్నారు.

ఆళ్లని చూసి రవణం పిన్ని మొకంలో ఒక నిమిషం ఆనందం తళుక్కుమంది. ఇంతలోనే అది వేడి గచ్చు మీద తడి కాలిముద్ర లాగ మాయం అయ్యింది. అయినా మొకం మీద నవ్వు పులుంకొని

ఇంటోకి వచ్చాడు. సరాసరి దొడ్డోకి పొయ్యి చేతి పంపుతో నీళ్లు కొట్టుకొని మొకం కాళ్లుచేతులు కడుక్కొని ఇంటోకి వచ్చాడు. "ఏవేఁ..కూరేం చేసా..?" అన్నాడు నీళ్లు తుడుచుకుంటా

"కాయగూరలేం లేవు. ఉల్లిపాయలేసి కారం ఏయిస్తా" అంది రవణం పిన్ని.

"ఎప్పుడూ అది లేదు..ఇది లేదు అంటానే వుంటది.. ఛీ.. నీయమ్మ" కోటేశ్వర్రావు బాబాయ్ తనలో తనే కూర లేనందుకు తిట్టుకున్నాడు. రవణం పిన్ని పట్టించుకోనట్టు వచ్చి ఉల్లిపాయ కారం చేసింది.

"నాకా ఉల్లిపాయ కారం వద్దు.." అఖిలాండమ్మక్క మధ్య గదిలోంచే అరిచి చెప్పింది.

"వేడేడి అన్నం మీద ఉల్లిపాయ కారం ఏస్కొని ఒక బొట్టు నెయ్యి చుక్క తగిలించామంటే..నా సామిరంగా.. వుంటదీ.." రవణం పిన్ని మాట పూర్తి కాలేదు..

"కారం తింటే కడుపులో మంటగా వుంటంది! డాక్టరు కారం తగ్గించమన్నాడు.. నాకొద్దా పాడు కారం" మంచం మీంచే కంచం వెనక్కి నెట్టేసింది అఖిలాండమ్మక్క. ఆ మాటకి రవణం పిన్నికి కడుపులో కాలింది.



"ఇప్పుడేనాయ్యా.. రావడం!" అంది.

"పదింటికే వచ్చాము అత్తయ్యా.. ఊళ్లో పనుంటే చూసుకొత్తన్నాం" నారాయణ బావ బదులిచ్చాడు.

"రండి..కాళ్లూ చేతులు కడుక్కొత్తే అన్నం తిందురు గానీ.." అంటా రవణం పిన్ని చీరకొంగుకి కట్టి వున్న చిల్లర విప్పి లెక్కపెట్టింది.

"మోహన్రావు కాడ కోడుగుడ్లు తే పోరా.." అని ఆ డబ్బులు నా చేతికిత్తే నేను మోహన్రావు కొట్టుకి అట్టెళ్లి ఇట్టొచ్చా.

రవణం పిన్ని గబగబా కోడిగుడ్డు పొరుటు చేసి ఇద్దరికీ అన్నం పెట్టింది.

"మీరు కూడా రండే అఖిలాండమ్మా.. అందరం కలిసి తిందాం.." అని రవణం పిన్ని పిలిచింది.

"అఁ..ఆళ్లని తిననీలే..ఒక పూట తినకపోతే ఏం చావంగా.." అంది అఖిలాండమ్మక్క ఆడ్నుండే పెడసరంగా

తింటన్నోడల్లా ఆగి నారాయణ బావ చివుక్కున తలెత్తి విజయక్క మొకంలోకి చూసాడు.'ఆమె అంతేలే..మీరు తినండ'న్నట్టు విజయక్క సైగ చేసింది.

తిని, తువ్వాలుకి చెయ్యి తుడుచుకుంటా పంచలోకి వచ్చి కూచున్నాడు నారాయణ. మెల్లింగా అల్లుడు పక్కన జేరాడు బాబాయ్. కూరచట్టెలన్నీ పక్కకు సర్ది, నారాయణ ఎదురుంగా వచ్చి, గోడకు చేరగిలబడి కూచుంది రవణం పిన్ని. విజయక్క నారాయణ బావ పక్కన వచ్చి నుంచుంది.

ఒకరి మొకాలు ఒకరు చూసుకుంటా ఒక నిమిషం ఆడ ఎవరూ ఏం మాట్టాడలా. ఏం మాట్టాడుకుంటారా అని అఖిలాండమ్మక్క ప్రసాదు బావ ఒక చెవి ఇటేసి వుంచారు.

'మాట్టాడు' అన్నట్టు అల్లుడు నారాయణ వేపు చూసాడు కోటేశ్వర్రావు బాబాయ్. నారాయణ బావ ఇబ్బందిగా కదిలి, వు..హ్హు.. అని గొంతు సవరించు కున్నాడు.

"అదే అత్తయ్యా.. నేను చెప్పిన విషయం ఏం ఆలోచించారు..?" అన్నాడు చిన్నగా

రవణం పిన్ని ఏం చెప్పాలో తెలియనట్టు నీళ్ల నమిలి.."నాదేముందయ్యా.. నాకు ఈడైనా ఆడైనా యాడైనా ఒకటే.. ముసలమ్మదే ఇబ్బంది."అని విషయాన్ని చిట్టెమ్మమ్మమ్మ మీదకి తోసింది.

"ఏంది మామ్మా..నీకు ఏ ఇబ్బందీ లేకుండా ఈడున్నట్టే ఆడ సుబ్బరంగా చూసుకుంటాం.. ఒక్క రవ్వ కూడా ఏ లోటూ రానీయం..ఏవంటావ్..?" అన్నాడు చిట్టెమ్మమ్మమ్మ వంక తిరిగి.

"అయ్యా.. నారాయణా.. నువ్వు చూసుకుంటా వయ్యా.. బంగారంలా చూసుకుంటావు.. నేనే.. ముసల్దాన్ని.. గుడ్డిదాన్ని.. ఇయ్యాలో రేపో గుటుక్కు మనేదాన్ని.. ఈ నాల్రోజులు ఈడే వుండనియ్యం



దయ్యా..ఈ ఇంటోనే ఎళ్లమారనియ్యండయ్యా...." చిట్టెమ్మమ్మమ్మ తల వణుకుతా బాధగా చెప్పింది గానీ మాట మాత్రం వణకలా.. ఖంగున మోగింది.

నారాయణ బావ ఏదో అనబోయి..అనకుండా మిన్నకుండి విజయక్క వంక చూసాడు. ఇంక విజయక్క కల్పించుకోని, "అది కాదే అమ్మమ్మా.. పొద్దాక ఉప్పుకి పప్పుకి ఎతుక్కుంటా ఎందుకు మీరీడ చెప్పు..? గుంటూరొత్తే అంతా మేం చూసుకుంటాం అంటన్నాం కదా..అమ్మకి మందులకి డబ్బులు పంపే పన్లేకుండా ఆడే మందులు ఇప్పిత్తాం..నానకి కూడా ఆఫీసు కాడ సిమెంటు లెక్కలు అయి చూత్తా కాలక్షేపం అయిద్ది కదా.." అంది.

చిట్టెమ్మమ్మమ్మ ఏం మాట్టాడకుండా తల వూగిస్తా, చూపుడువేలు చుట్టూ బొటనవేలు తిప్పుతా కూచుంది.

"అమ్మమ్మా ఏంది మాట్టాడవు..తీసుకెల్లి హాయిగా అన్నీ చూసుకుంటాం అంటన్నాంగా అమ్మమ్మా.. ఇంకా ఏం కావాలి ?మీరు పడే అగచాట్లు చూడ్లేకే ఆయనని ఒప్పించి తీసుకొచ్చా.. మళ్లా చూసావా..ముసలాల్లిట్టా బాధ పడతావుంటే ఒక్క కూతురూ పట్టించుకోలేదని రేపు ఊరోళ్లంతా అంటారు.."

"..............."

"ఏంది అమ్మమ్మా.. ఇంతసేటు అడుగుతుంటే ఏం మాట్టాడవ్..కొంపదీసి నిన్ను ఆడకి తీసుకెల్లి నీ ఇల్లు అమ్మేసుకుంటామనుకున్నావా ఏంది? నీ సొమ్ము ఒక్క పైసా కూడా మాకొద్దు.. మేమేమి నీ సొమ్ముకి ఆశపడి లేము.." విజయక్క గొంతులో కించిత్ ఏడుపు గీర తొంగిచూసింది.

"మావ్మోవ్.. నీ సొమ్ము మాకేం వొద్దు. అంతకయితే ఈడిల్లు అద్దెకిచ్చి ఆ డబ్బులు మీరే తినండి!" అందుకున్నాడు నారాయణ బావ.

కోటేశ్వర్రావు బాబాయ్‌కి ఇంక ఊగ్రం వచ్చింది. భుజాన వున్న టవల్ని విదిలించి "ఛస్.. నీయమ్మ.. ముసలిముండా.. సక్కంగా తీస్కెల్లి నీడ పట్టునుంచి వేళకింత కూడు పెడతానంటే ఏం దొబ్బిడాయి నీకు? నీయమ్మ.. నువ్వు తినవు.. మమ్మల్ని తిననీవు.. నీ కోట్ల ఆస్తులేమన్నా కట్టుకెల్లిపోతారా! నీ యమ్మ.. ఇల్లు నీ పేర వుందనేగా మిడిసిపాటు.. ఒక్క పోటు పొడిచానంటే చచ్చూరుకుంటావ్. పీడా పోయిద్ది.." ఆవేశంతో ఊగిపోతా ఏం మాట్టాడు తున్నాడో తెలియకుండా పళ్లు కొరుకుతా చెయ్యెత్తి కొట్టడానికన్నట్టు చిట్టెమ్మమ్మమ్మ మీదకి దూసుకొచ్చాడు.



"అమ్మా.. విజయా.. అట్టనమాకమ్మా.. మిమ్మల్నను కున్నవాళ్లు పుట్టగతులు లేకుండా పోతారు.. ఇన్నాళ్ల మించి ఇంత గంపెడు సంసారం ఎల్లమారతందంటే మీ ఉప్పు తినకుండా జరుగు తుందామ్మా.. అట్టాటియి మనసులో పెట్టుకోమాకు.. అది గాదు.. ఏందంటే.. ఈడే పెరిగా.. ఈడే రాలిపోవాలని.. అంతే! అంతకన్నా ఏం లేదు..!" చిట్టెమ్మమ్మమ్మ విజయక్క చేతులు పట్టుకుందామని గాలిలో చేతులు చాచి తడుముతా అంది.

అప్పటిదాకా ఉగ్గబట్టుకొని ఓపిగ్గా ఈ మాటలన్నీ వింటన్న కోటేశ్వర్రావు బాబాయ్‌కి ఇంక ఊగ్రం వచ్చింది. భుజాన వున్న టవల్ని విదిలించి "ఛస్.. నీయమ్మ.. ముసలిముండా.. సక్కంగా తీస్కెల్లి నీడ పట్టునుంచి వేళకింత కూడు పెడతానంటే ఏం దొబ్బిడాయి నీకు? నీయమ్మ..నువ్వు తినవు..మమ్మల్ని తిననీవు.. నీ కోట్ల ఆస్తులేమన్నా కట్టుకెల్లిపోతారా! నీ యమ్మ.. ఇల్లు నీ పేర వుందనేగా మిడిసిపాటు.. ఒక్క పోటు పొడిచానంటే చచ్చూరుకుంటావ్. పీడా పోయిద్ది.." ఆవేశంతో ఊగిపోతా ఏం మాట్టాడు తున్నాడో తెలియకుండా పళ్లు కొరుకుతా చెయ్యెత్తి కొట్టడానికన్నట్టు చిట్టెమ్మమ్మమ్మ మీదకి దూసుకొచ్చాడు.

గోడకి చేరగిలబడి కూచున్న రవణం పిన్ని చటుక్కున శివంగిలా లేచింది. నారాయణ బావ ఎదురుగా అడ్డం పోయాడు. నేను బాబాయ్‌ని వెనుక నుంచి గట్టిగా వాటేసుకొని పట్టుకున్నా.

"ఏవయ్యోవ్..ఏంది..చెయ్యి నోరు లేస్తందీ..? నీ బాబుగాడి ముల్లేమీ లేదిక్కడ.. దాని సొమ్ము తింటూ..దాన్నే కొట్టబోతన్నావే..ఆఁ..పైసా సంపాదిచ్చలేవు గానీ పెద్ద నీలుగుతున్నావే! అంత రోషం గల్లావాడివయితే ఈడ వుండబాకు.. ఎవరుండమన్నారు..? పో.. ఎవరు ముద్ద పెడితే ఆళ్లకాడకే పో.. సిగ్గు లేకుండా ముసలాళ్లమీదకి వస్తన్నావే!" కళ్లు పెద్దయ్యి చేసి..గొంతు పెద్దది చేసి కోటేశ్వర్రావు బాబాయ్ మొకం మీద చేతులాడిస్తా కోపంతో ఊగిపోయింది రవణం పిన్ని. ఆమెలో అంత కోపం నేనెప్పుడూ చూడ్లా..

ఇటు చూత్తే చిట్టెమ్మమ్మమ్మ కాత్త కూడా తొణకలా.."ఏందబ్బాయ్.. చంపుతావా.. చంపు! చావనన్నా చస్తా గానీ..నేను ఈడ్నుంచి కదల్ను..ఆడకి పోను..నే జచ్చిన తర్వాత మీరేమైనా జేస్కోని ఊరేగండి.." అంది తెగేసి.

"చూసావాయ్యా ముసిల్దాని గోరోజనం.."

"మావయ్యా.. నువ్వాగు.. ఆమె అంత ఇదిగా రానని చెప్తుంటే మనం మాత్రం ఏం చేస్తాం? మనమొకటి తలిస్తే దేవుడు మరొకటి తలుస్తాడట.. హు.. మంచికి రోజులు కావు.." నారాయణ బావలో మావగారింట తన మాట చెల్లలేదనే పట్టింపు అవుపడతా వుంది.

"నేనీ ఆడ పెత్తనంలో వుండలేనమ్మో.. బతకలేనమ్మో.. నేనొచ్చేస్తానయ్యా మీతోటోఁ.." కోటేశ్వర్రావు బాబాయ్ సప్పంగా చల్లారిపోయాడు.

చేసేదేం లేదన్నట్టు కాసేపటికి నారాయణ బావ, విజయక్క, కోటేశ్వర్రావు బాబాయ్ నీరసంగా తలలు ఏలాడేసుకొని ఊరికి ఎళ్లిపోయారు.

అమ్మ.. తుపానొచ్చి తెరిపిచ్చినట్టుంది. లోపల్నుంచి అఖిలాండమ్మక్క కిక్కురుమనలా.



చిట్టెమ్మమ్మమ్మ చూపుడువేలుకి బొటనేలు చుడతా ఏం జరగనట్టు కుక్కిమంచంలో గమ్మున కూచోనుంది. రవణం పిన్ని ఇంటి బయట బరిగొడ్డు పాక లోకి పోయింది.

రవణం పిన్ని బాగా బతికిన కుటుంబం. ఒంటి నిండా నగల్తో, మొకం నిండా నవ్వుతో రవణం పిన్ని జాంజట్టీగా వుండేది. కోటేశ్వర్రావు బాబాయ్ తో పెళ్లయినాక.. ఇద్దరు పిల్లలయినాక కూడా బ్రహ్మాండంగా వున్నారు. ఒకసారి కోటేశ్వర్రావు బాబాయి కల్లు తీయను చెట్టెక్కి చూసుకోక ఈతముల్లు కంట్లో గుచ్చుకొని కన్ను జన కారిపోయింది. ఏం చేసినా కన్ను రాలా. ఈలోపు బాబాయి బ్రాందీ షాపుల కాడ పెట్టిన పెట్టుబడులకు భాగస్తులు సున్నం పూసారు. కన్ను లేకపోవడం వల్ల డ్యూటీ కూడా చేయలేక ఇంటిపట్టునే వుండిపోయాడు. ఇక అదే అలవాటయి ఏ పనికీ పోక తిని కూచోవడమే అయింది. దెబ్బ మీద దెబ్బలా అత్తగారింట పొసగక పెద్దమ్మాయి అఖిలాండమ్మ ఇద్దరు పిల్లల్ని, భర్తను ఏసుకొని రవణం పిన్ని భుజాల మీద దిగబడింది. అఖిలాండమ్మ ఆయన ప్రసాదరావు మడిసి మంచోడే గానీ నిదానం మడిసి. పల్లెత్తి మాట్టాడడు. ఉలకడు. పలకడు. ఏ పని కాడ పెట్టినా జమాయించుకు రాలేడు. టయానికి తింటాడు. పోయి మన్ను తిన్న పాములా పొణుకుంటాడు. ఇట్టాంటి మడిసినిచ్చి చేసి గొంతు కోసారని ఆఖిలాండమ్మక్క రవణం పిన్నిని నిత్యం సాధింపు. ఉన్న రెండెకరాల పొలం..వుంటన్న ఇల్లు చిట్టెమ్మమ్మమ్మది వుండమట్టి తింటానికి వుండానికి సరిపోయింది గానీ లేదంటే పరిస్థితి మరింత అధ్వానంగా వుండేది. సంకలో పిల్లని పెట్టుకొని సముదాయించుకుంటా తిరుగుతున్నట్టు చిట్టెమ్మమ్మమ్మని చిన్నపిల్లకు చేసినట్టే.. స్నానం కాడ్నుంచి..బాత్‌రూమ్ కాడ్నుంచి..ప్రతొక్క పనీ రవణం పిన్నే చూసుకోవాల్సి వచ్చేది. చిట్టెమ్మమ్మమ్మకి రవణమ్మ కూతురు కాదు.. రవణం పిన్నే చిట్టెమ్మమ్మమ్మకి తల్లిలా చేస్తా వుంటది. యాడకైనా ఊరెళ్లాల్సి వస్తే చిట్టెమ్మమ్మమ్మతో రవణం పిన్నికి బలే ఇరకాటం.

నాలుగు రాళ్లు చేతిలో ఆడక ఊపిరి ఆడక రవణం పిన్ని మెల్లగా ఒక చిన్న బర్రిగొడ్డును తెచ్చుకొని, నాలుగిళ్లలో పాలు పోస్తా.. వేణ్ణీళ్లకు చన్నీళ్లు అన్నట్టు సంసారాన్ని గుట్టుగా లాక్కొస్తా వుంది. అట్టున్నా పర్లా.. ఈ నరకబాధలన్నీ పడలేక రవణం పిన్నికి షుగరొచ్చి పడింది. దానికి తోడు ఉబ్బసం తగులుకుంది.. ఎన్ని మందులు తిన్నా.. ఆ రెండు జబ్బులు రవణం పిన్నిని తినేస్తా వున్నయ్యి. విజయక్కే మందులకని..ఆటికని వీటికని గుంటూరు నుండి డబ్బులు పంపిత్తా వుండేది. రవణం పిన్నికి ఒక్క అఖిలాండమ్మక్కే తలకు మించిన భారం. ఇటు పుల్ల తీసి అటు పెట్టదు.. పైగా నోరు తెరిస్తే పుల్లవిరుపు మాటలు.

అప్పుడప్పుడు కూరకి కూడా జరగక రవణం పిన్ని కిందామీదా అవడం చూసి విజయక్కే ఆలోచించి తన కాడే ఆళ్లని చివరిదాకా వుంచుకొని చూద్దామనుకున్నట్టుంది.

నాకు మెల్లమెల్లగా విషయం చూచాయగా అర్థమయింది. చిన్నంగా మళ్లీ చిట్టెమ్మమ్మమ్మ కుక్కిమంచంలో చేరా.

“కాదు డార్లింగ్..ఈడుండి ఇన్ని అగచాట్లు పడకపోతే విజయక్క ఎమ్మిడి ఎళ్లొచ్చు కదా..ఆళ్లు సరిగా చూత్తార్రా చూడరా అనా ఏంది డార్లింగ్!” అన్నా.

చిట్టెమ్మమ్మమ్మ కాసేపు ఏం మాట్టాడలా.

నేనే మళ్లీ రెట్టించా. “ఏంది డార్లింగ్..ఆళ్లు సరిగా చూడరంటావా?”

ఎళ్తాంరా..బానే వుంటది. వుంటానికి తింటానికి తడుముకోకుండా బానే వుంటది.. కానీ ప్రతి దానికీ ఆళ్ల మీద ఆధారపడాల్సిందేగా..ఏది కావాలన్నా ఆళ్లని దేహీ అని అడగాల్సిందేగా..ఈడ తిన్నా తినపోయినా.. తిట్టుకున్నా కొట్టుకున్నా మన అనేది వుంటది. మన గుట్టుమట్లు మనకే వుంటయ్యి..ఆడ అట్టా కుదురిద్దా..?ఎంత కూతురు మనదైనా అల్లుడు మనవాడవుతాడారా!



“ఛా..విజయా..అల్లుడు బంగారం లాంటి మడుసులురా..అదేం కాదు..”

“మరి ఇంకేంటి..?”

“ఎళ్తాంరా..బానే వుంటది. వుంటానికి తింటానికి తడుముకోకుండా బానే వుంటది.. కానీ ప్రతి దానికీ ఆళ్ల మీద ఆధారపడాల్సిందేగా..ఏది కావాలన్నా ఆళ్లని దేహీ అని అడగాల్సిందేగా..ఈడ తిన్నా తినపోయినా.. తిట్టుకున్నా కొట్టుకున్నా మన అనేది వుంటది. మన గుట్టుమట్లు మనకే వుంటయ్యి..ఆడ అట్టా కుదురిద్దా..?ఎంత కూతురు మనదైనా అల్లుడు మనవాడవుతాడారా! మనకున్న కుంచెం ఆళ్ల చేతిలో పెట్టి మనం ఆళ్ల ముందు చేతులు చాచి నుంచుంటామా..? మన ప్రాణం ఒప్పుద్దా..?”

“నీ సొమ్ము వద్దంటున్నారుగా..డార్లింగ్..”

“ఇపుడు వద్దంటార్రా..రేపేదైనా పరిస్థితులు తోసుకొత్తే వద్దంటారా? ఆ మడుసులు మంచోళ్లే.. కానీ ముంచుకొచ్చే అవసరానికి మంచోళ్లు.. చెడ్డోళ్లు అనుండదు. పరిస్థితులు బట్టి అవసరాలు.. అవసరాల బట్టి మడుసులు మారిపోతారు..అయినా అది కాదు నా బాధ.”

“మరి ఎంతకాలమని ఇట్టా వుంటారు..ఇప్పుడు కాకపోయినా రేపనేరోజయినా ఎళ్లక తప్పదు గదా!”

“ఏమోరా! నాకదంతా తెలీదు. ఇది నా ఇల్లు. నా లోకం. ఇది దాటి ఎళ్లేది నా లోకం ఎట్టవుద్ది? ఇరవై ఇరవై ఐదేళ్ల మించి ఈ ఇంటో తడుంకుంటా తడుంకుంటా తిరుగుతా నా పన్లు నేను చేసుకుంటా వున్నా..ఈ ఇంటో అంగుళమంగుళం యాడ ఏముంటదో నాకు తెలుసు..పాసుకు పోయినా దొడ్డికి పోయినా ఈడ అలవాటయిపోయింది.ఎప్పుడయినా ఎళ్లలేక బయటే పోతే మీ పిన్ని ఎత్తిపోసేది. ఆడ ఎట్టా కుదురుద్ది? పొద్దపొద్దాక తడుంకుంటా ఆడ ఎట్టా ఎళ్లను..ఆళ్ల ముందు సిగ్గు పోదారా..?మనం ఆగం పట్టవా..”

“..............”

“కళ్లు పోయిన ఇన్నేళ్ల మించి ఈడే ఎళ్లదీస్తన్న. వచ్చేపోయే మడుసులు పలకరిత్తా వుంటే కాత్త ఆయువు పోసుకొని ఇన్నాళ్ల బట్టి బతుకుతున్నా. మీ పిన్ని చిన్నపిల్లలాగ నన్ను సాకబట్టి ఈ మాత్రం బతుకుతున్నా. ఈడ్నుంచి నన్ను కదిలిత్తే నేను బతకలేనురా.. మనసుకు ఎంత నచ్చచెప్పుకుందా మనుకున్నా నావల్ల కావడం లేదురా! ఒకటే అనుకుంటన్నా.. ఏది ఏమయినా గానీ ఇంక నా కట్టె ఈడ కాలాల్సిందే! నా బూడిద ఈ మట్టిలో కలవాల్సిందే.. బొందిలో ప్రాణమున్నంతదాక ఈడే! నేను పోయిన తర్వాత వాళ్లు ఏమయినా చేసుకోనీ.. తర్వాత సంగతి పెరుమాళ్లకి ఎరుక..ఇక నాకింక ఏ బాధా లేదు. విజయా వాళ్ల మనసు కష్టపెట్టానే అనే బాధ తప్ప. నాకు ఏ బాధా లేదు. రవణమ్మ ఉన్నదాక నాకు ఏ దిగులూ చింతా లేదు’’ చిట్టెమ్మమ్మమ్మ గాజుకళ్ల నుంచి ధారాపాతంగా కన్నీళ్లు కారతా ఆమె గుంటబుగ్గల మీద నుంచి జారి ఒళ్లో పడతా వున్నాయి.

ఆలోచిస్తా వుంటే చిట్టెమ్మమ్మమ్మ చెప్పింది కరెక్టుగానే అనిపిస్తా వుంది. చెట్టు వేర్లు తెంపేసి ఇంకో చోటకి తీస్కెళ్లి పాతితే చెట్టు బతకొచ్చు..బతకక పోవచ్చు..

అవును..చిట్టెమ్మమ్మమ్మ చెపుతున్నది కరెక్టు.

చిట్టెమ్మ చెప్పిందే కరెక్టు.

వచ్చేవారం కథ..

**నేటి నిజం**

– అద్దేపల్లి జ్యోతి





# శత్రుఘాతుకమైన 'ఐఎన్ఎస్ అరిఘాత్'

భారత దేశం సముద్ర రవాణా రంగ అభివృద్ధితో పాటు తీరప్రాంత భద్రత విషయంలో ప్రపంచ మన్ననలు అందుకుంటోంది. భారతీయ గస్తీ నౌకలు హిందూ మహాసముద్రంలో ప్రమాదంలో ఉన్న ఎవరినైనా తరతమ బేధాలు చూడకుండా కాపాడి తమ ప్రత్యేకతను నిలుపుకోవడం మనకు తెలిసిందే. అయితే, పొరపాటున యుద్ధమనేది వస్తే దాని సంసిద్ధత కోసం కూడా భారత్ తన నావికాదళాన్ని తాజా పరచుకుంటోంది. యుద్ధనౌకలతో పాటు సమర్థవంతమైన జలాంతర్గా ములను దేశీయంగా నిర్మించేందుకు చేస్తున్న ప్రయత్నాలు సఫలం అవుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా, దూరగామి క్షిపణి ప్రయోగానికి అనువైన జలాంతర్గామి త్వరలోనే భారతీయ నావికాదళంలో చేరనుందన్నది శుభవార్తే!

భారత నావికాదళం జలాంతర్గాముల కొరతతో చేస్తున్న పోరాటానికి ముగింపు పలికేందుకు జరుగుతున్న యత్నాలు సరైన మార్గంలోనే వెడుతున్నాయి. సముద్ర , తీర ప్రాంత రక్షణ కోసం ఉద్దేశించిన అణు జలాంతర్గామి ప్రాజెక్టు ఒక దాని తర్వాత ఒక మైలురాయిని దాటుకుంటూ పోతోంది. అత్యంత గోప్యంగా నిర్వహి స్తున్న ఈ ప్రాజెక్టు అణుశక్తితో నడిచే రెండవ బాలిస్టిక్ క్షిపణి జలాంత ర్గామి (ఎస్ఎస్ఎస్‌బిఎన్) ఐఎన్ఎస్ అరిఘాత్‌ను ఈ ఏడాది చివరకు కమిషన్ చేయ నున్నారు. ఈ నౌకను ప్రారంభించిన దాదాపు ఏడేళ్ల అనంతరం దీనిని అధికారి కంగా ఈ ఏడాది చివరిలో నావికా దళంలో ప్రవేశపెట్టి, వినియోగించనున్నారు. దాదాపు 6,000ల టన్నుల బరువు, 111 మీటర్ల పొడవు, 9.5 మీటర్ల డ్రాట్ (నీటి కిందకు వెళ్లడం), 11 మీటర్ల దూలం, 24 నాట్ల గరిష్ట వేగం, ఉపరి తలంలో 10 నాట్ల వేగంతో ప్రయాణించడాన్ని దీని ప్రధాన లక్షణాలుగా చెప్పు కోవచ్చు.

చారిత్రికంగా జర్మనీ, ఫ్రాన్స్, రష్యాల నుంచి భారత్ జలాంతర్గాములను దిగుమతి చేసుకుం టోంది. గత దశాబ్దకాలంలో దేశీయంగా వాటిని ఉత్పత్తి చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే నాలుగు స్కార్పీన్ క్లాస్ జలాంతర్గా ములను దేశీయంగా నిర్మించాలని, రెండింటిని దిగుమతి చేసుకోవాలని నిర్ణయించింది. దేశంలో ఎస్ఎస్‌బిఎన్ జలాంతర్గాములను దేశీయంగా అభివృద్ధి చేయ డంపై దృష్టి పెట్టిన తరుణంలో, మిత్రదేశమైన రష్యా తోడ్పాటునిచ్చేందుకు సిద్ధమైంది. దాదాపు 1980లో నాటి సోవియట్ యూనియన్, నేటి రష్యా ప్రాజెక్ట్ 670 స్కాట్ జలాంతర్గామిని భారత్‌కు లీజుకు ఇచ్చింది. అప్పటి నుంచే రష్యన్లు అణుశక్తితో నడిచే జలాంతర్గాముల కార్యక్రమానికి సహాయ సహకారాలను అందిస్తున్నారు. ఇప్పుడు భారత నావికాదళం వద్ద ఆరు రష్యన్ జలంతర్గా ములు, నాలుగు ఇతర జలాంతర్గాములు మాత్రమే ఉన్నాయి. ఇందులో ఐఎన్ఎస్ అరిహంత్ అణుశక్తితో నడుస్తుంది. అరిహంత్ ఎస్ఎస్ఎన్ జలాంతర్గామి రకం కాగా, అరిఘాత్ ఎస్ఎస్‌బిఎన్ రకానికి చెందింది. ఎస్ఎస్‌బిఎన్‌కు, ఎస్ఎస్ఎన్ జలాంతర్గా ములకు మధ్య గల పోలిక అణు రియాక్టర్లు జలాంతర్గామికి శక్తిని అందించడమే. ప్రధాన తేడా అల్లా అది కలిగి ఉండే ఆయుధాల రకాలు, నమూనాలో ఉంది. ఎస్ఎస్‌బిఎన్ నౌక దూరగామి క్షిపణులను కలిగి ఉండగా, ఎస్ఎస్ఎన్ తక్కువ దూరంలో ఉన్న లక్ష్యాన్ని మాత్రమే ఛేదించగలవు. అయితే దీనిని నిఘా, పర్యవేక్షణ మిషన్లు నిర్వహించే విధంగా రూపకల్పన చేశారు.

ఐఎన్ఎస్ అరిహంత్ కార్యకలాపాలను, నిర్వహణను 2016 ఆగస్టు మాసంలో ప్రారంభిం చేందుకు దానిని కమిషన్ చేశారు. ఐఎన్ఎస్ అరిహంత్ జలాంతర్గామి అణు సామర్థ్యం కలిగిన నిర్భయ్ క్రూయిజ్ క్షిపణుల రకమైన 12 సాగరికా (కె-15) బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగానికి సిద్ధంగా కలిగి ఉంది. దాదాపు 700 కిమీల దూరంలో గల లక్ష్యాన్ని ఈ క్షిపణులను ఛేదించగలుగుతాయి. అయితే ఈ వివరాలను భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించలేదు కానీ నావికాదళ వర్గాల నుంచి సేకరించిన సమాచారం మేరకు పత్రికలు వీటిని ప్రచురించాయి.

ప్రవేశపెట్టిన కొద్ది కాలానికే సిబ్బంది పొరపాటువల్ల దాని ప్రొపల్షన్ (చోదక) వ్యవస్థలో ఏర్పడిన సమస్యల కారణంగా దాదాపు పది నెలల పాటు కార్యకలాపాలను సాగించలేక పోయింది. కాగా, 2018 నవంబర్‌లో ఐఎన్ఎస్ అరిహంత్ తన తొలి నిరోధక గస్తీ చేపట్టినట్టు వార్తలు వచ్చాయి. అణు అస్త్రముఖం కలిగిన ఆయుధాలను వాస్తవ క్షిపణుల నుంచి వేరు చేసి ఉంచడం భారత అధికారిక విధానం. ఇదే కోవలోని రెండవ జలాంతర్గామి అరిఘాత్ సముద్ర పరీక్షలను పూర్తి చేసుకుంది. దీనిని కూడా అరిహంత్‌లానే వేరుగా ఉం చారు.

భారత జలాంతర్గాముల దళం తూర్పు తీరమైన విశాఖపట్నంలోనూ, పశ్చిమ తీరమైన ముంబై నుంచి పని చేస్తాయి. అయితే అణు జలాంతర్గాములను ఇంకా ఫోటోలతో డాక్యుమెంట్ చేయలేదు. కనుక, అవి ఎలా ఉంటాయన్నది ఊహా జనితం. నిర్మితిలో పోలికలపై నిపుణుల విశ్లేషణల ద్వారా, సాంకేతిక నైపుణ్యాల ఆధారంగా తెలుసుకోగలము. ప్రధానంగా భారతీయ అణు శక్తితో నడిచే జలాం తర్గాముల కార్యక్రమాన్ని డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఓ), డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ (డిఎఇ), విశాఖపట్నంలోని భారత నావికా దళం వీటిని నిర్మాణ కార్యకలాపాలను నిర్వహి స్తున్నాయి.

**– జాగృతి డెస్క్**




భారత హోంమంత్రి అమిత్ షా తనయుడు జే షా చరిత్ర సృష్టించారు. అతి చిన్నవయసులోనే ఐసీసీ చైర్మన్ పదవిని సాధించడం ద్వారా భారత క్రికెట్ నియంత్రణ మండలి సత్తాను చాటారు. ప్రపంచంలోనే అత్యంత భాగ్యవంతమైన భారత క్రికెట్ బోర్డులో గత ఐదేళ్లుగా కీలక బాధ్యతలు నిర్వర్తించిన గుజరాతీ బ్రాండ్ యువకుడు జే షా పేరు వినగానే కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేరు గుర్తుకు రావడం సహజం. అమితా షా తనయుడిగా గుజరాత్ క్రికెట్ సంఘంలోకి అడుగుపెట్టి.. అతి కొద్ది సంవత్సరాలలోనే బీసీసీఐ నుంచి ఐసీసీ స్థాయికి ఎదిగిన ఘనత జే షాదే.

# భారత క్రికెట్ బోర్డు ఘనాఘనుడు!

ప్రపంచ క్రికెట్ వ్యవహారాలను పర్యవేక్షించే ఐసీసీ (అంతర్జాతీయ క్రికెట్ మండలి) అత్యున్నత పదవిని దక్కించుకోడం అంటే మాటలుకాదు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ లాంటి దేశాల క్రికెట్ బోర్డుల నుంచి గట్టి పోటీ ఎదుర్కొనాలి. గతంలో ఐసీసీ చైర్మన్ పదవి చేపట్టిన భారత దిగ్గజాలు నలుగురు మాత్రమే. వారే జగ్‌మోహన్ దాల్మియా, శరద్ పవార్, ఎన్ శ్రీనివాసన్, శశాంక్ మనోహర్. జే షా మాత్రం 35 ఏళ్ల చిరుప్రాయం లోనే ఆ పదవిని చేపట్టి సరికొత్త రికార్డు నెలకొల్పారు.

**గుజరాత్ నుంచి ఐసీసీ స్థాయికి...**

25 సంవత్సరాల వయసులోనే గుజరాత్ క్రికెట్ సంఘం వ్యవహారాలలో చురుకైన పాత్ర పోషించిన జే షా తన పనితీరు, సమర్థత, కార్యనిర్వాహక శైలితో అందరి మన్ననలు అందుకొన్నారు. ఆ సంఘానికే జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. ప్రారంభంలో తండ్రి పలుకుబడి, పేరు జే షాకు ఊతంగా నిలిచినా ఆ తరువాత కాలంలో తన సామర్థ్యంతోనే ఎదిగారు. గుజరాత్ క్రికెట్ సంఘం నుంచి కీలక బీసీసీఐ కార్యదర్శి పదవిని చేపట్టడం ద్వారా జే షా ఉన్నతస్థాయికి చేరుకోగలిగారు. చివరకు ఆసియా క్రికెట్ మండలి చైర్మన్ గానూ చురుకైన పాత్ర పోషించగలిగారు. భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ చైర్మన్‌గా, జే షా కార్యదర్శిగా కరోనా సునామీ పరిస్థితుల నుంచి బీసీసీఐ నుంచి గట్టెక్కించగలిగారు. బీసీసీఐ ఆదాయాన్ని గణనీయంగా పెంచడంతో పాటు పలు వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టారు.



కృష్ణారావు చొప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

**5వేల కోట్లకు పైగా ప్రసారహక్కుల ఆదాయం..**

ఐపీఎల్ ప్రసారహక్కుల తాజా వేలం ద్వారా బీసీసీఐ రాబడిని ఇబ్బడిముబ్బడిగా పెంచారు. కేవలం ఐదేళ్ల కాలానికే ప్రసారహక్కులు, డిజిటల్ మీడియా హక్కుల విక్రయం ద్వారా 5వేల కోటకు పైగా ఆదాయాన్ని బీసీసీఐకి ఆర్జించి పెట్టారు. ఇటు బీసీసీఐ బాధ్యతలు, అటు ఆసియా క్రికెట్ మండలి వ్యవహారాలను సమర్థంగా నడుపుతూ వచ్చారు. బీసీసీఐ కార్యదర్శి హోదాలో మహిళా ఐపీఎల్‌కు శ్రీకారం చుట్టారు. పురుషులతో సమానంగా మహిళా క్రికెటర్లకు మ్యాచ్ ఫీజులు, ఇతర సదుపాయాలు కల్పించడంలో ప్రధానపాత్ర పోషించారు. 2023 ఐసీసీ వన్డే ప్రపంచకప్‌ను సమర్థంగా, లాభసాటిగా నిర్వహించి అంతర్జాతీయ క్రికెట్ వర్గాలలో పలుకుబడిని పెంచుకోగలిగారు.

సాంప్రదాయ టెస్టు క్రికెట్ పరిరక్షణ కోసం బీసీసీఐ, ఐసీసీ ద్వారా ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయటంలోనూ జే షా కృషి ఎనలేనిది. ఇప్పుడు ప్రపంచమంతా భారత క్రికెట్ బోర్డు వైపే చూసేలా చేశారు. అమెరికా, కరీబియన్ ద్వీపాలు వేదికగా ముగిసిన 2024 ఐసీసీ టీ-20 ప్రపంచకప్‌లో భారత్‌ను విజేతగా నిలపడంలో జే షా దూరదృష్టి విశిష్టమైనది. వన్డే ప్రపంచకప్ ఫైనల్లో సఫలం కాలేకపోయిన భారత కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రధాన శిక్షకుడు రాహుల్ ద్రావిడ్‌ల పదవీకాలాన్ని టీ-20 ప్రపంచకప్ వరకూ కొనసాగించడం ద్వారా అనుకొన్న లక్ష్యాలను సాధించగలిగారు.

**ఐసీసీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక...**

ప్రపంచ వ్యాప్తంగా 80కి పైగా దేశాలలో క్రికెట్ బాగు కోసం పాటుపడుతున్న అంతర్జాతీయ క్రికెట్ మండలి చైర్మన్‌కు స్వతంత్ర ప్రతిపత్తి హోదా ఉంటుంది. దుబాయ్ ప్రధాన కేంద్రంగా ఉన్న ఐసీసీ ప్రధాన కార్యాలయం నుంచే చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించాలి. టెస్టు హోదా పొందిన దేశాల సభ్యులు రెండేళ్లకోమారు ఐసీసీ చైర్మన్‌ను ఎన్నుకొంటూ రావడం ఆనవాయితీ. ప్రస్తుతం చైర్మన్‌గా ఉన్న న్యూజిలాండ్ క్రికెట్ బోర్డుకు చెందిన బార్క్ లే పదవీ కాలం 2024 డిసెంబర్‌లో ముగియనుండడంతో కొత్త చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. మొత్తం 16 మంది డైరెక్టర్లలో 15 దేశాలకు చెందిన డైరెక్టర్లు జే షా వైపే మొగ్గు చూపారు.

దీంతో ఐసీసీ చైర్మన్‌గా జే షా ఎన్నిక ఖాయమై పోయింది. మరో నాలుగు మాసాలలో బార్క్ లే నుంచి జే షా పదవీ బాధ్యతలు స్వీకరించబోతున్నారు. ఐసీసీ ఆదాయాన్ని పెంచడం, సభ్యదేశాలకు గతం కంటే ఎక్కువగా నిధులు అందచేయటం, ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్‌ను మరిన్ని దేశాలకు విస్తరింప చేయటం, లాస్‌ఏంజెలిస్ ఒలింపిక్స్‌లో పతకం అంశంగా నిర్వహించబోతున్న క్రికెట్‌ను విజయవంతం చేయటానికి మార్గం సుగమం చేయటం వంటి బాధ్యతలు జే షా పైన ఉన్నాయి.

**తప్పని విమర్శలు...**

తండ్రి పలుకుబడి, అధికారాన్ని అడ్డుపెట్టుకొని వేలకోట్ల రూపాయల ఆదాయం కలిగిన భారత క్రికెట్ బోర్డులో పాతుకుపోయారంటూ ప్రతిపక్ష కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, సమాజవాదీ పార్టీల నాయకులు దుమ్మెత్తి పోస్తున్నారు. ప్రతిపక్షాలు, ప్రత్యర్థుల విమర్శలు ఏమాత్రం పట్టించుకోకుండా తనపనిని తాను చేసుకొంటూ.. కేవలం 35 సంవత్సరాల చిన్నవయసులోనే అత్యున్నత ఐసీసీ చైర్మన్ పదవిని అధిరోహించే స్థాయికి చేరుకొన్న జే షాను అభినందించక తప్పదు.! ★

# భారీ వర్షంలో కూడా విజయవంతమైన సమరసత సభ

**మెట్టుపల్లి :** సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో అహల్యాబాయి 300 వ జయంతి ఉత్సవాలు జగిత్యాల జిల్లా మెట్టుపల్లి పట్టణంలో సెప్టెంబర్ 1 స్థానిక వి ఆర్ ఎం గార్డెన్స్‌లో ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు ప్రసంగిస్తూ సోదర భావం అనే పదం రాజ్యాంగ పీఠికలో చేర్చి, దేశసమైక్యతకు గట్టి పునాది వేసిన ఘనత డా. అంబేద్కర్‌దేనని తెలిపారు. కుల వివక్షత, అంటరాని తనంలేని సమాజ నిర్మాణం కోసం అందరూ పాటు పడాలని, నిమ్న వర్గాల ప్రజలను కూడా సామాజిక కార్యంలో భాగస్వాములను చేయాలని, మహిళలు అన్ని కులాల మహిళలను పసుపు బొట్టుతో గౌరవించటం మన సంప్రదాయం కావాలని అభిలషించారు.




సమరసత మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ రుక్మిణి మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించి, రాజవంశంలో ప్రవేశించి, ఉత్తమ పరిపాలన అందించిన ప్రతిభావంతురాలు అహల్యాబాయి హోల్కర్. వితంతువు అయినప్పటికీ ఆమె దేశంలో వంద దేవాలయాల పునర్నిర్మాణం గావించారని కొనియాడారు. ప్రజల బాధలు విని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మహిళామణి అహల్యాబాయి హోల్కర్ అందరికీ ఆదర్శమన్నారు. 1983లో ప్రారంభమైన సమరసత పని ఈ రోజు అన్ని రాష్ట్రాలకు విస్తరించిం దని రాష్ట్ర అధ్యక్షులు నరేశ్ బాబు పేర్కొన్నారు. సామాజిక సమరసత వేదిక తెలంగాణ ప్రాంత సంయోజకులు అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ అన్ని కులాల్లో మహానుభావులు జన్మించి, సమరసత భావం కోసం పాటు పడ్డారని, అందరికీ ఆలయ ప్రవేశం, అందరికీ గృహ ప్రవేశం, అందరికీ స్మశానంలో అవకాశం ఇవ్వటం వల్ల సమరసత భావం వెల్లివిరుస్తుందని అన్నారు. మలయాళ స్వాముల వారి జీవితం వారు ప్రవచించిన సూక్తులతో కూడిన పుస్తకం, సమరసత క్యాలెండర్ సైజ్ ఫోటోల ఆవిష్కరణ జరిగింది.

సమరసత సమ్మేళనం కమిటీ కన్వీనర్ బెజ్జరపు మురళీ, కో కన్వీనర్లు తుకారామ్, ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి శేఖర్, మంతే రాజేందర్ పాల్గొన్నారు. 50కి పైగా గ్రామాల నుండి, మెట్టుపల్లిలోని అన్ని బస్తీలనుండి సుమారు 1000కి పైగా అన్ని వర్గాల ప్రజలు వచ్చారు. సమరసత మూర్తుల ఫోటోలను వారందరికి అందించారు.





# ఐతిహాసిక మహిళా సంచలన్

**భాగ్యనగర్:** నిజమైన చరిత్ర చదివితేనే మనమేంటో మనకు తెలుస్తుందని లలితా శ్రీహరి అన్నారు. ఇతిహాస సంకలన సమితి భాగ్యనగర్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 01-2024 ఆదివారం మధ్యాహ్నం కోఠిలోని వై.ఐ.ఎమ్.ఎస్ భవనంలో నిర్వహించిన ఇతిహాస మహిళా పరిచయ కార్యక్రమంలో ఆమె ముఖ్య వక్తగా



పాల్గొని ప్రసంగించారు. మాల్వా రాజ్యాన్ని పరిపాలించిన మహారాణి అహల్యబాయి హోల్కర్ గురించి మాట్లాడుతూ, భారతదేశమంతా శివా లయాలు నిర్మింప చేశారని, అన్యమతస్తుల దాడిలో శిథిలమైన అనేక దేవాలయాలను పునరుద్ధరించి, తద్వారా హైందవ ధర్మ పరిరక్షణకు కృషిచేసిన పరమ భక్తి తత్పరురాలని ఆమె అన్నారు. అటువంటి వారు మహిళాలోకానికి ఆదర్శప్రాయమని, కనుక నేటి యువత వారి అడుగు జాడల్లో నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జయశ్రీ అధ్యక్షత వహించారు. మరొక వక్త డా॥ హేమలత ఇతిహాస సంకలన సమితి ప్రాముఖ్యత గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో నిర్వహించిన "ఐతిహాసిక మహిళాసంచలన్" అనే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దాదాపు 20 మంది చారిత్రక మహిళల పాత్రలను ప్రదర్శించి హాజరైన యువతలో స్ఫూర్తిని నింపారు. ఈ వినూత్నమైన శోభాయాత్ర కార్యక్రమంలో చారిత్రక మహిళలైన ద్రౌపది, సతీ సావిత్రి, రాణి రుద్రమదేవి, జిజియాబాయి, మగువ మాంచాల, జ్యోతిబాపూలే, ఝాన్సీ లక్ష్మీబాయి, సరోజినీ నాయుడు, రాణి కిట్టూరు చెన్నమ్మ, రాణి అబ్బక్క, శారదాదేవి, రాణి గైడిన్లియు, దుర్గాబాయి దేశ్‌ముఖ్, రాణి వేలునాచ్చియార్ వంటి దాదాపు 25 మంది చారిత్రక పాత్రలను రాంప్ వాక్ ద్వారా చక్కని ఏకపాత్రాభినయం చేశారు.

ఈ కార్యక్రమంలో ఇతిహాస సంకలన సమితి ప్రాంత సంఘటన మంత్రి వేదుల నరసింహం, ఇతిహాస సంకలన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్, చారిత్రక నవలా చక్రవర్తి ముదిగొండ శివప్రసాద్, ఇతిహాస సంకలన సమితి భాగ్యనగర్ అధ్యక్షులు సాయివరప్రసాద్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా విచ్చేసిన శతాధిక ఐతిహాసిక ప్రేక్షకుల హర్షధ్వానాల నడుమ కార్యక్రమం ఆద్యంతం దిగ్విజయంగా కొనసాగింది.

# విజయవాడ వరదబాధితుల సేవలో జనసంక్షేమ సమితి, సేవాభారతి



ఆహారపదార్థాల తయారీలో మహిళలు



వరద బాధితుల సహాయం కోసం సిద్ధమౌతున్న పడవ



వంటావార్పు






బాధితులకు ఆహార పొట్లాల పంపిణి

మరిన్ని వివరాలు, ఫోటోలు 51లో...

# బాలజాగృతి

## తెలుసుకుందాం

# వేంకటేశ్వర స్వామి ఆలయం - వాడపల్లి



ఏడు శనివారాల వెంకన్న దేవుడిగా ప్రసిద్ధి చెందిన స్వామి వాడపల్లి ఏడు కొండలవాడు. కోనసీమ తిరుపతిగా ఖ్యాతి పొందింది. తిరుపతి తర్వాత వేంకటేశ్వర స్వామి క్షేత్రాల్లో ముఖ్యమైన ఆలయంగా భక్తుల నమ్మకం. ఈ ఆలయానికి ఎన్నో విశేషాలు ఉన్నాయి. ఇక్కడ వేంకటేశ్వరుడు రాయితో కాకుండా నల్లని చెక్కలో స్వయంభువుగా కొలువై ఉన్నారు. సాక్షాత్తు నారద మహర్షి విష్ణువుకు ఇక్కడ వేంకటేశ్వరుడిగా పేరు పెట్టినట్లు చెబుతారు. వరుసగా ఏడు శనివారాలు క్రమం తప్పకుండా ఆలయం చుట్టూ ప్రదర్శనలు చేసి స్వామిని దర్శించుకుంటే మనసులో ఉన్న కోరికలన్నీ నెరవేరుతాయి అని భక్తుల నమ్మకం.

## కథ | మొదటికే మోసం!



ఒక అడవిలో సింహం, చిరుతపులి కలిసి ఉండేవి.

రెండిటికీ వయసైపోవడంతో పెద్దగా వేటాడలేక పోయేవి. ఉన్నదాంట్లోనే ఏదోలా సరిపెట్టుకునేవి.

ఓసారి వాటికి వరుసగా వారం రోజులపాటు తినడానికి ఏమీ దొరకలేదు. ఆకలితో నకనకలాడి పోయాయి.

అదే సమయంలో వాటికో జింకపిల్ల కనిపించింది. అప్పుడు సింహం.. 'మిత్రమా, మనం ఎవరికి వారే వేటాడుతుంటే జంతువులు పారిపోతున్నాయి. ఈసారి ఇద్దరం కలిసే చెరోవైపు నుంచీ దాడి చేద్దాం' అని చెప్పింది.

దానికి చిరుతపులి సరేనంది. రెండూ కలిసి తెలివిగా వేటాడటంతో జింకపిల్ల దొరికిపోయింది.

దాంతో వాటి సంతోషానికి అవధుల్లేవు. అయితే సింహం మాత్రం.. 'కలిసి వేటాడాలన్న ఆలోచన మొదట వచ్చింది నాకు. అందుకే ముందు నేనే తింటాను' అంది.

దానికి చిరుతకు ఎక్కడలేని కోపం వచ్చింది. దాంతో 'అక్కడ ఉన్నదే చిన్న

## పద్యం

ఆజ్ఞ యొనర్చెడి వృత్తుల
లో జ్ఞానము గలిగి మెలఁగు లోకులు మెచ్చన్,
బ్రాజ్ఞతను గలిగి యున్నన్,
బ్రాజ్ఞులలోఁబ్రాజ్ఞుడవుగ ప్రబలు కుమారా!

**భావం :** ఓ కుమారా! ఇతరులకు ఉత్తర్వు చేయునట్టి పనులలో వివేకము కలిగి నడుచు కొనుము. లోకమునందలి వారెల్లరునూ మెచ్చు కొనునట్లుగా వివేకము కలిగి ఉండిన యెడల నిన్ను బుద్ధిమంతులగు వారిలో బుద్ధిమంతుడిగా ఎంచుతారు.

## శ్లోకం

వృశ్చికస్య విషం పుచ్ఛే మస్తకే మక్షికస్య చః
తక్షకస్య విషం దంష్ట్రే సర్వాఙ్గే దుర్జనే విషమ్

**భావం :** తేలుకు కొండి, ఈగకు తల, పాముకు కోరలు విష ప్రదేశాలు. కానీ, దుర్జనుడికి అన్ని అవయవాలలో విషం నిండి ఉంటుంది.

## జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| టైగర్ రిజర్వ్ | రాష్ట్రం |
|---|---|
| నామెరి | కర్ణాటక |
| కవ్వాల్ | అసోం |
| ఇంద్రవతి | తెలంగాణ |
| బద్రా | ఛత్తీస్‌ఘఢ్ |

**సమాధానాలు :** నామెరి–అసోం; కవ్వాల్–తెలంగాణ; ఇంద్రవతి–ఛత్తీస్‌ఘఢ్; బద్రా–కర్ణాటక.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### కొత్తపల్లి సరళాదేవి



ఏపీకి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు. కృష్ణా జిల్లా పైడిగుండ్లవారిపాలెంలో 1918లో జన్మించారు. చిన్ననాటి నుంచే ఉద్యమంలో పాల్గొన్నారు. 1932లో కల్లు అంగళ్ల వద్ద పికెటింగ్ చేసినందుకు బ్రిటిష్ ప్రభుత్వం 14 ఏళ్ల సరళాదేవికి 6 నెలల కారాగార శిక్ష విధించింది. కన్నూరు జైల్లలో శిక్షాకాలం పూర్తిచేసుకొని 1932 జూలై, 15న విడుదలయ్యారు. జైలు నుంచి బయటకు వచ్చాక కూడా అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. 1990 సెప్టెంబర్ 27న తుదిశ్వాస విడిచారు.

## జనరల్ నాలెడ్జ్

1. సీఎం రేవంత్ రెడ్డి ఏ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహిస్తున్నారు?
2. పారిస్ ఒలింపిక్స్‌లో 100 గ్రాముల అధిక బరువుతో అనర్హతకు గురైన భారత రెజ్లర్?
3. నేషనల్ ఫిలింఫేర్ అవార్డుల్లో ఉత్తమ నటుడిగా ఎవరు అవార్డును అందుకున్నారు?

జవాబులు : 1. కొడంగల్; 2. వినేశ్ ఫొగట్; 3. రిషబ్ శెట్టి



జింకపిల్ల. ముందు నువ్వు తింటే మొత్తం తినేస్తావు. ఇద్దరం కలిసే వేటాడాం, కలిసే తిందాం' అని చెప్పింది.

దానికి సింహం ఒప్పుకోలేదు. మాటామాటా పెరిగింది. 'అసలు నీకు వాటానే ఇవ్వను. మొత్తం నేనే తింటా పో' అని ఉరిమింది చిరుత.

ఈ గొడవంతా చెట్టుచాటు నుంచి ఓ నక్క గమనించసాగింది. అసలే వృద్ధాప్యం, ఆపైన ఆకలితో అలమటిస్తున్న ఆ రెండూ ఎక్కువసేపు పోట్లాడుకోలేవన్న విషయం దానికి అర్థమైంది.

గొడవ పడీ పడీ సింహం, చిరుత అలసిపోయి కూలబడ్డాయి. అదే అదుననుకున్న నక్క గబాలున జింకపిల్లను లాక్కుని పారిపోయింది!

'అయ్యో కలిసి పంచుకోకుండా గొడవపడి ఆహారాన్ని పోగొట్టుకున్నామే' అని బాధపడ్డాయి సింహం, చిరుతపులి. ★

## మెదడుకు మేత

ఈకల ఈరమ్మ, ముళ్ల పేరమ్మ, సంతకు వెళితే అందరూ కొనేవారే.. ఏమిటది?

జవాబు : పైనాపిల్

## మంచిమాట

గతం గురించో, భవిష్యత్తు గురించో ఆలోచించి వర్తమాన కాలాన్ని వృథా చేసుకోవడం మూర్ఖుల లక్షణం!



# వారఫలాలు

09 - 15 సెప్టెంబర్ 2024



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

చేపట్టిన కార్యక్రమాలు ముందుకు సాగక ఇబ్బందిపడతారు. రాబడి కొంత గందరగోళంగా ఉంటుంది. స్వల్ప రుగ్మతలు బాధిస్తాయి. మీమనస్సు లోని భావాలను కుటుంబసభ్యులతో పంచు కుంటారు. వ్యాపారస్తులు ఒత్తిడులు ఎదుర్కొంటారు. ఉద్యోగులకు మరిన్ని బాధ్యతలు తప్పవు. కళా కారులకు ఒడిదుడుకులు. 14,15 తేదీల్లో శుభ వార్తలు వింటారు. ధనలబ్ధి. అంగారక స్తోత్రాలు పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

ఆస్తుల విషయంలో కొన్ని సమస్యలు నెలకొం టాయి. కొన్ని కార్యక్రమాలు మరింత నెమ్మదిస్తాయి. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారస్తులు కొంతమేర లాభాలు అందుకుంటారు. ఉద్యోగస్తులకు కొత్త బాధ్యతలు మీదపడతాయి. రాజకీయవేత్తలకు కొన్ని చికాకులు తప్పకపోవచ్చు. కళాకారులు, రచయితలకు ఒత్తిడులు పెరుగుతాయి. 9,10 తేదీల్లో శుభవార్తలు. వాహనయోగం. వస్తులాభాలు. కొత్త వ్యక్తుల పరిచయం. ఆంజనేయ దండకం పఠించండి

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

సోదరులు, సన్నిహితుల నుంచి శుభ వార్తలు వింటారు. కొన్ని వివాదాలు చాకచక్యంగా పరిష్కరించుకుంటారు. భూముల విషయంలో అగ్రిమెంట్లు కుదురుతాయి. సోదరులతో మరింత సఖ్యత ఏర్పడుతుంది. ఉద్యోగులకు చిక్కులు తొలగు తాయి. పారిశ్రామికవేత్తల కృషి ఫలిస్తుంది. కళా కారులు, రచయితల యత్నాలు ఫలిస్తాయి. 12,13 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. శారీరక రుగ్మతలు. శివాష్టకం పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

ముఖ్యమైన కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేస్తారు. భూవివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారులకు లాభాలు మరింత అందుతాయి. ఉద్యోగులకు పనిఒత్తిడుల నుంచి విముక్తి. రాజకీయ వేత్తలకు చిక్కులు తొలగుతాయి. క్రీడాకారులు, పరిశోధకుల ఆశలు ఫలిస్తాయి. 10,11 తేదీల్లో బంధు విరోధాలు. వృథా ఖర్చులు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. రాబడి అవసరాలకు సరిపడక అప్పులు చేస్తారు. కొన్ని నిర్ణయాలు మార్చుకుంటారు. ఒక ప్రకటన నిరుద్యోగులకు కొంత ఉత్సాహాన్నిస్తుంది. ఆస్తి ఒప్పందాలు వాయిదా పడతాయి. వ్యాపారులకు స్వల్ప లాభాలు. కళాకారులకు ఒత్తిడులు పెరుగు తాయి. 14,15 తేదీల్లో ప్రముఖులతో పరిచయాలు. వాహనయోగం. దుర్గాస్తోత్రాలు పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

కొన్ని ముఖ్య కార్యక్రమాలలో జాప్యం. విద్యార్థులు, నిరుద్యోగులకు శ్రమ పెరుగుతుంది. దేవాలయాలు సందర్శిస్తారు. శారీరక రుగ్మతలు కొంత ఇబ్బంది కలిగిస్తాయి. వ్యాపారులకు సాదా సీదాగా ఉంటుంది. ఉద్యోగులకు విధుల్లో అవాంత రాలు. కళాకారులు, రచయితలకు చికాకులు. 10,11తేదీల్లో శుభవార్తలు అందుతాయి. ఆకస్మిక ధనలాభం. హయగ్రీవస్తోత్రాలు పఠించండి..

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

అదనపు ఆదాయం సమకూరి ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాలు చాకచక్యంగా పరిష్క రించుకుంటారు. సోదరులతో ఉత్సాహంగా గడుపు తారు. దైవకార్యాలలో పాల్గొంటారు. విద్యార్థులు ఆశించిన అవకాశాలు సాధిస్తారు. వ్యాపారులకు అనుకున్న లాభాలు. ఉద్యోగులకు కొన్ని మార్పులు సంభవం. 12,13తేదీల్లో శారీరక రుగ్మతలు. దూరప్రయాణాలు. శ్రీరామస్తోత్రాలు పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు అధిగ మిస్తారు. ప్రముఖులతో పరిచయాలు ఉత్సాహాన్ని స్తాయి. శారీరక రుగ్మతల నుంచి ఉపశమనం. ఆస్తుల వ్యవహారాలలో చిక్కులు తొలగుతాయి. ఉద్యోగార్థుల యత్నాలు. వ్యాపారులు పుంజుకుంటారు. ఉద్యోగులకు కొత్త హోదాలు. 13,14 తేదీల్లో ఖర్చులు. కుటుంబబాధ్యతలు పెరుగుతాయి. హనుమాన్ ఛాలీసా పఠించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

నూతన వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. అనుకున్న ఆదాయం సమకూరి అప్పులు చేస్తారు. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారులు కొత్త భాగస్వాముల సహాయం అందు కుంటారు. ఉద్యోగులకు విధుల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. పరిశోధకులు, క్రీడాకారులకు అంచనాలు ఫలిస్తాయి. 12,13 తేదీల్లో వృథా ఖర్చులు. నవగ్రహ స్తోత్రాలు పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

బంధువులతో ఆస్తి వివాదాలు నెలకొంటాయి. దేవాలయాలు సందర్శిస్తారు. శారీరకపరమైన రుగ్మతలు. కొన్ని సంఘటనలు ఆశ్చర్యపరుస్తాయి. విద్యార్థులకు కొంత గందరగోళం. ఇంటి నిర్మాణా లలో జాప్యం. వ్యాపారులకు స్వల్ప లాభాలు. ఉద్యోగులకు పనిఒత్తిడులు. కళాకారులకు ఒత్తిడులు తప్పవు. రచయితలు, పరిశోధకులకు పరీక్షాకాలంగా ఉంటుంది. 11,12తేదీల్లో ఊహించని శుభవార్తలు. వాహనసౌఖ్యం. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

ఆశించిన ఆదాయం సమకూరుతుంది. విద్యార్థులకు అంచనాలు నిజమవుతాయి. సమాజ సేవలో భాగస్వాములవు తారు. గృహం, వాహనాలు కొనుగోలు చేస్తారు. వ్యాపారులు పెట్టుబడులు అందుకుంటారు. రాజకీయవేత్తలకు మరింత ప్రోత్సాహం. క్రీడాకారులకు ఉత్సాహవంతమైన కాలం. 14,15తేదీల్లో దూర ప్రయాణాలు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

కొత్త వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. గృహ, వాహనయోగాలు కలుగుతాయి. నిరుద్యోగులు ఆశించిన ఉద్యోగాలు దక్కుతాయి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారులకు మరింత లాభాలు అందుతాయి. ఉద్యోగులకు మరింత అనుకూల సమయం. రచయితలు, పరిశోధకులకు అవకాశాలు మరిన్ని దక్కుతాయి. 9,10 తేదీల్లో కష్టానికి ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

నిర్వహణ : పోపూరి విశ్వనాథ్ 9133197111

# పదరసం-480

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | ■ | 3 | 4 | | 5 | |
| | ■ | | ■ | 6 | ■ | | ■ | | ■ |
| | ■ | 7 | | | | | | ■ | 8 |
| ■ | 9 | | ■ | | ■ | | ■ | ■ | |
| 10 | ■ | 11 | | | ■ | ■ | 12 | | |
| 13 | | | ■ | 14 | | 15 | | ■ | ■ |
| | ■ | ■ | 16 | ■ | ■ | | ■ | ■ | 17 |
| 18 | 19 | | | ■ | 20 | | 21 | | |
| ■ | | ■ | 22 | | | ■ | | ■ | |
| 23 | | | | ■ | | ■ | 24 | | |

## ఆధారాలు

**అడ్డం**

1) నేర్పు (4)

3) కురువృద్ధుని ఇలా అనడం రివాజు (5)

7) తీవ్రమైనచర్చ, వాదోపవాదాలు (6)

9) తిరగబడ్డ న్యాయశాస్త్రం (2)

11) విరిగిన పెద్దకొండ (3)

12) స్పర్శలేని తాత్కాలికరోగం (3)

13) సంస్కృతభాష, వాడుక భాషలో టెక్కు కూడా! (3)

14) పెళ్ళిలోని ఒక తంతు, తమలపాకుతీగ (అటునుంచి) (4)

18) ముగ్గు (4)

20) గ్రామాలు (5)

22) అనవసరమైన ఖర్చు (3)

23) వాలి కొడుకు (4)

24) ఒక చర్మరోగం, పొంగు (3)

**నిలువు**

1) వాడుకభాషలో ఛాందసం (3)

2) చెప్పినదే చెబుతుంటే ఇలా అనడం రివాజు (6)

4) పైకొచ్చిన పార్థుడు (4)

5) చప్పుడు (2)

6) ఈ ఉత్తరాంధ్ర పట్టణం బెల్లం తయారీకి ప్రసిద్ధి (5)

8) లోహపుపాత్రల పనివాడు (3)

10) సమ్మతి (4)

12) పైకొచ్చిన అతివ (2)

15) సింహనాదం, మేఘాల ధ్వని (4)

16) గొప్ప బలవంతుడు (4)

17) ఆడమన్నట్లు ఆడే వ్యక్తిని ఇలాఅంటారు (4)

19) చిన్నకుండ (3)


20) భీమునిచే చీల్చి చంపబడ్డవాడు కొంతే మిగిలాడు (3)

21) చెదరిపోయిన విపత్తు (3)

## పదరసం - 479 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| వి[1] | చ్చ | ల[2] | వి | డి[3] | ■ | అ[4] | భ్య | ర్థ | న[5] |
| ల్ల | ■ | క్షా | ■ | బ్బ | ■ | వ | ■ | ■ | డ |
| ప[6] | రి | ధి | ■ | ము[7] | దు | స | లి | ■ | వ |
| ■ | ■ | కా[8] | వ | డి | ■ | రం | ■ | వ[9] | డి |
| తుం[10] | ట | రి | ■ | బ్బ | ■ | ■ | ఊ[11] | చ | ■ |
| ప | ■ | ■ | తి[12] | ఇ | సం | హా[13] | ■ | నం[14] | పె[15] |
| ర[16] | మా[17] | ర | మి | ■ | ■ | వ[18] | ర | ■ | ను |
| ■ | య | ■ | రం[19] | వా[20] | ను | భా | ■ | బా[21] | గు |
| ప్ర[22] | దా | నం | ■ | స | ■ | వా[23] | టా | ■ | లా |
| ■ | రి | ■ | ఓ[24] | న | మా | లు | ■ | కుం[25] | ట |

'అంటే సుందరానికి' సినిమా కోసం తొలిసారి హీరో నాని, డైరెక్టర్ వివేక్ ఆత్రేయ జత కట్టారు. ఆ మూవీ దక్షిణాది భాషల్లో విడుదలై ఫర్వాలేదనిపించుకుంది. ఆ తర్వాత మరోసారి వారి కాంబినేషన్‌లో వచ్చిన సినిమా 'సరిపోదా శనివారం'. గత చిత్రానికి పూర్తి భిన్నంగా యాక్షన్ ఎంటర్ టైనర్‌గా దీనిని తెరకెక్కించాడు వివేక్ ఆత్రేయ. 'ట్రిపుల్ ఆర్' తర్వాత డీవీవీ దానయ్య నిర్మించిన ఈ సినిమా ఆగస్టు 29 గురువారం జనం ముందుకు వచ్చింది.




# ఇంకేదో కావాలనిపించే...

సూర్య (నాని)కి చిన్నప్పటి నుండి కోపం ఎక్కువ. క్యాన్సర్ కారణంగా తనువు చాలించే ముందు అతని తల్లి సూర్యకాంతం (అభిరామి) 'నీ కోపాన్ని ఆరు రోజుల పాటు అణిచిపెట్టి, శనివారం మాత్రమే, అదీ అవసరం అనుకుంటేనే చూపించు' అని మాట తీసుకుంటుంది. దాంతో ఆరు రోజుల పాటు తనకు ఎవరిమీద కోపం వచ్చిందో ఓ డైరీలో రాసుకుని, అందులో జెన్యూనిటీ ఉందని భావిస్తే వారికి శనివారం వెళ్ళి బుద్ధి చెబుతుంటాడు సూర్య. అయితే అతని ఆవేశం కారణంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయో అనే భయంతో అతను ఎవరి మీద దాడి చేస్తాడో తెలుసుకుని వారిని కాస్తంత జాగ్రత్తగా ఉండమని చెబుతుంటాడు సూర్య తండ్రి (సాయికుమార్). ఇదే సమయంలో తమకు దూరమైన అత్త, మరదలు కళ్యాణి (ప్రియాంక అరుల్ మోహన్) కోసం సూర్య వెతుకుతూ ఉంటాడు. కళ్యాణి... చారులత పేరుతో అదే ఊరిలో కానిస్టేబుల్‌గా జాయిన్ అవుతుంది. ఆమె పనిచేసే పోలీస్‌స్టేషన్‌లో సి.ఐ. దయానంద్ (ఎస్.జె. సూర్య)కు పొలిటీషియన్ అయిన తన అన్నతో (మురళీశర్మ)తో ఆస్తి తగదాలు ఉంటాయి. దాంతో అతనికి కోపం వచ్చినప్పుడల్లా స్టూవర్ట్ పురాన్ని తలపించే షోకుల పాలెంలోని వారిని తీసుకొచ్చి హింసిస్తూ ఉంటాడు. దయానంద్ బారి నుండి షోకుల పాలెం వారిని సూర్య ఎలా రక్షించాడు? చారులతగా పేరు మార్చుకున్న కళ్యాణ్‌కి ఎలా దగ్గరయ్యాడు? శనివారం మాత్రమే పగ తీర్చుకునే అతని ఆవేశం కారణంగా ఎలాంటి ఇబ్బందులకు లోనయ్యాడు? అనేదే సినిమా కథ.

'సరిపోదా శనివారం' అనే టైటిల్ చూడగానే మల్లాది వెంకట కృష్ణమూర్తి రాసిన 'శనివారం నాది' అనే నవల ఎవరికైనా గుర్తొస్తుంది. కానీ ఆ నవలకు ఈ కథకు సంబంధం లేదు. కాకపోతే అందులో విలన్, ఇందులో హీరో తమ కసిని తీర్చుకోవడానికి శనివారాన్ని ఉపయోగించుకోవడమే కామన్ పాయింట్. ఇక ఇలా పగ తీర్చుకోవడానికి పర్టిక్యులర్‌గా ఓ వారాన్ని పెట్టుకోవడం అనేది మనం గతంలోనూ కొన్ని సినిమాలలో చూశాం. పోలీస్ అధికారులు, వారి శాడిజం, దానిని తీర్చుకోవడానికి అమాయకులను హింసించడం కూడా చాలా చిత్రాల్లో కనిపించేదే. స్టూవర్ట్ పురం లాంటి ఓ ఏరియాను ఇప్పుడీ కాలంలో చూపించడం, అక్కడి వారికి అసలు నోరు లేనట్టు, ఓ సి.ఐ.కు భయపడిపోయి వారంతా అణిగిమణిగి ఉన్నట్టు చూపించడం కాస్తంత విడ్డూరంగా అనిపిస్తుంది. దాంతో ఈ సినిమా కథ ఎక్కడ మొదలై ఎక్కడకు పోతుందో అర్థంకాదు. మనసులో కళ్యాణిని పెట్టుకుని, చారులత సమస్యలను పరిష్కరించడానికి హీరో ప్రయత్నించడం, ఆ సమయంలో అతను ఆమెకు కాస్తంత దగ్గరవడం వరకూ బాగానే ఉంది కానీ దానిని బేస్ చేసుకుని హీరోహీరోయిన్ల మధ్య ఎలాంటి అనుబంధాన్ని దర్శకుడు చూపించలేకపోయాడు. అలానే హీరో మనస్తత్వం తెలిసిన అతని తండ్రి కొడుకు బారిన పడకుండా కొందరిని రక్షించాలని చూడటమనే పాయింట్‌లో పస లేదు. ఇవి కాగితం మీద రాసుకుని, చెప్పుకోవడానికి బాగానే ఉండొచ్చు కానీ తెర మీదకు వెళ్లే సరికీ తేలిపోయాయి. కథ, కథనాలు బలహీనంగా ఉన్నా ఈ సినిమాకు ప్రేక్షకాదరణ బాగానే లభిస్తుండడం విశేషం. దానికి ఒకే ఒక్క కారణం నటీనటులు ఆ యా పాత్రలను చక్కగా పోషించడమే. చిన్న పాత్రకు కూడా అనుభవజ్ఞులైన నటీనటులను దర్శక నిర్మాతలు వివేక్ ఆత్రేయ, డీవీవీ దానయ్య తీసుకున్నారు.

నాని తనకున్న నేచురల్ స్టార్ అనే బిరుదుకు తగ్గట్టుగానే ఇందులోని పాత్రను చాలా నేచురల్‌గా చేసేశాడు. గత సంవత్సరం వచ్చిన 'దసరా, హాయ్ నాన్న'లో పాత్రలను ఎలా అయితే ఓన్ చేసుకున్నాడో ఈ పాత్రనూ అలానే ఆకళింపు చేసుకుని నటించాడు. అతని తల్లిగా అభిరామి బెస్ట్ ఛాయిస్. సినిమాకు బలమైన పునాదిని ఆవిడ వేసింది. అలానే సాయి కుమార్ సైతం తనదైన నటనతో ఆకట్టుకున్నాడు. అవసరమైన చోట వినోదాన్నీ పండించాడు. ఇప్పటికే నానితో 'గ్యాంగ్ లీడర్' మూవీలో నటించిన ప్రియాంక అరుల్ మోహన్ అమాయకురాలైన కానిస్టేబుల్ పాత్రలో మెప్పించింది. ఆమె తల్లిగా అనిత చౌదరి నటించింది. ఈ మూవీలో ప్రధానంగా చెప్పుకోవాల్సింది ఎస్.జె. సూర్య గురించి. అతను డైరెక్ట్ చేసిన మూవీస్, యాక్టింగ్ రెండూ కూడా కాస్తంత ఎక్స్ ట్రీమ్‌గా ఉంటాయి. ఇందులో ఎస్.జె. సూర్య పోషించిన సీఐ పాత్ర అలాంటిది. కాబట్టి ఆ పాత్రకు అతను సరిగ్గా సెట్ అయ్యాడు. అతని అన్నగా మురళీశర్మ సైతం మెప్పించాడు. ఇక ఇతర పాత్రలను అదితీ బాలన్, శుభలేఖ సుధాకర్, హర్షవర్ధన్, నాగమహేశ్, శివాజీ రాజా, సురభి ప్రభావతి, అజయ్, మైమ్ మధు, అజయ్ ఘోష్, వంశీ చాగంటి, అలీ, వడ్లమాని సాయి శ్రీనివాస్ తదితరులు చేశారు. వీళ్లు తెర మీద కనిపించింది కొద్దిసేపే అయినా బాగా చేశారు.

సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ అందించిన స్వరాలు ఏమంత గొప్పగా లేకపోయినా... నేపథ్య సంగీతం బాగుంది. సన్నివేశాలను బాగా ఎలివేట్ చేసింది. సి. మురళీ సినిమాటోగ్రఫీ చెప్పుకోదగ్గది. రామ్ లక్ష్మణ్ యాక్షన్ కొరియోగ్రఫీ బాగుంది. సినిమా రన్ టైమ్ రెండు గంటల యాభై నిమిషాలు. ఇది కాస్తంత ఎక్కువే. ఓ పది, పదిహేను నిమిషాలు ట్రిమ్ చేసి ఉంటే బాగుండేది. కథ, కథనాలు సాధారణంగా ఉన్నా.. నటీనటుల నటన, సాంకేతిక నిపుణుల పనితనం 'సరిపోదా శనివారం'ను గట్టెక్కించేశాయి.

– అరుణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్




ఆగస్టు 30,31(శుక్ర,శనివారాలలో) కోస్తాను వర్షం, వరద కకావికలు చేశాయి. బుడమేరు వాగు తెగి విజయవాడ మహానగరంలోని అయోధ్యనగర్, సింగ్ నగర్, భవానీపురం, కృష్ణలంక, మహానాడుకట్ట పరిసర ప్రాంతాల్లో పూర్తిగా జలదిగ్బంధంలో ఉండిపోయాయి. అక్కడ ప్రజలను ఆదుకోవడానికి తక్షణ సహాయార్థం భోజన ప్యాకెట్లు, మంచినీరు వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది మహిళలు, 40 మంది విద్యార్థిని-విద్యార్థులు, 75 పురుషులు ఈ కార్యక్రమంలో పాల్గొని సేవలు అందించారు.

సింగ్ నగర్లో 4500 ప్యాకెట్లు, 3500 వాటర్ బాటిల్స్ అయోధ్యనగర్‌లో 2200 భోజన ప్యాకెట్లు 1800 వాటర్ బాటిల్స్ మహానాడుకట్ట వద్ద 800 భోజన ప్యాకెట్లు, వన్ టౌన్ ఏరియాలో 1200 భోజనం ప్యాకెట్లు 700 వాటర్ బాటిల్స్, వాటర్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.











సెప్టెంబర్ 1వ తేదీన ముంచెత్తిన వరదల కారణంగా ఖమ్మం రైల్వే స్టేషన్‌లో ఆగిపోయిన నాలుగు రైళ్లలోని ప్రయాణికులకు, బాధిత ప్రాంత ప్రజలకు ఆహారం, మంచినీటిని సేవాభారతి, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కార్యకర్తలు అందించారు.

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 44

**DSC**
**DHRUV SCHOOL OF CIVILS**

# DHRUV SCHOOL OF CIVIL SERVICES STUDIES

A unit of Dhruv Foundation for Education & Research
Affiliated to Central Sanskrit University, New Delhi

## B A (Hons.) (Civil Services Studies)

**Contains 5 Core Subjects: 1. SANSKRIT 2. HISTORY 3. POLITY 4. ECONOMICS 5. GEOGRAPHY**

- 4 Years BA (Hons.) Program
- Extensive Mock Interviews
- Regular Test Series
- Detailed Coverage of CSAT
- 100% Smart Class Rooms
- Elaborative Doubt Clearance
- Library with 10,000+ Books
- Student Centric Pedagogy
- 3000+ hours of Teaching
- Daily Current Affairs
- Fee Waiver and Scholarship
- One-on-One Mentorship
- Earning while Learning
- Focus on Ethics & Values
- Covers Syllabus of UPSC Exam (Prelims, Mains & Interview)
- 600+ hours of Essay Writing Program & Personalised Feedback
- Practice of Previous Years' Questions & Trends Analysis

"Spoorthy" Chatra Shakti Bhawan, Street No. 9
Lane No.1, Tarnaka, Secunderabad - 500 017

9100009767 www.dearedu.org